సంపుటి-11, సంచిక-3
15వ శాసనసభ
సమావేశము-IX

వెల : రూ.17-00
20 సెప్టెంబర్, 2022
మంగళవారం
(శక సంవత్సరము-1944
భాద్రపద-25)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	.....	1
2.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు	.....	1 - 46
3.	వాయిదా తీర్మానం-తిరస్కరణ (సామాజిక పరిశీలనలు - ఉచిత ఇళ్ల నిర్మాణం మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి అవకాశాల గురించి)	.....	46
4.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాల కొనసాగింపు	.....	46 - 60
5.	సభా కార్యక్రమం	.....	60 - 61
6.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రము	.....	61
7.	పెగాసస్‌పై వేసిన సభా సంఘం మధ్యంతర నివేదిక సభకు సమర్పణ	.....	61 - 63
8.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట 1.The Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 2022 2.The Andhra Pradesh Labour Welfare Fund (Second Amendment) Bill, 2022.	.....	63 - 65
9.	2022-23సంవత్సరపు వ్యయ అనుబంధ అంచనాలు సభకు సమర్పణ	......	65
10.	ప్రభుత్వ బిల్లుల ఆమోదం 1.The Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2022 2.The Andhra Pradesh Survey and Boudaries (Amendment) Bill, 2022. 3.The Andhra Pradesh Rights in Land and Pattadar Passbooks (Amendment) Bill, 2022. 4.The Andhra Pradesh (Andhra Area) Tenancy Repeal Bill, 2022. 5. The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2022.	......	66 - 71
11.	స్వల్ప వ్యవధి చర్చ కొనసాగింపు (విద్య, వైద్యంపై నాడు-నేడు)	......	71 - 73
12.	గౌరవ సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్‌లో ఆమోదం పొందిన బిల్లుల గురించి)	......	73
13.	సభా కార్యక్రమం, ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్	......	73 - 82
14.	స్వల్ప వ్యవధి చర్చ కొనసాగింపు (విద్య, వైద్యంపై నాడు-నేడు)	......	82 - 118
15.	సభ వాయిదా (మ.గం.3.16ని.లకు)	......	118

J.NO. 42-167

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ః

గౌరవ సభాపతి ః శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి ః శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి

శాసనమండలి అధికారులు ః

కార్యదర్శి ః శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు

సంయుక్త కార్యదర్శులు ః శ్రీ ఎం.విజయరాజు
శ్రీ పి.వి.సుబ్బారెడ్డి

ఉప కార్యదర్శులు శ్రీ కె. రాజకుమార్
శ్రీ మతి ఆర్.వనితారాణి
శ్రీ కె. వెంకటేశ్వరరావు
శ్రీ డి.జగన్‌మోహన్‌రావు

సహాయ కార్యదర్శులు ః శ్రీమతి కె.భారతి
శ్రీమతి డి.విజయ కుమారి
శ్రీమతి జి.భారతలక్ష్మి
శ్రీ ఆర్.శ్రీనివాసరావు
శ్రీమతి వై.వి.రజని
శ్రీ వి.విశ్వనాథం
శ్రీ ఎం.ఈశ్వరరావు
శ్రీమతి ఎన్.ఇందిరా కుమారి
శ్రీ డి.వి.రమణయ్య
శ్రీ వి.బిక్షం

చీఫ్ రిపోర్టర్ ః శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, సెప్టెంబర్ 20, 2022

* * *

(సభ ఉదయం గం.9.00 గంటలకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

***

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) ః నౌ.. క్వశ్చన్ అవర్.. ప్రశ్న నం. 1752 (31)

ప్రశ్న నం. 1752 (31)

సభ్యులు సర్వశ్రీ డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, డా. నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు కింజారపు

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలో విష జ్వరాల వల్ల ప్రజలు చనిపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా?

బి) విష జ్వరాల వ్యాప్తికి కారణాలేమిటి ? మరియు

సి) విష జ్వరాల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజని) ః

ఎ) లేదండి. రాష్ట్రంలో విష జ్వరాల వల్ల ఎటువంటి మరణాలు నివేదించబడలేదు.

బి) తరచుగా ఏర్పడే ఉష్ణమండల వాయుగుండాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రికార్డు స్థాయి వర్షపాతం మరియు ఎడతెరిపి లేని వర్షాలు నమోదయ్యాయి. రుతుపవన పరిస్థితులలోని ఈ ఆకస్మిక మార్పుల దృష్ట్యా రాష్ట్రంలో విష జ్వరాలు నమోదయ్యాయి.

సి) విష జ్వరాల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

అమబంధం

శాసవసభ ప్రశ్న నెం.1752 (సి) ఖండానికి సమాధావం.

విష జర్వాల నివారణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు :

1. అంటు వ్యాధులతో సహా మలేరియా మరియు డెంగ్యూల ప్రకటన ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆరోగ్య ఆసుపత్రుల నుండి ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫారమ్ (ఐహెచ్ఐపి) పోర్టల్ ద్వారా అమలు చేయబడుతుంది. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు జ్వరంతో బాధపడుతున్న మొత్తం 46,21,585 మందికి పరీక్షలు జరపగా, 49,806 విష జ్వరాలు నివేదించబడ్డాయి మరియు చికిత్స మరియు కేసు నిర్వహణ జరిగింది.

2. డయాగ్నోస్టిక్స్ సదుపాయాన్ని బలోపేతం చేయడానికి అక్టోబర్ నుండి ల్యాబ్ టెక్నిషియన్లకు శిక్షణ ఇవ్వడానకి ప్రణాళిక చేయడమయింది. ఆశాలు, ఎఎన్ఎంలు, ఎంఎల్హెచ్పిలు వంటి క్షేత్రస్థాయి సిబ్బంది కూడా విషజ్వరాల నియంత్రణ శిక్షణలో పాల్గొంటారు.

3. 5.56 లక్షల జనాభా కలిగిన 2211 మలేరియా ప్రభావిత గ్రామాల్లో ప్రతి సంవత్సరం 2 రౌండ్ల ఇండోర్ రెసిడ్యూయల్ పిచికారి కార్యకలాపాలను (ఐఆర్ఎస్) పూర్తి చేయడమయింది. జిల్లా స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్లు నియమించడం జరిగింది. సంబంధిత పిఓలు – ఐటిడిఎలు పిచికారి కార్యకలాపాల సమర్ధ వర్తింపు కోసం పర్యవేక్షించడమవుతుంది. అక్టోబరు 1 నుండి 3వ రౌండ్ ప్రారంభమవుతుంది.

4. లార్వా నాశకాల నిరోధకతను తెలుసుకోవడానికి గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమన్వయంతో రాష్ట్రంలో పురుగుల పెరుగుదల నియంత్రకాల అంచనా సర్వే ప్రాజెక్టును కూడా నిర్వహిస్తున్నది.

5. రాష్ట్రంలో ఇతర మలేరియా స్థానపర ప్రాంతాలతో పాటుగా గిరిజన మలేరియా ప్రభావిత ప్రాంతాలలో 25,94,986 లక్షల సుదీర్ఘకాలం మన్నే క్రిమి సంహారక నెట్స్ (ఎల్ఎల్ఐఎన్ఎస్)ను సరఫరా చేసి, పంపిణీ చేయడమయింది.

6. దోమల లార్వా, నివారణ, నియంత్రణలో మత్స్య పరిశ్రమల శాఖ సమన్వయంతో 2022 సంవత్సరంలో గుర్తించిన జలవనరులన్నిటిలో మొత్తం 1,00,00,000 గంబూసియా చేపలను విడుదల చేయడమయింది.
7. 01-01-2015 నుండి 31-12-2019 తేదీ వరకు మొత్తం 74,771 మలేరియా కేసులు నివేదించగా, 01-01-2020 తేదీ నుండి 14-09-2022 తేదీ వరకు 4735 మలేరియా కేసులు నివేదించబడ్డాయి.
8. 01-01-2015 తేదీ నుండి 31-12-2019 తేదీ వరకు మొత్తం 20,762 డెంగ్యూ కేసులు నివేదించగా, 01-01-2020 తేదీ నుండి 14-09-2022 తేదీ వరకు 8519 కి డెంగ్యూ కేసులు నివేదించబడ్డాయి.
9. ముందస్తు తాత్కాలిక రోగ నిర్ధారణ కోసం రాష్ట్ర ప్రభుత్వ చొరవతో 2022 సంవత్సరంలో మొత్తం 1,90,470 డెంగ్యూ ఆర్‌డిటి కిట్‌లను డా. వైఎస్ఆర్ గ్రామ క్లినిక్స్, పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలకు సరఫరా చేయడమవుతున్నది.
10. డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉన్నవారి నుండి ఈ సంవత్సరం మొత్తం 49,806 సేర శాంపిల్స్‌ను సేకరించడమయింది, 2444 శాంపిల్స్ డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారించడం జరిగింది.
11. విష జ్వరాలకు సంబంధించి, డెంగ్యూ, చికున్‌గున్యా, ఇతర విష జ్వరాల చికిత్స, వ్యాధి లక్షణాల కేసుల నిర్వహణ కోసం సెంటినల్ సర్విలెన్స్ హాస్పిటల్స్‌గా (ఎస్ఎస్‌హెచ్‌లు) అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు / ప్రభుత్వ వైద్య కళాశాలలు, జిల్లా ఆసుపత్రులు ఏరియా ఆసుపత్రులు (54) ను గుర్తించడమయింది. డెంగ్యూ, ఇతర విష జ్వరాల వ్యాధి నిర్ధారణ కోసం ఈ ఆసుపత్రులన్నిటికి ఐజిఎం ఎలిసా కిట్స్‌ను సరఫరా చేయడమయింది.
12. డెంగ్యూ, ఇతర విష జ్వరాలు వంటి వ్యాధులను నివారించడానికి దశల వారీగా గ్రామ సచివాలయ స్థాయిలో చికిత్స, క్రమబద్ధ జ్వర పర్యవేక్షణ వంటి అన్ని పరిష్కార చర్యలను చేపట్టడమవుతున్నది.
13. 2019 నుండి డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ క్రింద మలేరియా, డెంగ్యూ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత చికిత్సను అందిస్తున్నది.
14. వినూత్న విధానంగా, ''వెక్టార్ కంట్రోల్ & హైజీన్ యాప్''ను నిర్వహించడమవుతున్నది.

- చెత్త కుప్పలు, ఇంట్లో బ్రీడింగ్ స్థలాలు, బహిరంగ బ్రీడింగ్ స్థలాలు, నీరు నిలిచి ఉన్న ప్రాంతాలు, శుభ్రపరచని మురుగు కాలువలకు సంబంధించి సమస్యలను లేవనెత్తడానికి

లోతట్టు ప్రాంతాల గుర్తింపు, ఎఎన్ఎంల ద్వారా జియో-ట్యాగింగ్ సహాయంతో ఫోటో గ్రాఫ్లను తాజాపరచడం.

- పారిశుద్ధ్య సమస్యలు అందిన వెంటనే, సంబంధిత పంచాయితీ కార్యదర్శి/వార్డు కార్యదర్శి పరిష్కరించిన సమస్యలను తెలుసుకుని ఎఎన్ఎంలకు తాజా స్థితిని పంపడం.
- పారిశుద్ధ్య సమస్యల పరిష్కారాన్ని ఎఎన్ఎంలు నిర్ధారించి, ఒకవేళ సంతృప్తి చెందకపోతే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ / మునిసిపలు పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖకు సమస్యను తిరిగి పంపడమవుతుంది.

15. వెక్టార్ కంట్రోల్ & హైజీన్ యాప్‌లో ఎఎన్ఎంలు 2,26,254 సమస్యలను లేవనెత్తగా 1,86,830 సమస్యలను ఈ సంవత్సరం పంచాయితీ కార్యదర్శి/పారిశుద్ధ్య కార్యదర్శులు పరిష్కరిచడం జరిగింది.

పర్యవేక్షణ యంత్రాంగం :-

జిల్లా స్థాయి :- జాయింట్ కలెక్టర్(అభివృద్ధి) గారి మార్గదర్శకంలో ప్రతి సోమవారం పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన జిల్లా పంచాయితీ అధికారి (డిపిఒ), మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు చెందిన మునిసిపలు కమిషనర్లు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డిఎంఒల ద్వారా పర్యవేక్షణ.

రాష్ట్ర స్థాయి :- పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ / మునిసిపలు పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ, ఆరోగ్య శాఖ ప్రతినిధి ద్వారా పర్యవేక్షణ.

16. ప్రతి శుక్రవారం గ్రామ/వార్డు సచివాలయాలన్నింటిలో శుక్రవారం – డ్రైడే ప్రచార కార్యక్రమాన్ని కూడా అమలు చేయడమవుతున్నది. ప్రతి శుక్రవారం ఇతర సచివాలయ సిబ్బందితో పాటుగా వాలెంటీర్లు, ఆశాలు, ఆరోగ్య కార్యదర్శులు (ఎఎన్ఎం) ప్రమేయంతో వర్షాకాలాలలో విష జ్వరాలపై మరియు ఇళ్లలో ఏదేని బ్రీడింగ్ స్థలాలను శుభ్రపరచడంపై అవగాహనను కల్పించడమవుతున్నది.

17. శుక్రవార డ్రైడే ప్రచారం, వెక్టార్ కంట్రోల్ & హైజీన్ యాప్ కార్యకలాపాల సమర్ధ అమలుతో పాటుగా డెంగ్యూ, ఇతర విష జ్వరాలపై వ్యూహాలను, తీసుకున్న చర్యలకు సంబంధించి ప్రతివారం కలెక్టర్లు మరియు జిల్లా మెజిస్ట్రేట్‌లకు తెలియజేయడమవుతుంది.



18. జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి /డిఎంఒలతో ఆరోగ్య,కుటుంబ సంక్షేమ సంచాలకులు వారంతపు సమీక్షలను నిర్వహించడమవుతుంది. నియతికాలికంగా ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు పర్యవేక్షించి, సమీక్ష సమావేశాలను కూడా నిర్వహించి. విష జ్వరాలను నియంత్రించడానికి తక్షణ కార్యచరణను చేపట్టేలా జిల్లాలను చైతన్యపరచడమవుతున్నది.

19. ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు సీజనల్ వ్యాధులపై గౌరవ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలను నిర్వహించడమయింది.

20.. జ్వర పరిశీలనను నిర్వహించడానికి, ప్రభావిత గ్రామాలలో విష జ్వరాల నివారణ, నియంత్రణ కార్యకలాపాలను నిర్వహించడానికి వరద ప్రభావిత ప్రాంతాలకు అవసరమైన ఆదేశాలను కూడా ఇవ్వడమయింది.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి): ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రి గారు `ఎ` ప్రశ్నకు సమాధానం లేదని చెప్పడం జరిగింది. ఇటీవల వరదలు వచ్చినప్పుడు చింతూరు మండలంలో ఒక పాప ముఖ్యమంత్రి గారిని చాలా బాగా ఆకట్టుకోవడం మనం మీడియాలో చూడడం జరిగింది. తరవాత ఆ పాప డెంగ్యూ జ్వరంతో చనిపోయింది. ఆ వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. మంత్రి గారు మరణాలు లేవు అని చెప్పడం సత్య దూరంగా ఉందని మేము భావిస్తున్నాం. నా నియోజకవర్గంలో బి. సుజాత అనే మహిళ డెంగ్యూ జ్వరం బారినపడి, జాండీస్ అటాక్ అయ్యి చనిపోవడం జరిగింది. అలాగే నా నియోజకవర్గం పొన్నలూరు మండలానికి చెందిన ఉన్నం శారద అనే అమ్మాయి వారం రోజుల క్రిందట డెంగ్యూ జ్వరంతో చనిపోవడం జరిగింది. నేను కొన్ని ఉదాహరణలు మాత్రమే చెబుతున్నాను. ఇటీవల వర్షాలు వచ్చిన తరవాత రోడ్లు గుంతలు ఏర్పడి, గుంతలు పూడ్చుకపోయినందువలన లార్వాలు పెరగడం వలన డెంగ్యూ వ్యాధి విస్తృతంగా వ్యాపించింది. మంత్రిగారు మరణాలు లేవని చెప్పడాన్ని నేను ఖండిస్తున్నాను. మంత్రి గారి సమాధానం అనుబంధంలో ఈ సంవత్సరంలో 46,21,585 లక్షల మందికి జ్వరాలు వస్తే పరీక్షలు జరిపి 49,806 మందికి విషజ్వరాలుగా నిర్ధారించి చికిత్స మరియు కేసు నిర్వహణ జరిగిందన్నారు. అంటే మంత్రి గారు ఇచ్చిన సమాధానంలోనే సెంటినల్ సర్విలెన్స్ గవర్నమెంట్ టీచింగ్, జిల్లా హాస్పిటల్స్‌లో చేశామని చెప్పారు కానీ ప్రైవేట్ హాస్పిటల్స్‌లో నమోదయ్యే కేసుల సర్విలెన్స్ ఎవరు చేస్తున్నారు? ప్రైవేట్ ఆసుపత్రుల సర్వేలు వైద్య, ఆరోగ్య శాఖ గణాంకాల్లో లేకపోవడం శోచనీయం. విద్యా, వైద్యం అనేది ప్రజలకు ప్రభుత్వం అందించాల్సిన ప్రాథమిక బాధ్యత. వీటిని ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చాం. వైద్యం చేస్తున్నాం అని సమాధానం చెప్పారు. వీటిలో ఎక్కువ

మంది అందుబాటులో ఉన్న ఆసుపత్రులకు వెళుతున్నారు, వైద్యం సరిగా అందడం లేదు ప్లేట్‌లెట్స్ అందడం లేదనేవి మరణాలకు కారణాలుగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో 5.50 లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో 2,211 మలేరియా ప్రభావిత గ్రామాలు అంటున్నారు. ఇండస్ట్రియల్ మలేరియా కంట్రోల్‌కు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో వారి సమాధానంలో తెలియజేయలేదు.

అంతేకాకుండా Transovarial transmission of dengue అనేది డెంగ్యూ, చికున్ గున్యాతో వచ్చేది. ఈ విషయంలో వెక్టార్ కంట్రోల్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? వెక్టార్ కంట్రోల్ అండ్ హైజీన్ యాప్ తీసుకువచ్చాం. గ్రామాల్లోని హెల్త్ అసిస్టెంట్స్ యాప్ ద్వారా సమాచారం తీసుకుని పంచాయితీ కార్యదర్శులు వెంటనే క్లియర్ చేసి మాకు సమాధానం పంపిస్తున్నారు వీటి ద్వారా వెక్టార్ కంట్రోల్ చేస్తున్నామని మంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది. వారి సమాధానంలో 2,26,254 సమస్యలు లేవనెత్తితే 1,86,830 సమస్యల్ని పరిష్కరించామన్నారు. కానీ 39,424 సమస్యల్ని ఇంకా పరిష్కరించలేదు. అక్కడ దాదాపు మూడు లక్షల వెక్టార్స్ జన్మించే పరిస్థితి ఉంది. వాటి నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. నేను యాప్ ద్వారా పంపించిన విషయాన్ని పరిశీలించి తిరిగి పంపిస్తున్నారు. ఆ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం వాటితో సంతృప్తి చెందని పక్షంలో కార్యదర్శులు మళ్లీ తిరిగి పంపిస్తున్నారు. ఈ విధంగా హెల్త్ అసిస్టెంట్స్ ఎన్ని సమస్యల్ని వెనుకకు పంపించారు? ఆ సమస్యలకు తిరిగి వచ్చిన సమాచారం మీ దగ్గర ఏమన్నా ఉందా? ఆలోచనలు చెబుతున్నారు కానీ ఆచరణలో శూన్యమని నేను తెలియజేస్తున్నాను.

ఉ.9.10

ఈ రోజు మీరు పెట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లు గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి. మాకు తెలిసిన విషయం ఏమంటే, కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం వలన పంచాయతీల్లో శానిటేషన్ చేయలేకపోతున్నారు.

నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా హెల్త్ అసిస్టెంట్స్‌కు పంచాయతీ ఇచ్చే రూ.10,000లు డబ్బులను కూడా ఈ ప్రభుత్వం లాగేసుకుంది. హెల్త్ డిపార్ట్‌మెంట్ దగ్గర, గ్రామ పంచాయతీల దగ్గర, మునిసిపాలిటీల వద్ద నిధులు లేనందువలన ఈ శానిటేషన్ కార్యక్రమాలు కుంటుపడిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఈ విధంగా చేసినందువలన ఈ రోజు సమస్యల వివరాలు అయితే

ఇచ్చారు గానీ, ఈ 39,424 సమస్యల ద్వారా ఎంతమందికి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి విష జ్వరాలు వ్యాప్తి చెందాయనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మంత్రిగారు స్టాటిస్టిక్స్ చాలా చక్కగా ఇచ్చారు. ఆ గణాంకాలను 2017–2019వరకు, అంటే గత ప్రభుత్వ హయాంలో ఏడు నెలల్లో 20,000కేసులు వస్తే మీ ప్రభుత్వంలో రాబోయే మూడు నెలలతో కలిపి చూసుకున్నట్లయితే అది 10,000కేసుల వరకూ దాటుతుంది. వాటిని తగ్గించుకొని మీరు చాలా కంట్రోలు చేశారని ఆ సంఖ్యను కూడా చూపించారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలోనుంచే చెబుతున్నాను. 2015 నుంచి 2019వరకు 20,762కేసులు వస్తే, 2021, 2022సంవత్సరాల్లో 8,519కేసులు అంటే, రాబోయే మూడు నెలల్లో కూడా టెంటటివ్‌గా చూసినట్లయితే 10,000వరకు దాటుతాయి.

సంవత్సరానికి తగ్గుదలలో చూసుకుంటే, వెయ్యి కేసులు మాత్రమే ఉన్నాయి. దీనికి కూడా చెబుతున్నాను. గత ప్రభుత్వంలో చేసిన దోమలపై దండయాత్ర వల్ల కావచ్చు, లార్వాలను తొలగించే చర్యల వల్ల కావచ్చు, వెక్టార్ సంఖ్యను తగ్గించడం వల్ల ఈ రోజు కేసుల బర్డెన్ తగ్గిందని తెలియజేస్తున్నాను. ఇది అంకెల గారడీ తప్పితే, మీరేదో చేశారని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇవన్నీ గత ప్రభుత్వంలో తీసుకున్న మెజర్స్ వల్ల వాటి ఫలాలు ఈ ప్రభుత్వంలో పొందుతున్నారనే విషయాన్ని తెలియజేసుకుంటూ, ఏవైతే ప్రశ్నలను నేను లేవనెత్తానో వాటికి మంత్రిగారి దగ్గర నుంచి మీద్వారా సమాధానాలు వస్తాయని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): స్వామిగారూ, by virtue Doctor అవ్వడం మూలంగానో ఏమో గానీ మీరు ఈ అంశంపై చాలా చక్కగా మాట్లాడారు. రోజూ అలానే మాట్లాడవయ్యా.

(మీరు మైకు ఇస్తే మాట్లాడతానని డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

మీరు కరెక్టుగా మాట్లాడతానంటే మైకు ఇస్తాను. ప్రశాంతంగా, ఎలాంటి గొడవ లేకుండా ఈ రోజు చక్కగా మాట్లాడారని మెచ్చుకుంటున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) : అధ్యక్షా, ఏవైతే అంటువ్యాధులు వస్తున్నాయో, వీటికి ఇంటర్‌లింక్ పారిశుద్ధ్యం, పరిశుభ్రత. మనం వాటిని బాగా చేయగలిగితే, ఈ వ్యాధులన్నింటినీ తగ్గించగలం. మంత్రిగారు అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఆవిడ పట్టణ ప్రాంతంలో ఉండి, మరి గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న విషయాలు తెలిసి మాట్లాడుతున్నారో,

తెలియక మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి. అసలు ఈ రాష్ట్రంలో మలేరియా జ్వరాలతో ఒక్కరు కూడా చనిపోలేదు, ఎవరికీ అసలు డిసీజే రాలేదని ఇంత తప్పుడు సమాచారం శాసనసభలో పెడుతుంటే చాలా బాధ కలుగుతోంది. దీనిమీద కరెక్టుగా సమాచారం ఉంటే ఏ రకంగా ఎదుర్కొనగలరు, ఏ రకంగా దీనిని కంట్రోల్ చేయాలనే ఆలోచన ఉండాలి తప్ప, దీని మీద కూడా ఎదురుదాడి చేసి, తప్పుడు సమాచారం ఇచ్చి, తప్పుదోవ పట్టించడం మంచి విధానం కాదని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరం నమోదైన డెంగ్యూ కేసులు చరిత్రలో ఎప్పుడూ నమోదు కాలేదు. డెంగ్యూ వచ్చిన తరవాత ప్రధానంగా ప్లేట్‌లెట్స్ అన్నీ డౌన్ అయిపోతాయి. కనీసం, పేదవాళ్లకు సరైన సమాచారం ఇచ్చిన పరిస్థితి కూడా లేదు. డెంగ్యూ వ్యాధి వస్తే స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లతో ఏవో మాత్రలు వేసుకుని అది ముదిరి, పూర్తిగా ప్లేట్‌లెట్లు పడిపోయిన తరవాత హాస్పిటల్‌కు వెళ్లేటప్పటికి చాలామంది చనిపోతున్నారు. ఏ హాస్పిటల్‌లో అయినా సరే, పరీక్షా కేంద్రాలుంటున్నాయి. ఏ ప్రభుత్వం అయినా టెస్టింగ్ ల్యాబ్స్ పెడుతుంది. చాలా ల్యాబ్‌లు అసలు పనిచేయడమే లేదు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ల్యాబ్స్ పనిచేయడం లేదని చెప్పి ప్రైవేటు హాస్పిటల్స్‌కు పంపిస్తున్నారు. ఏ జబ్బు వచ్చినా సరే, ఆరోగ్యశ్రీ ఉంది, మీరు వెళ్లి చేయించుకోండి అని చెప్పి హాస్పిటల్స్ వాళ్లు తప్పించుకుంటున్నారు. ఎక్కడా ఆరోగ్యశ్రీ అమలు జరగడం లేదు. ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళితే మాకు పాత బకాయిలే ఇవ్వలేదు, మేము చేయము అని వారు చెబుతున్నారు. ఇవన్నీ వాస్తవాలు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. గ్రామ పంచాయతీలు ఎక్కడా ఒక్క డ్రెయిన్ క్లీన్ చేసిన సందర్భం లేదు, మునిసిపాలిటీలలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంది, మీరు ఈ రాష్ట్రంలో ఏ రోడ్డు అయినా చూడండి. రోడ్లన్నీ మురికి కూపాలుగా తయారయ్యాయి. దీనివల్ల దోమలు విపరీతంగా మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. పట్టణాల్లో పందులు తిరుగుతున్నాయి. దీనిని పురపాలక, పంచాయతీరాజ్, ఆరోగ్య ఈ మూడు శాఖలు కలిసి ఒక ప్రోగ్రాం చేస్తే తప్ప ఈ అంటువ్యాధులను నివారించడం చాలా కష్టం.

ట్రైబల్ ఏరియాల గురించి రోజూ పత్రికల్లో చూస్తున్నాము. మంత్రిగారు ఉదయం పేపరు చదువుతారో, టీవీ చూస్తారో లేదో తెలియదు గానీ, ప్రతి రోజు అంటువ్యాధుల వల్ల విపరీతమైన మరణాలు జరుగుతుంటే అసలు మరణాలే లేవు, అవి కూడా మీ ప్రభుత్వంలోనే పెరిగాయి, ఇదేమైనా పోటీనా? దీనికి కూడా పోలికా? పోల్చి చూడడం కాదు, మీరు అంటువ్యాధులను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? గ్రామాల్లో ఎక్కడైనా టెస్టులు చేస్తున్నారా? ఆ రోజు మీరు కూడా ఉన్నారు.

ప్రతి సంవత్సరం ఈ సీజన్ వచ్చేసరికి దోమ తెరలు ఇచ్చేవాళ్లం. ఈ రోజు ఎక్కడైనా దోమ తెరలు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయా? ఐటిడిఏలలో కనీసం మెయింటెయిన్ చేసుకోడానికి కూడా డబ్బుల్లేవు. ఇటువంటి తప్పులన్నీ కూడా చేసి మేము అరికట్టేశాం, మరణాలే లేవు, అసలు కమ్యూనికబుల్ డిసీజెస్ ఈ రాష్ట్రంలో కనిపించకుండా పోయాయని తప్పుడు సమాచారం ఇవ్వడం చాలా తప్పు. (బెల్) మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఎక్కడైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు ఉన్నాయో అక్కడ పరీక్షా కేంద్రాలన్నీ వెంటనే పెట్టాలి. ఒకవేళ ఉన్నా అవి ఎక్కడా పనిచేయడం లేదు. వాటిని వెంటనే పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటే, పేదవాళ్లకు ఏదైనా జ్వరం వచ్చినా, ఇబ్బంది వచ్చినా వెంటనే టెస్ట్ చేయగలిగితే ఆ డిసీజ్‌కు వారు మెడికేషన్ తీసుకొని వ్యాధిని తగ్గించుకుంటారు. మరలా ఆ వ్యాధి రాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుంది, ఆ పని చేయాలి.

అదే విధంగా డెంగ్యూ చాలా ప్రధానమైనది. దీనివలన పేదవాడి ప్లేట్‌లెట్స్ పడిపోయి ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లి విపరీతంగా డబ్బులు ఖర్చు పెట్టుకున్నా, చివరికి ప్రాణాలు మిగలడం లేదు. దీనిమీద ఏదైనా ఒక ప్రోగ్రాం తీసుకొని పేదవాడికి ప్లేట్‌లెట్స్ అందే విధంగా ప్రభుత్వం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మంత్రిగారు వాస్తవాలు మాట్లాడాలి. మంత్రిగారు పంచాయతీరాజ్, పురపాలక మరియు ఆరోగ్య శాఖలతో ఒక్క సమావేశం అయినా ఏర్పాటుచేసిన సందర్భాలు లేవు. ఇప్పటికైనా సరే మూడు డిపార్ట్‌మెంట్లతో కలిపి సమావేశం పెట్టుకుని పారిశుద్ధ్యాన్ని, పరిశుభ్రతను మనం చేయగలిగితే ఈ కమ్యూనికబుల్ డిసీజెస్‌ను తగ్గించడానికి అవకాశం ఉంటుంది. దీనిమీద దృష్టి పెట్టాలని మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) : ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ వీధికి వెళ్లినా పదిమందికి తక్కువ కాకుండా, ఏ ఊరికి వెళ్లినా కూడా 100మందికి తక్కువ కాకుండా, ఈ డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్న పరిస్థితి. ఈ విషజ్వరాల వల్ల ఎవరూ చనిపోవడం లేదని గౌరవ మంత్రివర్యులు సాక్షాత్తూ అసెంబ్లీ సాక్షిగా చెప్పడం సత్యదూరమైన విషయం.

ఉ.9.20

ఇప్పుడే మా మిత్రులు స్వామి చాలా క్లియర్‌గా అడిగారు, మన ముఖ్యమంత్రిగారు పోలవరం ముంపు ప్రాంతానికి వెళ్ళినప్పుడు, అక్కడ చింతూరు మండలంలో సంధ్య అనే 5వ తరగతి చదువుతున్న అమ్మాయి, వాళ్ళ నాన్నకి వైరల్ ఫీవర్ వస్తే, ఆ ఏజెన్సీ ప్రాంతంలో సరైన వైద్యం అందక, భద్రాచలంకి

వెళ్ళి అక్కడ వైద్యం చేయించుకుని, ఇంటికి వచ్చిన మర్నాడే, ఆ అమ్మాయి కూడా వైరల్ ఫీవర్ బారినపడి, చింతూరులో సరైన వైద్యం అందక, మళ్ళీ భద్రాచలం వెళ్ళి, అక్కడ చనిపోయిన పరిస్థితి. చక్కగా ముఖ్యమంత్రి గారితో చిరునవ్వులు చిందిస్తూ, చక చకా మాట్లాడిన సంధ్య లాంటి వాళ్ళు ఒక్క చింతూరులోనే కాదు, ఇవ్వాళ ఈ విష జర్వాలతో.. డెంగ్యూ ద్వారా ప్లేట్‌లెట్స్ పడిపోయి చనిపోయిన కుటుంబాలు నా నియోజకవర్గంలోనే నాకు తెలిసినవి ఎనిమిది ఉన్నాయి, తెలియనివి ఎన్ని ఉన్నాయో? మంత్రిగారు నా నియోజకవర్గానికి వస్తే నేను స్వయంగా చూపిస్తాను. దీనికి కారణమేమిటంటే, ఈనాడు పారిశుద్ధ్యం పడకేసిన పరిస్థితి ఉంది. దీనివల్లే ఈ విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇది ప్రజల ప్రాణాలకు సంబంధించిన విషయం. డ్రెయిన్స్‌లో నీటి పారుదల సరిగ్గా లేకపోవడం వల్ల దోమలు ఉధృతంగా పెరుగుతున్నాయి. గతంలో డ్రెయిన్స్‌లో ఆయిల్ బాల్స్ వేసేవాళ్ళం, అలాగే pemphigus spray చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు ఎక్కడా కూడా ఆ స్ప్రే గానీ, ఆయిల్ బాల్స్ గానీ, ఫాగింగ్ గానీ చేయడం లేదు. నా మునిసిపాలిటీలోనే చూస్తున్నాను, ఎక్కడా కూడా ఆయిల్ బాల్స్ వేయడం గానీ, pemphigus spray చేయడం గానీ ఏమీ జరగడం లేదు. చెత్తపై పన్ను వేస్తున్నారు గానీ, చెత్త తీసుకెళ్ళే పరిస్థితి మాత్రం ఈ రాష్ట్రంలో జరగడం లేదు. గ్రామాల విషయానికి వస్తే, కనీసం కచ్చా డ్రెయిన్‌లు కూడా తవ్వలేని పరిస్థితి. నీరు నిల్వ ఉండి, వ్యాధులు విజృంభిస్తున్న పరిస్థితులను మనం చూస్తున్నాము. ఈరోజు ఒకరో, ఇద్దరో పేషెంట్స్‌ని పలకరిద్దామని ఏదైనా ప్రైవేటు ఆసుపత్రికి మనం వెళ్తే, అక్కడ మనకు 30, 40 మంది విషజ్వరాల బారిన పడిన పేషెంట్స్ కనిపిస్తున్నారు. ప్రతి ప్రైవేటు ఆసుపత్రి కూడా ఈ విషజ్వరాల రోగులతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. మేము కూడా ఆలోచించాము ఈ విషజర్వాలను కూడా ఆరోగ్యశ్రీలో పెట్టామని ప్రభుత్వం గొప్పగా చెప్పింది కదా మరి ఎందుకు ప్రైవేటు ఆసుపత్రులకు పోతున్నారు అని. బిల్లు ఎంత అయ్యిందమ్మా అని వారిని అడిగితే రూ.30,000, 40,000, 50,000, 1,00,000, 2,00,000ల వరకు కూడా చెపుతున్నారు. ఏంటా అని చూస్తే ప్లేట్‌లెట్ కౌంట్ 1,00,000, 50,000, 30,000 తగ్గిపోయిందని, ఆ ప్లేట్‌లెట్ల పేరు చెప్పి, ఇవ్వాళ అంతంత మొత్తాల్లో పేషెంట్స్ దగ్గర వసూలు చేస్తున్నారు. పేషెంట్స్ ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు. నేను అడిగితే చెప్పారు అధ్యక్షా.. టైఫాయిడ్‌కి అయితే వెంటిలేటర్ మీదకి వచ్చిన తరవాత మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందట. గౌరవ మంత్రివర్యులు దయచేసి గమనించాలి. పేషెంట్ వెంటిలేటర్ మీదకు వచ్చిన తరవాతనే ఆరోగ్యశ్రీ వర్తిస్తే, దాన్ని వల్ల ఏమీ ప్రయోజనం ఉండదు, ప్రాణాలు నిలుపుకునే పరిస్థితి ఉండదు అధ్యక్షా. దయచేసి ఇవన్నీ గమనించవల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే, మరొక ముఖ్య విషయం.. బ్లడ్ బ్యాంకులు... ఈ విషజర్వాలు వచ్చినప్పుడు, ప్లేట్‌లెట్ కౌంట్ త్వరితగతిన పడిపోతూ ఉంటుంది. ఆ సమయానికి ప్లేట్‌లెట్స్ అందించడానికి బ్లడ్‌బ్యాంకులు చాలా

అవసరం, ఎందుకంటే ఆ ప్లేట్‌లెట్ కౌంట్ లక్ష నుంచి యాభై వేలకు, ఇంకా తక్కువకు అలా వేగంగా పడిపోతూ ఉంటుంది. దానికి ఇమ్మీడియట్ సోర్స్ ఏమిటంటే ప్లేట్‌లెట్స్ అందించడమే. అయితే, బ్లడ్‌బ్యాంకులు చాలా తక్కువ సంఖ్యలో అందుబాటులో ఉండడం వలన, రోగులకు అత్యవసరమైనప్పుడు ప్లేట్‌లెట్స్ అందించలేకపోతున్నాము. ఈ విషజ్వరాల పరిస్థితిని, సీరియస్‌నెస్‌ని గుర్తించి, ప్రతి టౌన్ లోనూ 4, 5కి తక్కువ కాకుండా బ్లడ్‌బ్యాంకులు పెట్టి, ప్లేట్‌లెట్స్‌ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): ధన్యవాదాలు అధ్యక్షా... అంటు వ్యాధులతో సహా మలేరియా, డెంగ్యూల వంటి రోగాల నిర్ధారణ, ప్రకటనను అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులు ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్‌ఫర్మేషన్ ప్లాట్‌ఫారమ్ (ఐహెచ్‌ఐపి) పోర్టల్‌లో నమోదు చెయ్యాల్సిందే. ఈ పోర్టల్ ద్వారా వచ్చిన వివరాలను, ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తుంది. ఆ మేరకు, ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో 46,21,585 మందికి జ్వరాలకు సంబంధించిన పరీక్షలు ప్రభుత్వం తరఫున చేశాము. వీరిలో 49,806 మంది విష జ్వరాల బారిన పడినట్లు పరీక్షలలో తేలింది. ఇందులో ఫ్లూ లాంటివి కూడా ఇన్‌క్లూడ్ అయ్యాయి.

(ఫ్లూ అంటేనే జ్వరం అమ్మా అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

వీరందరికీ ఒక పద్ధతి ప్రకారం మెరుగైన వైద్యం మనం అందించాము. విష జ్వరాల నియంత్రణ కోసం ఆశా వర్కర్‌లు, ఎఎన్‌ఎంలు, సిహెచ్‌ఒలు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ కూడా ఇచ్చాము. అలాగే డయాగ్నోస్టిక్ ల్యాబ్స్ కూడా సమర్థవంతంగా పనిచేసేందుకు అక్కడ ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశాము. రాష్ట్రంలో మలేరియాకు బాగా ప్రభావితమయ్యే గ్రామాలు 2,211 ఉన్నట్లు గుర్తించాము, ఈ పరిధిలో 5.56 లక్షల మంది జనాభా ఉన్నారు. మలేరియా ప్రభావిత గ్రామాల్లో ఏడాదికి రెండుసార్ల చొప్పున ఇండోర్ రెసిడ్యూయల్ పిచికారి (ఐఆర్‌ఎస్) చేపడుతున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా స్ప్రే ఆపరేషన్లు పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో, జిల్లా స్థాయి అధికారులను నియమించాము. అయితే, ఈ ఏడాది, మూడవసారి కూడా ఐఆర్‌ఎస్ చేసేందుకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేశాము. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కాబోతోంది. ఏజెన్సీ ప్రాంతాలతోపాటు మలేరియా రిస్క్ ఏరియాల్లో మొత్తం 26 లక్షల దోమతెరలు పంపిణీ చేశాము. దోమల లార్వా ముప్పు నుంచి ప్రజలను తప్పించేందుకు ఫిషరీస్

డిపార్ట్‌మెంటుతో కో–ఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. గుర్తించిన నీటి నిల్వ ప్రాంతాలలో, ఈ ఏడాది ఇప్పటివరకు కోటి గాంబియా ఫిష్‌ను వదిలాము అధ్యక్షా.

(ఇది ఎక్కడా జరగడం లేదు అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అరిచారు. ఇవ్వన్నీ Annexure లో ఇచ్చారు సార్, మళ్ళీ అవే ఎందుకు చదువుతున్నారు అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్లీజ్.. ఆవిడ మాట్లాడుతున్నారు కదా... మాట్లాడనివ్వండి. ఇదే వద్దంటున్నాను... మీరు మాట్లాడినప్పుడు వాళ్ళు విన్నారు కదా..

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా.. గత ప్రభుత్వంలో 2015 నుండి 2019 వరకు రాష్ట్రంలో మొత్తం 74,771 మలేరియా కేసులు నమోదు కాగా, మన ప్రభుత్వంలో 2020 నుంచి ఇప్పటి వరకు 4735 కేసులు మాత్రమే నమోదయ్యాయి.

(2019 జూన్ నుంచి చెప్పమనండి సార్ అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అన్నారు)

వర్షాలు భారీగా కురుస్తున్నా, వరదలు పోటెత్తుతున్నా, విషజ్వరాలను మనం రికార్డు స్థాయిలో కట్టడి చేయగలిగాము. అందుకు మన ప్రభుత్వం తీసుకున్న పటిష్ట చర్యలే కారణమని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మలేరియాను విజయవంతంగా కట్టడి చేసినందుకు, కేంద్ర ప్రభుత్వం తాజాగా.. ఏప్రిల్ 3వ తేదీన మన రాష్ట్రానికి అవార్డును కూడా అందజేసింది. అలాగే, గత ప్రభుత్వంలో 2015 నుంచి 2019 వరకు రాష్ట్రంలో మొత్తం 20,762 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. మన ప్రభుత్వ హయాంలో 2020 నుంచి ఇప్పటి వరకు కేవలం 8,519 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. మన ప్రభుత్వం తీసుకున్న పటిష్ట చర్యలే ఈ విజయానికి కారణం. ఈ ఏడాది, ఇప్పటివరకు 1.9 లక్షల డెంగ్యూ RDT (Rapid Diagnostic Test) కిట్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డా. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్‌కి, అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలకు పంపాము. ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా మనము ఇలా చెయ్యవలసి వచ్చింది. ఈ ఏడాది డెంగ్యూకి సంబంధించి ఇప్పటివరకు 49,806 మంది నుంచి మనం సీరం శాంపిల్స్‌ను సేకరించాము. వీరిలో 2444 మందికి డెంగ్యూ ఉన్నట్లు తేలింది. వీరందరికీ కూడా మెరుగైన చికిత్స అందేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నాము. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి విషజ్వరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో ఉన్న మొత్తం 54 మెడికల్ కళాశాలల అనుబంధ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సెంటినల్ సర్విలెన్స్ హాస్పిటల్స్‌ను ఐడెంటిఫై చేశాము. ఈ ఆసుపత్రులన్నింటికీ సరిపడే ఎలిసా కిట్స్‌ను పంపిణీ చేశాము. విషజ్వరాల నియంత్రణ కోసం గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలోనే, రెగ్యులర్ ఫీవర్ సర్విలెన్స్‌ను క్యారీ అవుట్ చేశాము. గ్రామ, వార్డు స్థాయిలోనే ప్రజల విషజ్వరాలకు

సంబంధించి ప్రభుత్వం తరఫున చికిత్స కూడా అందజేస్తున్నాము. దేశంలో మొట్టమొదటిసారిగా డెంగ్యూ, మలేరియా లాంటి విషజ్వరాలను ఆరోగ్యశ్రీలో చేర్చి, ఈ రోజు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని, అలా చేయడం జగనన్న ప్రభుత్వానికే సాధ్యమయ్యిందని సభకు తెలియచేస్తున్నాను. జగనన్నకు పేద ప్రజల కష్టాలు, కన్నీళ్ళు తెలుసు కాబట్టే ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. దీని గురించి మనం మాట్లాడుకోవాలి. ఇందాక సభ్యులు వాళ్ళ హయాంలో ఏదో కార్యక్రమం చేశామని చెపుతున్నారు. ఈరోజు మన ముఖ్యమంత్రి గారు డెంగ్యూ, మలేరియా లాంటి విషజ్వరాలను ఆరోగ్యశ్రీలో చేర్చారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీళ్ళు ఒక కార్యక్రమం తీసుకున్నారు.

ఉ.9.30

ఆ కార్యక్రమం 'దోమలపై దండయాత్ర'.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

చాలా ఆర్భాటంగా దోమలపై దండయాత్ర అనే కార్యక్రమం చేసి దానికి చాలా ఖర్చు చేసి వీళ్లు దోమలను రాష్ట్ర ప్రజల మీదకి వదిలారు. వీళ్లు దోమలపై దండయాత్ర చేసినపుడు డెంగ్యూ, మలేరియాకి సంబంధించి లక్ష కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్ర ప్రజలకు ఏమైనా సందేశం ఇచ్చారా అంటే అక్కడ మాట్లాడిన మాటలు సభ దృష్టికి తీసుకువస్తాను. దోమలపై డ్రోన్ యుద్ధం అంటారు. 'కేంద్రం కంటే నేనే తెలివైనవాడిని. అందుకే ప్యాకేజ్‌కు అంగీకరించా, డబ్బు లేకుంటేనే ఎన్నో చేశా. డబ్బుంటే రాష్ట్రాన్ని నెం.1 చేస్తా. కేంద్రం చెయ్యలేదు. పోలవరం బాధ్యతలు నాకు అప్పగించింది. తెలంగాణా ప్రభుత్వం నాపై కేసు పెట్టే సాహసం కూడా చెయ్యలేదు. నన్ను ఎవరు ఏమి చెయ్యలేరు.'

(ఇది సబ్జెక్టా అధ్యక్షా అని ప్రతిపక్షసభ్యులు శ్రీ అచ్చెన్నాయుడు అన్నారు)

అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయడుగారు దోమలపై దండయాత్రలో ఇచ్చిన స్టేట్‌మెంట్. ఇదా దోమలపై దండయాత్ర కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చే సందేశం. ఈ విధంగా వాళ్లు చేసి దోమలని అరికట్టలేకపోయారు. ఈరోజు మన జగనన్న డెంగ్యూ, మలేరియాలతో మన రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఆరోగ్యశ్రీలో చేర్చారు. కనీసం అలాంటి ఒక్క స్టెప్ కూడా తీసుకోకుండా వాళ్లు ఒక పొలిటికల్ వేదికగా మార్చుకుని ఈ కార్యక్రమం చేశారు. దాని గురించి ఇక్కడ సభ్యులు మాట్లాడతారు.

(ఆడదోమల గురించి ఇచ్చిన స్టేట్‌మెంట్ చెప్పండి అని అధికారపక్షసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు)

అలాగే డెంగ్యూ వల్ల ప్లేట్‌లెట్స్ పడిపోతాయి. మొత్తం మీద 3 లేదా 4 లక్షల రూపాయలు లేనిదే రోగి ఇంటికి వచ్చే పరిస్థితి ఉండదు. ఎందుకంటే ఈ ప్లేట్‌లెట్స్ అన్నీ పెరగాలి. వీటన్నింటి వల్ల చాలా ఇబ్బంది ఉంటుంది. మలేరియా కూడా అంతే. దాదాపు చావు అంచుల వరకు వెళ్లి వచ్చే పరిస్థితి. ఇప్పుడు ఆ విధంగా లేదు. ఎందుకంటే మన రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఆరోగ్యశ్రీలో పెట్టడం వల్ల వాళ్లకు నచ్చిన చోట ట్రీట్‌మెంట్ తీసుకునే పరిస్థితి ఉంది. మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. మనం Vector Control and Hygiene Appను లాంచ్ చేశాం. ఈ యాప్ విషజ్వరాల కట్టడిలో బాగా ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా ఏఎన్ఎమ్‌లు Garbage heaps, Indoor breeding places, outdoor breeding places, stagnated water areas, uncleaned drainages and low lying areas గుర్తించి ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. సంబంధిత పంచాయితీ లేదా స్థానిక సంస్థ పరిపాలనాధికారులు, నాయకులు సమస్యలు పరిష్కరించి మళ్లీ ఫొటోలను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఏఎన్ఎమ్ ఈ ప్రాంతానికి వెళ్లి సంతృప్తి చెందితే సరే, ఒకవేళ సంతృప్తి చెందకపోతే ఈ విషయాన్ని మళ్లీ ఆ సంస్థకు తెలియజేస్తారు. ఈ సమస్య పరిష్కారమయ్యేంతవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. కంటిన్యుయస్‌గా ఇది ఒక అడ్రస్సింగ్ ప్రోసెస్. ఇప్పటివరకు ఈ యాప్‌కు సంబంధించి 2,26,254 ఇష్యూలను ఏఎన్ఎమ్‌లు రైజ్ చేశారు. వీటిలో 1,86,830 ఇష్యూలను స్థానిక పరిపాలన సంస్థలు పరిష్కరించాయి. విష జ్వరాలకు సంబంధించి పర్యవేక్షణకు జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి ప్రత్యేక అధికారులను నియమించాం. జిల్లా, రాష్ట్ర స్థాయి జాయింట్ కలెక్టర్‌ల ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం డీపీఓ, మున్సిపల్ కమిషనర్లు విష జ్వరాలపై సమీక్ష చేస్తారు. ఇదే పద్ధతి, ఇదే విభాగానికి చెందిన ఉన్నతాధికారులు రాష్ట్ర స్థాయిలో కూడా జరుగుతుంది. ప్రతి వారం కూడా వీటికి సంబంధించి మా శాఖ నుంచి ఫాలోఅప్ చేస్తున్నారు. అప్పుడప్పుడు నేను కూడా దీంట్లో ఇన్వాల్వ్ అవుతున్నాను. అలాగే గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు, సచివాలయ సిబ్బందితో కలిపి ప్రతీ శుక్రవారం 'Friday-Dry day' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ శుక్రవారం విష జ్వరాలపై అవగాహన కల్పించడం, పరిశుభ్రత నిమిత్తం కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవేర్‌నెస్ కల్పించేందుకు కృషి చేస్తున్నాం. Friday-Dry day vector control and hygiene app activities పై ప్రతీవారం కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. అలాగే వాళ్లు తీసుకున్న చర్యలు, పాటిస్తున్న జాగ్రత్తలు, వారి ఆలోచనలు అవి కూడా అమలు అయ్యేలాగా చేస్తున్నాం. నాతో సహా, మా వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులందరం కూడా రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నాం. ఒక పూర్తి స్థాయి రివ్యూ కూడా తీసుకోవడం జరిగింది. ఇందాక సభ్యులు ఎప్పుడైనా మీరు పంచాయితీరాజ్‌తో కూర్చోని రివ్యూ చేశారా

అని అంటున్నారు. పంచాయితీరాజ్‌తో రివ్యూ చేశాం. ఇక్కడ అధికారులున్నారు, లేకపోతే ఆ డిపార్ట్‌మెంట్ వాళ్లకు ఫోన్ చేసి కనుక్కోమనండి. ఎప్పుడైనా మంత్రి గారు రివ్యూ చేశారా, లేదా అని తెలిసిపోతుంది.

అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఉండడం జరగదు. అందుచేత ఆ ప్రాంతాల్లో మొత్తం 1762 మెడికల్ క్యాంపులు నిర్వహించాం. ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో 11 వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఈ క్యాంప్‌ను కొనసాగించాం. ఆరుగురు రాష్ట్ర స్థాయి అధికారులు ఈ క్యాంప్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఇన్ని చర్యలు తీసుకున్నాం కాబట్టే ఈరోజు జగనన్న ప్రభుత్వంలో విష జ్వరాలపై మనం అత్యంత ధైర్యంగా పోరాటం కొనసాగిస్తున్నాం. ఈ పోరాటంలో విజయం కూడా సాధిస్తున్నాం. సభ్యులు ఒక విషయాన్ని సభ దృష్టికి లేవనెత్తారు. అది సంధ్య మృతి ఘటన.

అధ్యక్షా, చిన్నారి సంధ్య మృతి చెందడం చాలా బాధాకరం. వాస్తవానికి సంధ్యతోపాటు వాళ్ల నాన్న కూడా ఆగస్టు 28వ తేదీన భద్రాచలంలో ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో జ్వరంతోపాటు ఇతర అనారోగ్య కారణాలతో అడ్మిట్ అయ్యారు. వీళ్లది చింతూరు మండలం, కుయ్యుగూరు గ్రామం. ఆ మరుసటి రోజు 29తేదీన సంధ్యకు జ్వరం పెరిగింది. ఇక ఆ ప్రైవేటు డాక్టర్ అక్కడ ఉన్న ల్యాబ్ టెస్ట్‌లు అన్నీ చెయ్యడం జరిగింది. తన రిపోర్టులు అన్నీ నార్మల్‌గా ఉన్నాయి. ప్లేట్‌లెట్స్ కూడా 2.29లక్షలు ఉన్నట్లు ఆ పరీక్షల్లో తేలింది. ఆరోజు సాయంత్రం తండ్రీ, కూతురు ఇద్దరూ కూడా హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లారు. 30వ తేదీన సంధ్యకు మళ్లీ జ్వరంగా ఉంది. తనకు బాగా జ్వరం వచ్చింది. వెంటనే ఆ బాలికను చింతూరు ఏరియా హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. అప్పటికే విధులలో ఉన్న డాక్టర్ వెంటనే ఆ బాలికను పరీక్షించి తనకు విపరీతమైన విరేచనాలు, వాంతులు తగ్గకపోవడం వలన తనను మళ్లీ హాస్పిటల్‌కు తీసుకువెళ్లమని చెప్పడం జరిగింది. ఆ బాలికను భద్రాచలంలో ఒక ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే తన ఆరోగ్యం బాగా లేదు. అప్పటికే తను ప్రాణం కోల్పోయింది. అక్కడున్న డాక్టర్లు తన పరిస్థితి out of hands అని తెలుసుకున్న వెంటనే తనని గుంటూరు కానీ, విజయవాడ తీసుకువచ్చే ఏర్పాట్లు చేశారు. అప్పటికే she is out of control. ఆ బాలిక మృతికి గల కారణం viral meningoencephalitis with sceptic shock గా నిర్ధారించారు. వీళ్లు దీని గురించి కూడా రాజకీయం చేస్తున్నారు. చిన్నారి ఈరోజు లేదని తల్లిదండ్రులు బాధ పడుతుంటే దీనిని ఈ సభలో రాజకీయం చేసి ఏదేదో చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. సంబంధిత కలెక్టర్ రిపోర్టు ఉంది. అలాగే అక్కడ ఉన్న Deputy DMHO పుల్లయ్య గారు, చింతూరు వాళ్ల

రిపోర్టులు కూడా సభ దృష్టికి తీసుకువచ్చాం. రిపోర్టులు కూడా ఉన్నాయి. ఇలా రాజకీయం చేసి మనమీద బురద జల్లే ప్రయత్నం చేస్తే కుదరదు. మళ్లీ చెబుతున్నాను viral meningoencephalitis with sceptic shock అనే ఒక ఇబ్బందితో ఆ చిన్నారికి అలా జరిగింది.

(మంత్రిగారూ....వైద్యానికి తెలంగాణా వెళ్లవలసిన పని ఏమిటి? అని ప్రతిపక్షసభ్యులు నిమ్మల రామానాయుడు గారు అన్నారు)

అధ్యక్షా, తెలంగాణా ఎందుకు వెళ్లారని వీళ్లు అడుగుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్యం అందుబాటులో లేదు అని ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఈరోజు మన రాష్ట్రంలో మనం ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నాం. వాళ్ల హయాంలో వాళ్లు ఏదీ చెయ్యలేదు. ఆ ప్రక్కన వాళ్లు భద్రాచలం ఎందుకు వెళ్లారంటే దాదాపు ఏడు మండలాలకు దగ్గర్లో ఈ భద్రాచలం అన్నది 30 నుంచి 35 కి.మీలు వస్తుంది. ఆ ప్రక్కనే అందుబాటులో ఉన్న దానికి వాళ్లు వెళ్లారు.

(కొవిడ్ వచ్చినప్పుడు ఎంపీలు హైదరాబాద్ వెళ్లారు అని ప్రతిపక్షసభ్యులు నిమ్మల రామానాయుడు గారు అన్నారు)

అంతేకానీ వాళ్లు పనికట్టుకుని ప్రక్కరాష్ట్రానికి ఏమి వెళ్లలేదు. అసలు చింతూరుకి, భద్రాచలానికి ఎంత తేడానో తెలుసుకోండి. ఏది పడితే అది మాట్లాడవద్దు.

(అధికారపక్షసభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మధుసూదన్ రెడ్డి గారు మంత్రిగారు చెప్పే సమాధానం వినపడనియ్యండి. మధ్యలో ఎందుకు ఈ క్రాస్ టాకింగ్. ఇది కరెక్ట్ కాదు.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, వీళ్లు కిట్స్ గురించి మాట్లాడుతున్నారు. ప్రతి వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో డెంగ్యూ ర్యాపిడ్ కిట్ అందుబాటులో ఉంది. ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోనే వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లో టెస్టింగ్‌లన్నీ చెయ్యడం జరుగుతుంది. అలాగే డెంగ్యూ, మలేరియా నోటిఫయబుల్ డిసీజెస్. ఇందాక చెప్పినట్టుగా మేం స్ట్రిక్ట్ మానిటరింగ్ చేస్తున్నాము. ఇంకా బలోపేతం చేస్తున్నాము. It is an on going process. ఇంకా బలోపేతం చేస్తాము. ఇప్పటివరకు ఎన్నో రిఫామ్స్ తెచ్చాము.

ఉ.9.40

అధ్యక్షా, ఇప్పటి దాకా ఎన్నో రిఫార్మ్స్ తీసుకుని వచ్చాము. హెల్త్‌కేర్‌ని బలోపేతం చేయడానికి జగనన్న ప్రభుత్వంలో విప్లవాత్మకమైన మార్పులు, గొప్ప ఇనీషియేటివ్స్ తీసుకుని ముందుకు వెళుతున్నాం. జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న ఇంత మంచిని వాళ్లు(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుద్దేశించి) ఓర్చుకోలేక పోతున్నారు. వాళ్లు ఎలాగూ వాళ్ల హయాంలో ఏమీ చేయలేదు. కానీ మా ప్రభుత్వం మీద బురదచల్లే కార్యక్రమం చేస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించిన వివరాలన్నీ సభ దృష్టికి తీసుకుని వచ్చాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా) : మీరు ఏ రాష్ట్రం గురించి మాట్లాడుతున్నారు?

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, సభ్యులు ఎక్కడున్నారని మాట్లాడుతున్నారు?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్లీజ్.... మీరు ఈ రాష్ట్రంలో ప్రశ్నిస్తే ఆమె ఈ రాష్ట్రంలోనే సమాధానం చెబుతారు. మీరు మాట్లాడండమ్మ.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION) : అధ్యక్షా, ఇప్పటి వరకూ ఈ రాష్ట్రంలో ఈ వ్యాధులకు సంబంధించి ప్రత్యేకంగా మానిటర్ చేస్తున్నాము. ఇవన్నీ అదుపులో ఉన్నాయి. ఎక్కడ, ఏ ఇబ్బంది లేకుండా డెంగ్యూ మాత్రమే కాదు, ఇంకా మనం ఊహించని విధంగా ఏదైనా ఎదుర్కోవలసి వస్తే we are prepared. All the officers are ready to prepare. క్షేత్రస్థాయి నుంచి ఈ ప్రిపరేషన్ ఉంది. ఎటువంటి ఇబ్బందులు కచ్చితంగా లేవు. మేము పర్యవేక్షిస్తున్నాం. వాళ్ల ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి చాలా తేడా ఉంది. వాళ్ల హయాంలో ఒక పేదవాడికి ఏదైనా సమస్య వస్తే చెప్పే పరిస్థితి లేదు. వాళ్లకు బ్రతుకుతామన్న ధైర్యం కూడా ఉండదు. ఈరోజు జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఎంతో ధైర్యంగా బ్రతుకుని కొనసాగిస్తున్నాడు. ఇది జగనన్న ప్రభుత్వం. వాళ్లలాగా గోరంత చేసి కొండంత చెప్పుకునే టైపు కాదు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో కొండంత భరోసాతో రాష్ట్ర ప్రజలు ముందుకు వెళుతున్నారు అని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. థ్యాంక్యూ.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY) (మైకు లేకుండా)ః అధ్యక్షా, రామానాయుడు గారు క్లారిఫికేషన్ అడుగుతున్నారు. మేము అడిగింది చెప్పకుండా మంత్రి గారు పారిపోయారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): Question No.1728 Minister for Medical & Health... మిగిలిన సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి. దయచేసి కూర్చోండి.(తెలుగుదేశం పార్టీ సభ్యులనుదేశించి) This is question hour. మీరడిగిన ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర ఉన్న సమాధానం ఇచ్చారు. That's all. మినిస్టర్ గారూ మీరు చెప్పండి.

ప్రశ్న నెం.1728(32)

సర్వశ్రీ జి.శ్రీనివాస్ నాయుడు, డా.మొండితోక జగన్మోహన్ రావు, టి.జె.ఆర్.సుధాకర్ బాబు, గొల్ల బాబురావు, చింతల రామచంద్రా రెడ్డి, శిల్ప రవిచంద్రా కిషోర్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంచేందుకు వైద్య రంగంలో ఏవైనా విప్లవాత్మక నిర్ణయాలను తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ;

ఆ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజిని)ః

అ) అవునండీ.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధం)

ప్రశ్న నెం.1728లోని (బి) ఖండానికి సమాధానంగా అనుబంధం

2019 నుండి 2022 వరకు ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలు

- ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధునికీకరించిన ప్రజారోగ్య సౌకర్యాల ద్వారా మరియు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సంరక్షణ పథకం కింద ఎంప్యానెల్ చేయబడిన ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా సరసమైన, నాణ్యమైన మరియు సకాలంలో ఆరోగ్య సంరక్షణను అందిస్తోంది.
- ఆధునికీకరించిన ఆరోగ్య సంరక్షణ సంస్థలతో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయిలలో ఆరోగ్య సంరక్షణ అందించబడుతోంది. 10,032 వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య క్లినిక్‌లు, 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 175 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 53 ఏరియా ఆసుపత్రులు, 17 జిల్లా ఆసుపత్రులు, 23 టీచింగ్ మరియు అనుబంధ ఆసుపత్రులు, 11 వైద్య కళాశాలలు, 2 దంత కళాశాలలు, 13 నర్సింగ్ కళాశాలలు ద్వారా ఆరోగ్య సంరక్షణ అందించబడుతోంది. రాష్ట్రంలో 8 నర్సింగ్ పాఠశాలలు కూడా ఉన్నాయి. ఇవే కాకుండా 556 యూపీహెచ్‌సీలు పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్య సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.
- నాడు-నేడు రూపంలో గత మూడు సంవత్సరాలలో శాఖ అపూర్వమైన మద్దతును పొందింది, దీని ఫలితంగా ఈ సంస్థలు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సంస్థలుగా రూపొందాయి. మేము పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ఏహెచ్‌లు మరియు డిహెచ్‌లను భారతీయ ప్రజా ఆరోగ్య ప్రమాణాలకు మరియు వైద్య కళాశాలలు & బోధన ఆసుపత్రులను నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) నిబంధనలకు అనుగుణంగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము.
- గత మూడేళ్ళలో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయడం ద్వారా మానవ వనరులను పెంచడానికి గట్టి ప్రయత్నం జరిగింది. మన రాష్ట్రం లేదా దేశంలో ఏదైనా ఆరోగ్య శాఖలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అతిపెద్ద రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌తో కొత్త పోస్టులు కూడా సృష్టించబడ్డాయి. 40476 మంది (అన్ని క్యాడర్‌లతో కలిపి) సిబ్బందిని నియమించారు.

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో చొరవలు

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆరోగ్యాన్ని ముఖ్యమైన సూచికగా తీసుకుంది మరియు అట్టడుగు స్థాయి నుండి క్రమబద్ధమైన చర్యలు ప్రారంభించబడుతున్నాయి.
- ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ స్థాయిలో రాష్ట్రం ప్రతి రెండు వేల మంది జనాభా కోసం గ్రామ ఆరోగ్య క్లినిక్‌ల విశిష్ట విధానాన్ని ఏర్పాటు చేసి, అగ్రగామిగా చేసింది.
- ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ యొక్క మౌలిక వ్యవస్థను ఆదునీకరించడమయింది మరియు గ్రామస్థాయిలో 24 గంటలూ సర్వీసులను అందించడానికి ప్రతి 2000 మంది జనాభా కోసం ఒక గ్రామ ఆరోగ్య క్లినిక్‌ను ఉద్దేశించడమయింది. ఈ క్లినిక్‌లకు డా.వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య క్లినిక్‌లుగా పేరు పెట్టడమయింది.
- ప్రతి గ్రామ ఆరోగ్య క్లినిక్
  - ఎ. ఒక ఏఎన్ఎం
  - బి. ఒక ఎంఎల్‌హెచ్‌పి (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్)తో కొత్తగా నిర్మించిన భవనంలో గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందిస్తుంది.
  - సి. ఆశా వర్కర్లు
- గ్రామ క్లినిక్‌లలో అందించే సేవలలో ఓపిడి, వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు, ఎన్‌సిడి స్క్రీనింగ్, ఎఫ్‌పి సర్వీసులు, ఇమ్యునైజెషన్, డయాగ్నోస్టిక్స్ (14 పరీక్షలు), ఔషధాల పంపిణీ (67 రకాలు), యోగ మరియు వెల్‌నెస్ కార్యకలాపాలు మరియు టెలి మెడిసిన్ సర్వీసులు చేరివున్నాయి.
- ఈ క్లినిక్‌లలో గ్రామస్థాయిలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అన్ని సాధారణ మరియు అదనపు రోగ నిరోధక టీకాలను వేయడమయింది.
- ఒక్కో భవనానికి రూ. 18 లక్షల అంచనా వ్యయంతో ఈ గ్రామ క్లినిక్‌ల భవనాల నిర్మాణాన్ని పంచాయితీరాజ్ శాఖ చేపట్టింది (ఎన్‌ఆర్ఇజిఎ నుండి 50 శాతం మ్యాచింగ్ గ్రాంట్).
- దీనితోపాటు డా. వై.ఎస్.ఆర్ గ్రామ క్లినిక్ 24 గంటలూ సేవలను అందించడానికి ఏఎన్ఎం అందుబాటులో ఉండేటట్లు చేయడానికి ఏఎన్ఎం క్వార్టర్‌ను కలిగివుంది.

- ఈ గ్రామ క్లినిక్‌ల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1,692 కోట్ల మొత్తాన్ని కేటాయించింది అవి 2022 డిసెంబర్ నాటికి సిద్ధమవుతాయి.
- ఈ గ్రామ క్లినిక్‌లు టెలీ మెడిసిన్ ద్వారా వైద్య అధికారి మరియు ప్రత్యేక నిపుణుల సేవలను అందిస్తున్నాయి. ప్రస్తుతం రోజుకు 4500 మంది రోగులు టెలీ మెడిసిన్ ద్వారా వైద్య సేవలను పొందుతున్నారు.
- ఇంకనూ, పౌరుని ఇంటి ముంగిటకు ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను అందించడానికి, కమ్యూనిటీ నుండి 42,452 గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలను (ఆశా) గుర్తించడమయింది వీరు కుటుంబ ఆరోగ్య అవసరాలను అంచనా వేసి కమ్యూనిటీ మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థల మధ్య సరైన అనుసంధానాలను అందిస్తున్నారు. ఈ ఆశాలకు దేశంలోనే అత్యధికమైన నెలకు రూ. 10,000లకు పెంచిన గౌరవవేతనాన్ని చెల్లించడమవుతున్నది.

కుటుంబ వైద్యుని భావన ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం

- రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించడానికి, కుటుంబ వైద్యుని భావనను అమలు పరచడం కోసం 13 గ్రామ సచివాలయాలకు పైగా ఉన్న ప్రతి మండలంలో 2 పిహెచ్‌సిలను కలిగివుండేలా చేయడానికి ప్రస్తుతమున్న 1142 పిహెచ్‌సిలకు అదనంగా 176 పిహెచ్‌సిలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.
- ప్రతి పిహెచ్‌సికి ఇద్దరు వైద్యాధికారులను నియమించడమయింది మరియు ప్రతి వైద్యాధికారికి గ్రామ సచివాలయాలను ట్యాగ్ చేయడమయింది. కుటుంబ వైద్యునిగా వైద్య సేవలను అందించడానికి అన్ని కుటుంబాల ఆరోగ్య అవసరాలను తీర్చడానికి నెలలో రెండుసార్లు ప్రతి వైద్యాధికారి వారికి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలను సందర్శిస్తారు.
- ఈ డా. వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య క్లినిక్‌లు అన్నింటిలో 67 ఔషధ రకాలు మరియు 14 డయాగ్నోస్టిక్ పరీక్షల లభ్యతను నిర్ధారించడమవుతున్నది.

- నాడు-నేడు క్రింద 977 పిహెచ్‌సిలను పునరుద్ధరించడమవుతున్నది. రూ. 661.55 కోట్ల బడ్జెట్ వ్యయంతో 148 పిహెచ్‌సిల కోసం కొత్త భవనాలను నిర్మించడమవుతున్నది. ఈ పనులను 2022, డిసెంబరు నాటికి పూర్తిచేయడమవుతుంది.
- 63 రోగ నిర్ధారణ పరీక్షలను అందించడానికి అన్ని పిహెచ్‌సిలను పటిష్ట పరచడమవుతున్నది మరియు యూనివర్సల్ కేటగిరీ క్రింద 215 ఔషధా రకాలను పంపిణీ చేయాలి.
- పిహెచ్‌సిని నోడల్ యూనిట్‌గా చేసి పిల్లలకు అన్ని టీకాలను వేయడమవుతున్నది.
- అంతే కాకుండా, ప్రతి పిహెచ్‌సి నుండి హబ్ మరియు స్పోక్ టెలి మెడిసిన్ మోడల్ క్రింద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక నిపుణుల సేవలను కూడా అందించడమవుతున్నది.
- ఆంధ్రప్రదేశ్ పౌరులకు నాణ్యమైన మరియు సకాలంలో సేవలను అందించడానికి అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేయడమవుతున్నది.

పట్టణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ

- పట్టణ జనాభాకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం క్రింది ప్రమాణాలతో 556 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది.
    - ఎ. ప్రతి 30,000 మంది జనాభాకు ఒక యుపిహెచ్‌సిని నెలకొల్పడం.
    - బి. యుపిహెచ్‌సిలు, ప్రతి ఇంటి నుండి 10 నుండి 15 నిమిషాల కాలినడక దూరంలో ఏర్పాటు చేయబడ్డాయి.
- ప్రతి పట్టణ క్లినిక్‌కు ఒక ఆరోగ్య అధికారి, ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లు ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఒక ఫార్మాసిస్ట్, ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్ మరియు ఒక క్లాస్-IV ఉద్యోగిని మంజూరు చేయడమయింది.
- ఈ పట్టణ క్లినిక్‌లు, 63 రోగ నిర్ధారణ పరీక్షల రకాలను అందిస్తున్నాయి మరియు 215 ఔషధ రకాలను పంపిణీ చేస్తున్నాయి.

- గ్రామీణ ప్రాంతాలలో సమానంగా, టెలి మెడిసిన్ మోడ్‌లో స్పెషలిస్ట్ సేవలు అందించబడుతున్నాయి.
- 353 క్రొత్త భవనాలు మరియు 203 నవీకృత భవనాలతో 556 వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య క్లినిక్‌లు స్థాపించబడుతున్నాయి. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 367.60 కోట్లు.

సెకండరీ ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడం

- 177 సామాజిక ఆరోగ్య సంరక్షణా కేంద్రాలు, 51 ఉప-జిల్లా ఆసుపత్రులు మరియు 17 జిల్లా ఆసుపత్రులతో సెకెండరీ ఆరోగ్య సంరక్షణ సేవలు అందించబడుతున్నాయి.
- ఈ సెకెండరీ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక నిపుణుల సేవలు అందించబడుతున్నాయి మరియు అన్ని సిహెచ్‌సిలు ఎంసిహెచ్ సేవలను అందిస్తున్నాయి.
- అంతేకాకుండా, ఎంసిహెచ్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ వంటి ప్రాథమిక ప్రత్యేక నిపుణుల సేవలు, ఇఎన్‌టి ఆప్తమాలజి, ఆర్థోపెడిక్స్ మరియు ఇతర అనుబంధ సేవలను ఏరియా ఆసుపత్రులు అందిస్తున్నాయి.
- రూ. 1223 కోట్ల మొత్తంతో 121 సిహెచ్‌సిలు, 42 ఏహెచ్‌లు మరియు 2 ఎంసిహెచ్ (తల్లి మరియు శిశు ఆరోగ్యం)లు నిర్మించి ఆధునీకరించబడుతున్నాయి మరియు 2022, డిసెంబరు నాటికి పూర్తవుతాయని ఆశించడమయింది.

తృతీయ సంరక్షణ సేవలను బలోపేతం చేయడం

- వైద్య కళాశాలలు ఆసుపత్రుల ద్వారా నాణ్యమైన ప్రత్యేక ఆరోగ్య సంరక్షణను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.
- ప్రభుత్వ రంగంలో 11 వైద్య మరియు 2 దంత కళాశాలలతో వైద్య విద్య అందించబడుతున్నది.
- అదనంగా ప్రతి పార్ల మెంట్ నియోజకవర్గానికి ఒక వైద్య కళాశాల ఉండేలా ప్రభుత్వం 17 వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తుంది.

- ప్రస్తుతం ఉన్న మొత్తం 11 వైద్య కళాశాలలు అత్యాధునిక నాణ్యత ప్రమాణాల ప్రకారం అప్‌గ్రేడ్ చేయబడుతున్నాయి మరియు పాడేరు, విజయనగరం, నర్సీపట్నం, రాజమండ్రి, పాలకొల్లు, అమలాపురం, ఏలూరు, మచిలీపట్నం, బాపట్ల, మార్కాపురం, పిడుగురాళ్ళ, మదనపల్లి, పులివెందుల, పెనుకొండ, అదోని, నంద్యాలలో 16 కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారు.
- ప్రతి క్రొత్త వైద్య కళాశాలతో పాటు ఒక నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయడమవుతుంది.
- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం మరియు డోర్నాల వద్ద గిరిజన మల్టీ – స్పెషాలిటీ ఆసుపత్రులను రూ. 246 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయడమవుతున్నది.
- కడప వద్ద ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రి మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ కేర్‌ను ఏర్పాటు చేయడమవుతున్నది.
- పలాస, శ్రీకాకుళం జిల్లా వద్ద కిడ్నీ పరిశోధన కేంద్రం మరియు డయాలసిస్ యూనిట్‌తో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడమవుతున్నది.
- సమగ్రమైన కేన్సర్ చికిత్సను అందించేందుకు విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వద్ద కేన్సర్ కేర్ ఆసుపత్రులను ఏర్పాటు చేయడమవుతున్నది.
- రూ. 12,268 కోట్ల అంచనా వ్యయంతో ప్రస్తుత వైద్య కళాశాలలను బలోపేతం చేయడం మరియు క్రొత్త స్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు మరియు నర్సింగ్ కళాశాలల నిర్మాణాన్ని చేపట్టడమవుతున్నది.
- 16 క్రొత్త వైద్య కళాశాలల స్థాపనతో 1850 క్రొత్త ఎంబిబిఎస్ సీట్లు ఆంధ్రప్రదేశ్‌లోని పిల్లలకు అందుబాటులో ఉంటాయి మరియు పేద మరియు అవసరార్థులకు వైద్య నిపుణులు మరింత అందుబాటులో ఉంటారు.
- 2023, డిసెంబర్ నాటికి అన్ని వైద్య మౌలిక వసతి పనులను పూర్తి చేయడమవుతుందని ఆశించడమయింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలకు సంబంధించి సాధించిన విజయాలు :

- గత మూడు సంవత్సరాలలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్, అత్యవసర ఆరోగ్య రవాణా వ్యవస్థ (108 సేవలు) ఫిక్స్‌డే ఆరోగ్య సేవా వ్యవస్థ (104 సేవలు) మరియు జాతీయ ఆరోగ్య మిషన్ కింద కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు వంటి ప్రస్తుతం ఉన్న కార్యక్రమాలను కూడా బలోపేతం చేయడం కూడా మనం చూశాం ముఖ్యమైన కార్యక్రమాలు / పథకాల క్రింద వాటిని దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు తగిన కేటాయింపులు కూడా చేయడం జరిగింది.
- నవరత్నాలు కార్యక్రమం కింద డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఈ క్రింది కార్యక్రమాలు అమలు చేయడమయింది.
- రూ. 5.00 లక్షల వరకు వార్షిక ఆదాయం పొందుతున్న ప్రజలకు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించడం. ఈ చర్య కారణంగా 1,40,87,033 కుటుంబాలు ఈ పథకం కింద ప్రయోజనం పొందుతున్నాయి. (85.07 శాతం)
- చికిత్స ఖర్చు రూ. 1000/- కంటే ఎక్కువ ఉన్న కొత్త ప్రోసీజర్లను చేర్చడం.
- కోవిడ్ మరియు పోస్ట్ కోవిడ్ ప్రొసీజర్లతో సహ ప్రోసీజర్ల సంఖ్యను 1059 నుండి 2446 కు పెంచడం జరిగింది.
- డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం వినియోగ డేటా.

వరుస సంఖ్య	ఆర్ధిక సంవత్సరం	లబ్ధిపొందిన రోగుల సంఖ్య	మొత్తం రూపాయలు కోట్లలలో
1	2019-2020	6,41,516	1501.86
2	2020-2021	8,21,975	1676.96
3	2021-2022	9,83,920	1920.18
	వెరశి మొత్తం	24,47,411	5099.00

1. బై – కాక్లియర్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యంత ఖరీదైన ప్రొసీజర్లను చేర్చడం.

వినియోగ డేటా :

ఆర్థిక సంవత్సరం	**కేసుల సంఖ్య**	**మొత్తము రూ. కోట్లలలో**
2019-2022	**127**	**6.86**
2020-2021	**76**	**5.5**
2021-2022	**270**	**20.87**
వెరశి మొత్తం	**473**	**33.26**

2. క్యుఆర్‌కోడ్ స్మార్ట్ కార్డ్‌లు – ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డ్‌ల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో ఉన్న పివిసి స్మార్ట్ కార్డ్‌లను ప్రవేశపెట్టడం.

3. హైదరాబాద్, చెన్నై మరియు బెంగుళూరులోని ఎంప్యానల్ చేయబడి ఆసుపత్రిలో 716 ప్రొసీజర్లతో 17 సూపర్ స్పెషాలిటీలను వర్తింపచేస్తూ డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని విస్తరించడం.

ఇతర రాష్ట్రాలలోని నగరాలలో ఆరోగ్యశ్రీ పథకం వినియోగ డేటా :

ఆర్థిక సంవత్సరం	**లబ్ధిదారుల సంఖ్య**	**కేసుల సంఖ్య**	**ఆమోదించిన మొత్తం (రూ. కోట్లలలో)**
2019-2020	**3,185**	**7,510**	**17.25**
2020-2021	**4,646**	**13,869**	**35.21**
2021-2022	**7,597**	**25,077**	**65.53**
వెరశి మొత్తం	**15,428**	**46,456**	**117.99**

4. డా. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద శస్త్ర చికిత్సలు చేయించుకునే రోగులకు వేలనాల నష్టాన్ని భర్తీ చేయడానికి ఆపరేషన్ అనంతర "జీవనోపాధి భత్యం"

డా. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా యొక్క వినియోగ డేటా :

వరుస సంఖ్య	ఆర్థిక సంవత్సరము	లబ్ధిదారుల సంఖ్య	కేసుల సంఖ్య	వినియోగించిన మొత్తం (రూ. కోట్లలలో)
1	2019-2020	1,07,233	1,22,105	79.54
2	2020-2021	2,77,567	3,31,202	194.31
3	2021-2022	5,05,549	5,97,363	298.01
	మొత్తం	8,90,349	10,50,670	571.85

5. డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద డా. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా – డా.వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ఎంప్యానల్ ఆసుపత్రులలో (సిజేరియన్ మరియు సాధారణ ప్రసవాలు) ప్రసవాలు చేయించుకునే గర్భిణీ స్త్రీలందరికీ "ఆపరేషన్ అనంతర జీవనోపాధి భత్యం" మంజూరు.

డా. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా క్రింద సిజెరియన్ మరియు సాధారణ ప్రసవాల వినియోగ డేటా :

ఆర్థిక సంవత్సరం	ప్రసవం రకం	లబ్ధిదారుల సంఖ్య	పంపిణీ చేసిన మొత్తం
2019-2020 (01-12-2019)	సాధారణ ప్రసవాలు	8,157	2.45
	సి - సెక్షన్	11,549	1.66
ఉప-మొత్తం		19,706	3.61

20202-21	సాధారణ ప్రసవాలు	30,015	11.21
	సి-సెక్షన్	42,786	7.91
ఉప-మొత్తం		72,801	19.12
2021-22	సాధారణ ప్రసవాలు	79,114	32.63
	సి-సెక్షన్	89,379	21.44
ఉప-మొత్తం		1,68,493	54.07
వెరశి మొత్తం		2,61,000	76.80

6. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం – ఆరోగ్యశ్రీ హెల్ప్‌డెస్క్‌ను వీక్షించడానికి ఎన్‌డబ్ల్యుహెచ్ యొక్క రిసెప్షన్ ప్రాంతాలన్నింటిలో సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేయటం తద్వారా ఆరోగ్య మిత్రాల విధులు, రిసెప్షన్ నైపుణ్యాలు, రోగులకు ఆశించిన స్థాయిలో సౌకర్యాలు కల్పించడం మరియు హెల్త్‌డెస్క్ వద్ద హాజరును పర్యవేక్షించడం.

7. 108 సేవలను పునరుద్ధరించడం. అంబులెన్సుల సంఖ్య 748 (క్రొత్తవి 412 + 336 పాతవి)

8. 104 సేవలను పునరుద్ధరించడం.

   ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఎంఎంయుల సంఖ్యకు 656కు పెంచడమయింది మరియు కొత్త వాహనాలను సేకరించడం జరిగింది.

డా. వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం సామూహిక కంటి పరీక్షలు

డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు అనేది ఒక సమగ్ర ప్రైమరీ, సెకండరీ మరియు టెర్షియరీ స్థాయి నేత్ర సంరక్షణ సేవలను మొత్తం జనాభాకు ఉచితంగా రెండు దశల్లో అందించే ఒక కొత్త కార్యక్రమం.

దశ – I :- పారశాల విద్యార్థులు

- వర్తింపు చేసిన మొత్తం పారశాలలు – 60393
- వర్తింపచేసిన మొత్తం విద్యార్థుల సంఖ్య – 66,17,613
- కంటి సమస్యలతో గుర్తించబడిన మరియు చికిత్స పొందిన మొత్తం విద్యార్థులు 4,38,751

దశ – II : సెకండరీ కంటి స్క్రీనింగ్

- వర్తింప చేయబడిన మొత్తం విద్యార్థులు – 4,38,751
- పంపిణీ చేసిన కళ్ళద్దాలు – 1,58,227
- నిర్వహించిన శస్త్ర చికిత్సలు – 310

దశ – III : వృద్ధులు మరియు అవసరార్ధులైన వారి కోసం కంటి స్క్రీనింగ్

- వర్తంప చేయబడిన జనాభా – 19,12,259
- ఔషధము / సాధారణం – 8,41,427
- పంపిణీ చేసిన కళ్ళద్దాలు – 9,17,234
- నిర్వహించిన కంటి శుక్లం శస్త్ర చికిత్సలు – 2,17,584

వైఎస్ఆర్ పింఛను కానుక :-

- తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా, బైలెట్రాల్ ఎలిఫెంటియాసిస్, పక్షవాతం (చక్రాల కుర్చీకి పరిమితమయిన), తీవ్రమైన కండరాల బలహీనత, సికెడి, కుష్టు వ్యాధి కారణంగా అనేక వైకల్యాలు కలిగినటువంటి దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల ఆరోగ్య సంరక్షణ అవసరాలకు సహాయం అందించడానికి మరియు అవయవ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తులకు వ్యాధి స్థితి

ఆధారంగా నెలకు రూ. 3,000 నుండి 10,000/- వరకు నెలవారీ పెన్షన్‌లతో మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

- ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా 68,874 మంది వ్యక్తులు లబ్ధి పొందారు మరియు నెలకు రూ. 35.01 కోట్లు మొత్తాన్ని పంపిణీ చేస్తున్నారు.
- అన్ని పింఛన్లు ప్రతినెలా 1వ తేదీన ఇంటి వద్దనే బట్వాడా చేయబడుతున్నాయి.

రాష్ట్ర ఆరోగ్య బడ్జెట్‌లో పెరుగుదల :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యం పట్ల నిబద్ధతను కలిగి ఉంది, ఆరోగ్యం కోసం 2018-19 సంవత్సరంలో 8463.51 కోట్లుగా ఉన్న బడ్జెట్‌ను 2022-23 సంవత్సరంలో 15284.10 కోట్లకు పెంచింది.

ఉచిత డయాలసిస్ సేవలు :

- మొత్తం 11 బోధనాసుపత్రులు, 13 జిల్లా ఆసుపత్రులు, 17 ఏరియా ఆసుపత్రులు మరియు 11 సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయబడిన 52 కేంద్రాలలో తీవ్రమైన కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం ప్రభుత్వం ఉచిత డయాలసిస్ సేవలను అందిస్తున్నది. అదనంగా 38 కేంద్రాలు ఏర్పాటు చేయడమవుతుంది.

ఉచిత డయాగ్నస్టిక్ సేవలు

ఉచిత ఎక్స్‌రే సేవలు :

- 62 సిహెచ్‌సిలు, 42 ఏహెచ్‌లు, 2 ఎంసిహెచ్‌లు మరియు 16 డిహెచ్‌లలో (మొత్తం 120 కేంద్రాలు) ఉచిత ఎక్స్‌రే సేవలు అందించబడుతున్నాయి.
- ఉచిత సిటి స్కాన్ :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వం జనరల్ ఆసుపత్రులు, 7 జిల్లా ఆసుపత్రులు మరియు 2 ఏరియా ఆసుపత్రులలో ఉచిత సిటి స్కాన్ సేవలు అందించబడుతున్నాయి.

- ఉచిత ఎంఆర్‌ఐ స్కాన్ :

  అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు మరియు 7 జిల్లా ఆసుపత్రులలో ఉచిత ఎంఆర్‌ఐ సేవలు అందించబడుతున్నాయి.

మానవ వనరుల ఏర్పాటు :

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ చరిత్రలో ఎన్నడులేని విధంగా ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుని వైద్యానికి అవసరమైన మానవ వనరులను భర్తీ చేసేందుకు అనుమతులు ఇవ్వడమయింది. దీని ప్రకారం, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్టుల కేటగిరిలో 40,676 పోస్టులను భర్తీ చేయడమయింది.

ఆక్సిజన్ సరఫరా నిర్వహణ మరియు బలోపేతం చేయడం.

- ఆక్సిజన్ కొరత మరియు సకాలంలో సరఫరాలను నిర్వహించడానికి, 34,763 ఆక్సిజన్ పడకలకు మద్దతు ఇవ్వడానికి గాను 170 పిఎస్‌ఏప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఆసుపత్రి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమయింది.
- పవర్ బ్యాకప్ కోసం 105 పవర్ జనరేటర్లు మరియు 82 ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయడమయింది.
- ద్రవ ఆక్సిజన్ రవాణా మరియు నిల్వకోసం 90 ఎల్‌ఎంఓ ట్యాంకులు మరియు 25 క్రయోజెనిక్ ట్యాంకులు కొనుగోలు చేయడమయింది. 28,079 ఆక్సిజన్ పడకలకు మద్దతుగా ఆక్సిజన్ పైప్‌లైన్లు వేయడమయింది.

- 55007 డి-రకం ఆక్సిజన్ సిలిండర్లను సేకరించి పిహెచ్‌సిలు మరియు సిహెచ్‌సిలకు సరఫరా చేయడమైనది.
- 23971 ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను సేకరించి అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచడమైనది.
- ఆక్సిజన్ సిలిండర్లు, రెగ్యులేటర్‌తో కూడిన ఆక్సిజన్ మాస్కులు, ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను అన్ని ఆసుపత్రులకు తప్పని సరిచేస్తూ ఆంధ్రప్రదేశ్ క్లినికల్ ఎస్టాబిష్‌మెంట్ చట్టాన్ని సవరించడమయింది. 50 పడకల కంటే ఎక్కువ ఉన్న ఆసుపత్రులకు పిఎస్‌ఏ ఆక్సిజన్ ప్లాంట్లను తప్పని సరిచేయడమయింది.

శ్రీ జి. శ్రీనివాస నాయుడు(SRI G.SRINIVAS NAIDU)(నిడదవోలు): థ్యాంక్యూ అధ్యక్ష. ఈరోజు హెల్త్ సెక్టార్ రిఫార్మ్స్ గురించి మాట్లాడుతున్నాం. హెల్త్ సెక్టార్‌లో ఈరోజు విప్లవాత్మక సంస్కరణలు జరుగుతున్నాయి. ఆనాడు మహనీయుడు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఏదైతే ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి అమలు చేశారో ఆ పథకం ద్వారా మన ముఖ్యమంత్రి గారు గౌరవనీయులు జగన్మోహన్‌రెడ్డిగారు ఆరోగ్యశ్రీ పథకం ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకు వచ్చేటట్లు ఎన్నో సంస్కరణలు చేయడం జరుగుతున్నది. ఆనాడు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిన ముఖ్య ఉద్దేశం పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్స జరగాలన్నది. కానీ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ మాటే మరచిపోయి దానిని ఇంకా నిర్వీర్యం చేయడం తప్ప దానిని మెరుగ్గా చేయడం జరగలేదు. ఈరోజు దాదాపుగా 1000 ప్రొసీజర్స్ ఉన్న ఆరోగ్యశ్రీని మన ముఖ్యమంత్రి గారు, 3000 పైగా ప్రొసీజర్స్‌తో ఆరోగ్యశ్రీని ఎంతో మెరుగ్గా చేసి అనారోగ్యంతో ఎవరైనా ఆసుపత్రికి వెళితే వారికి వచ్చిన అనారోగ్యం ఆరోగ్యశ్రీలో కవర్ అవుతుందా, కవర్ అవదా అన్న సందేహం లేకుండా వెంటనే వారికి చికిత్స జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. సంస్కరణలు అంటే ఇవి. రోగులు ఆసుపత్రికి వెళ్లినప్పుడు వారు ఎంతో టెన్షన్‌తో బాధతో ఇబ్బందులతో వెళ్లడం జరుగుతుంది. అక్కడకు వెళ్లిన తరవాత మీకు వచ్చిన అనారోగ్యం ఈ ఆరోగ్యశ్రీలో కవర్ కాదు, డబ్బు కట్టాలనే సందేహాలు లేకుండా ఈరోజు ఆరోగ్యశ్రీని ఎంతో మెరుగ్గా చేయడం జరిగింది. ఇది నిజంగా మేము కళ్లారా చూస్తున్నాం. మన ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు కార్యక్రమంలో మేము ఇంటింటికీ వెళ్లినప్పుడు పెద్ద వయసు గల భార్యా, భర్తలు నన్ను అడిగారు. ఆరోగ్యశ్రీ ద్వారా కొవిడ్ వ్యాధికి చికిత్స జరిగింది. మాకు మీరిచ్చిన పుస్తకం ఆరోగ్యశ్రీలో చికిత్స జరిగినట్లు చూపిస్తున్నారు. మాకేదైనా జరిగితే మరలా రెండవసారి కవర్ అవుతుందా, లేదా అనే సందేహాన్ని వాళ్లు అడిగారు. ఈ ఆరోగ్యశ్రీ పథకం ఎంత ముఖ్యమైనదిగా వాళ్లు చూస్తున్నారో అర్థమవుతోంది. పెద్ద వయస్సు వాళ్లందరూ మాకేదైనా జరిగితే మాకు జగనన్న ఉన్నారు, జగనన్న

ప్రభుత్వం మమ్మల్ని కాపాడుతుంది అన్న భరోసాతో ధైర్యంగా ఉన్నారు. ఇదే విధంగా మొత్తం హెల్త్ సెక్టార్ రిఫార్మ్స్‌లో భాగంగా గ్రామ స్థాయి నుంచి ఏదైతే విలేజ్ హెల్త్ క్లినిక్స్ పెట్టామో, మా నియోజకవర్గంలోనే హెల్త్‌క్లినిక్స్ ఎక్కడైతే ఓపెన్ చేయడం జరిగిందో అన్ని హెల్త్ క్లినిక్స్‌ని చూసినప్పుడు మా గ్రామానికి మంచి ఆసుపత్రి వచ్చింది అని ప్రజలు సంతోషపడుతున్నారు. మాకు మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శాశ్వతంగా అక్కడ ఉండేలా ఏర్పాటు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : శ్రీనివాస నాయుడు గారూ మీ ప్రశ్న ఏమిటో అడగండి.

శ్రీ జి. శ్రీనివాస నాయుడు(SRI G.SRINIVAS NAIDU): అధ్యక్షా, ఏదైనా అనారోగ్యం వస్తే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ద్వారా సమస్య రాకుండా చూస్తారని ప్రజలు భావిస్తున్నారు. హెల్త్ క్లినిక్స్, అర్బన్ హెల్త్ క్లినిక్స్, పీహెచ్‌సీల ఆధునీకరణ జరుగుతోంది. మా నియోజకవర్గానికి సంబంధించి కోటి యాభై లక్షల రూపాయలతో ఒక పిహెచ్‌సీని కడుతున్నారు. ఒక అర్బన్ హెల్త్ సెంటర్ రూ.80 లక్షలతో, కోటి పది లక్షల రూపాయలతో నాలుగు పిహెచ్‌సీలు అప్‌గ్రేడ్ చేయడం, 52 విలేజ్ హెల్త్ క్లినిక్స్ రావడం జరుగుతున్నది. వీటన్నింటిలో డాక్టర్లు, సిబ్బందిని నియమించడం జరిగింది. మన రాష్ట్రంలో దాదాపుగా 40,000 పైగా సిబ్బందిని హెల్త్ సెక్టార్‌లో రిక్రూట్ చేయడం జరిగింది. ఈ సంస్కరణల అమలు ఇంకా వేగంగా జరగడానికి తీసుకునే చర్యలను వివరంగా చెప్పమని మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గొల్ల బాబూరావు(SRI GOLLA BABU RAO)(పాయకరావుపేట) : అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు మీద నాకు కూడా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : మీరు ప్రశ్నించారు కాబట్టే మీకు అవకాశం ఇచ్చింది.

శ్రీ గొల్ల బాబూరావు(SRI GOLLA BABU RAO): గతంలో నేను ప్రశ్నించినా నాకు అవకాశం వచ్చేది కాదు. అధ్యక్షా, ఈరోజు ఒక్క విషయం మాత్రం ముందుగా చెప్పాలనుకుంటున్నాను. రాజశేఖర్ రెడ్డి గారి యుగం కావచ్చు. గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి యుగం కావచ్చు. ఈరోజు సామాన్యుడికి స్వర్ణయుగం. అంటే మనకు గుర్తుకు వచ్చేది స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండిన తరవాత ఒక పేదవాడు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షలాది రూపాయలు చెల్లించి వైద్యం చేయించుకునే అవకాశం గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచే జరుగుతోంది. గుండె మీద చేయి వేసుకుని చెబుతున్నాను. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేను ప్రభుత్వ ఉద్యోగం చేశాను. మీ డిపార్ట్‌మెంట్స్ అన్నింటి గురించీ నాకు తెలుసు. ఒక్క విషయం మాత్రం చెబుతున్నాను. అధ్యక్షా, ఈరోజు పేదవాడికి నిజంగా ఏదైనా జబ్బు వస్తే ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రికైనా లేక ప్రభుత్వ ఆసుపత్రికైనా వెళ్లి సంతోషంగా చికిత్స చేయించుకుంటున్నారు. ఉదాహరణకు కరోనా వచ్చిన రోజుల్లో

గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యల గురించి సభాముఖంగా పేద ప్రజల తరఫున నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

ఉ.9.50

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రత్యక్షంగా ఇచ్చిన నివేదికలో కూడా ఉన్నాయి. ఆయన రాజకీయ నాయకుడు కాదు, రాజనీతిజ్ఞుడు కాదు, రాజకీయ సంస్కర్త. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం మరియు వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది. ఆరోగ్యం విషయంలో దివంగత నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పేద ప్రజలకు ఆనాడు జీవం పోస్తే గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు నేడు జీవిత భద్రతను కల్పించడం జరుగుతోంది. నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. నేడు ప్రజల ఆరోగ్యం విషయంలో ఒక్కొక్క మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేశారు. ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండే ఇద్దరు డాక్టర్లలో ఒక డాక్టరు ఆసుపత్రిలో ఉండి, మరొక డాక్టరు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి కావలసిన వైద్య పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తారు.

అధ్యక్షా, సుమారు రూ.18లక్షల చొప్పున ఖర్చు చేసి విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటుచేయడం, ఆ విలేజ్ క్లినిక్‌లో ఒక డాక్టరు, ఒక ఏఎన్ఎం, ఒక ఆశావర్కర్‌ను నియమించి, ఎమర్జెన్సీ కేసుల కోసం అంబులెన్స్‌ను పంపించి పేదలకు వైద్యసహాయం అందించడం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ వారికి దోమలపై దండయాత్ర – చీమలపై హత్యాయత్నం చేయడం మాత్రమే తెలుసు. మన రాష్ట్రంలో 16 మెడికల్ కళాశాలలు ఏర్పాటుచేసి, ఒక్కొక్క మెడికల్ కళాశాలకు రూ.500కోట్లు కేటాయించి వాటికి సమీపంలో ఒక నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో ఇంత బ్రహ్మాండమైన మెడికల్ సౌకర్యాలను కల్పించిన రాష్ట్రం ఈ దేశంలో ఎక్కడా లేదని సగర్వంగా మీద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కేన్సర్, ఎయిడ్స్ వంటి chronic diseases కారణంగా బాధపడే వారికి ఆరోగ్య ఆసరా పథకం ద్వారా రూ.10వేల పెన్షన్‌ను అందిస్తోన్న ఘనత జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేయడానికి నేను చాలా ఆనందపడుతున్నాను. సామాన్య ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉంటే విద్య, వ్యాపారం, ఉద్యోగ రంగంలో చక్కగా రాణించడానికి అవకాశముంటుంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కార్పొరేట్ విద్యకే ప్రాధాన్యతనిచ్చారు. ఆయన పేద వాడికి ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇది అక్షర సత్యం. ఈ విషయం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసు. వారు గతంలో విద్య మరియు వైద్యం విషయంలో కార్పొరేట్ రంగానికి అమ్ముడుపోయారు. నేడు ప్రతి సామాన్యుడికి విద్య

మరియు వైద్యం కావాలి. విద్య మరియు వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు చిరస్మరణీయులు. ఆయన పేదవారి హృదయాల్లో జీవితాంతం నిలిచిపోతాడని మనవిచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ప్యానల్ స్పీకర్ శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ శిల్పా రవిచంద్రా కిశోర్ రెడ్డి(SRI SILPA RAVI CHANDRA KISHORE REDDY)(నంద్యాల): అధ్యక్షా, ధన్యవాదాలు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత మనందరం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అని చెప్పి సెలబ్రేట్ చేసుకుంటున్న ఈ సంవత్సరంలో కూడా కనీస మౌలిక సదుపాయాల గురించి మనమందరం మాట్లాడుకుంటున్నామంటే చాలా బాధ పడవలసిన విషయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఏదైనా పథకం ఉందా అంటే, స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ అనే ఒక మహోత్తర పథకం, 108 లేదా 104 వాహనాలు గుర్తుకువస్తాయి. ఇవి తప్ప ఏ ప్రభుత్వం కూడా పేదవారి మౌలిక సదుపాయాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. నేటికీ పేదవారు గ్రామాల్లో ఇబ్బందిపడే పరిస్థితులు మనం చూస్తూ ఉన్నాము. గతంలో మేము ఆరోగ్య రంగానికి ఎంతో చేశామని తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంతకుముందు చెప్పారు. వారు చేసింది ఏమిటంటే, దోమలపై దండయాత్ర అని జిల్లాకు ఒక భారీ కటౌట్‌ను ఏర్పాటుచేశారు. మా కర్నూలు జిల్లాలో ఏర్పాటుచేసిన భారీ కటౌట్‌లో చంద్రబాబు నాయుడు గారి ఫొటో పెట్టారు. ఆ భారీ కటౌట్‌లో చంద్రబాబు నాయుడు గారు మహేష్‌బాబు కంటే చాలా అందంగా ఉన్నారు. ఒక కత్తి, ఆ కత్తిపై ఒక దోమ, క్రింద ఒక పెద్ద యాక్షన్ సినిమాను తలపించే టైటిల్ మాదిరిగా దోమలపై దండయాత్ర అని టైటిల్ పెట్టారు. హాస్యాస్పదం ఏమిటంటే, దోమలపై దండయాత్ర చేసి వాటిని సంహరించామని చెప్పుకుంటూ అక్కడే వారు దోమ తెరలు పంపిణీ చేశారు. కొవిడ్ వంటి మహమ్మారిని ఎలా ఎదుర్కొన్నామనే విషయంలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రం నిలిచినందుకు మనం నిజంగా గర్వపడాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సమస్యను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రత్యేకశ్రద్ధ వహించి ఆరోగ్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారు. మా నంద్యాల నియోజకవర్గంలో ఒక మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రిని గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. రూ.475కోట్లతో మా నంద్యాల నియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసినందుకు నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి నంద్యాల ప్రజల తరఫున ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. నంద్యాలకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే జగన్మోహన్ రెడ్డిగారికి మంచి పేరు వస్తుందని దానిపై కూడా కొంతమంది కోర్టుకు వెళ్లడం జరిగింది. నేడు ఆ మెడికల్ కళాశాలను అడ్డుకోవాలని వారు ప్రయత్నిస్తున్నారు. దేవుని దయతో, ముఖ్యమంత్రి గారి చొరవతో కోర్టులో కూడా ఆ మెడికల్ కళాశాల పనులు మొదలుపెట్టాలని తీర్పునివ్వడం చాలా సంతోషంగా ఉంది.

అధ్యక్షా, నాడు–నేడు పథకంలో ఇప్పుడున్న ఆసుపత్రిని దాదాపు రూ.10కోట్లతో రెనోవేట్ చేస్తున్నారు. ఇటీవల 60సంవత్సరాలు పైబడిన వారికి జెరియాట్రిక్ వార్డును, బాలింతల కోసం ఒక ప్రత్యేకమైన యూనిట్‌ను ప్రారంభించాము. ప్రయివేటు ఆసుపత్రుల్లో కూడా ఆ మాదిరిగా సౌకర్యాలు లేవు. ఒక District Early Intervention Centre కూడా ఆ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్నాము. ప్రస్తుతం ఉన్న లేబర్ వార్డులను అప్‌గ్రేడ్ చేస్తున్నాము. జిల్లా ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడం మాత్రమే కాకుండా దాదాపు 20 పంచాయితీల్లో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ద్వారా మౌలిక వసతులను గ్రామ ప్రజలకు గౌరవ ముఖ్యమంత్రి గారు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. పేదవారి ఆరోగ్యంపై చూపిస్తున్న శ్రద్ధకు నిజంగా ఆయనను అభినందించాలి. అంతేగాక, మా నంద్యాల పట్టణంలో రూ.5.50కోట్లతో 40వేల జనాభాకు ఒక అర్బన్ హెల్త్ క్లినిక్ చొప్పున 5 అర్బన్ హెల్త్ క్లినిక్‌లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది.

ఉ.10.00

ఆలూరు గ్రామంలో 30 పడకల ఆసుపత్రిని శాంక్షన్ చేయడం జరిగింది, పనులు జరుగుతున్నాయి. మండలానికి కనీసం రెండు ప్రైమరీ హెల్త్ క్లినిక్ సెంటర్స్ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడం నిజంగా చాలా సంతోషకరమైన విషయం. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ బెడ్స్ లేకుండా ఇబ్బంది పడుతున్న సందర్భంలో 160 బెడ్స్ ఎయిర్, వ్యాక్యూమ్ అండ్ ఆక్సిజన్‌తో కూడిన త్రీలైన్స్ ఏర్పాటు చేశారు. నిమిషానికి సుమారు 1,850 లీటర్ల సామర్థ్యం ఉన్న మూడు ఆక్సిజన్ ప్లాంట్స్ కూడా నంద్యాల ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగింది. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యశ్రీ పేదల పాలిట ఒక వరం. ఆరోగ్యశ్రీ మరింతగా మెరుగుపరిచాం. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీలో 1,059 రకాల వైద్య సేవలు ఉండగా 2,446 రకాల వైద్యసేవలకు పెంచి, ఆ సేవల్ని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చారు. ఆరోగ్యశ్రీ ఎంత గొప్పగా పనిచేస్తున్నదంటే ఈ మధ్య కాలంలోనే పదవీ విరమణ చేసిన డాక్టరు నా దగ్గరకొచ్చి వచ్చి గతంలో ఎప్పుడూ ఈ మాదిరి జరగలేదు. గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలు చేయాలంటే భయపడేవారు ఈరోజు ఆరోగ్యశ్రీలో వైద్యసేవలు అందించడానికి ఆసుపత్రులు పోటీపడే విధంగా ముఖ్యమంత్రి గారు చేశారని చెప్పారు, నాకు చాలా సంతోషం అనిపించింది. పుట్టుకతో వచ్చే చెవుడు, మూగ నివారణకుగాను ఖరీదైన వైద్యం చేయాల్సి ఉంటుంది. అందుకు దాదాపు 15లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. అంతేకాదు Bone marrow cancer treatmentకు అయ్యే ఖర్చును కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి వైద్య సేవలందిస్తుంది ఈ ప్రభుత్వం. జగన్మోహన్‌రెడ్డి గారిని పేదలంతా గుండెల్లో పెట్టుకుంటున్నారు.

నంద్యాలకు మెడికల్ కళాశాల వస్తుంది కాబట్టి మండలానికి రెండో పీహెచ్‌సీ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను. అది కూడా బోధనాసుపత్రితో సంబంధం లేకుండా మా మండలానికి ఇంకొక పీహెచ్‌సీ మంజూరు చేసినట్లైతే నంద్యాల ప్రాంత ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని ఆశిస్తున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు)ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరవాత వైద్య, ఆరోగ్య శాఖలో సరికొత్త విప్లవం వచ్చిందని చెప్పవచ్చు. జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే ఆసుపత్రులు గ్రామాలకు తరలివెళతాయి, విలేజ్ క్లినిక్ వస్తుంది, ప్రజలకు మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారనేది నేను ఒక శాసనసభ్యునిగా ఊహించలేదు. ఎందుకంటే నేను ఎన్‌టీ.రామారావు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనూ, తరవాత కూడా శాసనసభ్యునిగా పనిచేశాను ప్రస్తుతం నాల్గవ సారి శాసనసభ్యునిగా ఎన్నికై ఈ సభకు వచ్చాను. కానీ మొట్టమెదటిసారిగా ఇన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చించి సమూలమైన మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చిన ఆరాధ్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు. చిత్తూరు జిల్లాలో చంద్రబాబు నాయుడు గారు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో ఒకచోట మాత్రమే మెడికల్ కళాశాల ఉండేది. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గారు వచ్చిన తరవాత రాష్ట్రంలో దాదాపు 16 మెడికల్ కళాశాలలు వచ్చాయి. అందులో భాగంగా మదనపల్లి డివిజన్ హెడ్‌క్వార్టర్‌లో కూడా ఒక వైద్య కళాశాల మంజూరయింది. వైద్య కళాశాలలు లేనందువలన వైద్య విద్యనభ్యసించాలనుకుంటున్న మన విద్యార్థులు లక్షలాది రూపాయలు వెచ్చించి, వ్యయ ప్రయాసలకు ఓర్చి దేశ, విదేశాలకు వెళ్లి వైద్య విద్యనభ్యసిస్తున్నారు. ఈరోజు వైద్య రంగానికి విరివిగా నిధులు సమకూర్చడం, నాడు–నేడు ద్వారా ఆసుపత్రుల పునరుద్ధరణ, విలేజ్ క్లినిక్స్, నూతన వైద్య కళాశాలల స్థాపన వంటివి తీసుకురావడం వైద్య రంగంలో వచ్చిన గొప్ప విప్లవంగా చెప్పవచ్చు.

పీలేరు నియోజకవర్గంలో నూతన ఆసుపత్రులకు రూ.25కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు. ఇదే సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి చిన్న మనవి ఏమంటే వైద్య విధాన పరిషత్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న 22 పోస్టులను భర్తీ చేసి, ప్రజలకు వైద్యసేవలు అందించాల్సిందిగా కోరుతున్నాను. పీలేరు నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ప్రాతినిధ్యం వహించారు, మూడున్నర సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేశారు. వారు చేయలేని పని, పీలేరు ప్రజల చిరకాల వాంఛ అయిన వంద పడకల ఆసుపత్రి ఈ ప్రభుత్వం సుమారు రూ.20కోట్లతో తక్షణమే మంజూరు చేయడం జరిగింది. పనులు పూర్తి కావస్తున్నాయి మరో ఆరు నెలలు, సంవత్సరంలోగా ప్రారంభించుకోనున్నాం. పీలేరు ప్రభుత్వాసుపత్రికి వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు.

వాయల్పాడు, కలిగిరిలలో వైద్య విధానపరిషత్తు కింద పనిచేస్తున్న ఆసుపత్రిలో గల ఖాళీలను కూడా భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను. కరోనా కాలంలో ఎవరికి ఎంతవరకు ప్రాణం ఉంటుందో, పోతుందో, తెలియని పరిస్థితి ఉండేది. మరణ వార్త ఏవైపున వినాల్సి వస్తుందో తెలియని విధంగా ఉండేది, మాకు బెడ్ ఇప్పించండి, ప్రాణం పోతుంది, వైద్యేతర సౌకర్యం లేకపోయినా ఫర్వాలేదు వైద్యం అందితే చాలు, ఆక్సిజన్ అందితే చాలు, ఆసుపత్రిలో చేర్పించండంటూ ప్రజల నుండి శాసనసభ్యులకు ఎడతెరపి లేకుండా ఫోన్లు వస్తుండేవి, వారి బాధ వర్ణనాతీతం. తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌లో పనిచేసిన ప్రొఫెసర్ రామ్ వైద్యుడే కాదు, గొప్ప దేవుడు కూడా. ఆయన స్వతహాగా నెఫ్రాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్. కరోనా కాలంలో వారికి పద్మావతి కొవిడ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. వారికి రాత్రి, పగలు ఎడతెరపి లేకుండా సామాన్య ప్రజలు, రోగులు, శాసనసభ్యుల ఫోన్ కాల్స్ వస్తుండేవి. వచ్చిన వెనువెంటనే స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను చేర్చుకుని వారికి కావల్సిన బెడ్స్ కేటాయించి ఆదుకోవడం ద్వారా అనేక మంది ప్రాణాలు నిలబడ్డాయి, కోలుకున్నారు, ప్రాణాలు పోశారు. ఇటీవల వారు నన్ను కలిసినప్పుడు వారి పాదాలకు దండం పెట్టబోతే ఆయన అడ్డుకున్నారు. మీరు శాసనసభ్యులు నాలుగు పర్యాయాలు పనిచేసిన సీనియర్ శాసనసభ్యులు, మీరెందుకు నా కాళ్లకు దండం పెడతారని అన్నారు. నేను వారితో అన్నాను, మీరు కొవిడ్ కాలంలో వందలాది మందికి ప్రాణాలు పోశారని చెప్పాను. వైద్యో నారాయణ హరి.. వైద్యుడు ఎవరయ్యా అంటే సాక్షాత్తూ దేవునితో సమానం, దేవుని ప్రతిరూపమే వైద్యుడు. ప్రొఫెసర్ రామ్ గారు కొవిడ్ రోగులకు అందించిన సేవలు అంతా ఇంతా కాదు, వారు ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తో నాకు తెలియదు. కానీ, వారి సేవలు వర్ణనాతీతం. కరోనాను ఎదుర్కొని నిలబడ్డామంటే, ఇటువంటి వ్యక్తుల సేవలను కొనియాడవలసిందే. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కొవిడ్‌ను సమర్థవంతంగా తరిమికొట్టాం. అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరుజిల్లా వాసులకు వైద్య సేవలందించడంలో స్విమ్స్ హాస్పిటల్ అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. యాక్సిడెంట్ కేసులకు సంబంధించి అత్యవర వైద్యం అందించే విషయంలో వెంటనే బెడ్ కావాల్సి వస్తుంది, ప్రజాప్రతినిధులుగా తమ దృష్టికి వచ్చిన కేసుల విషయంలో తాము ఫోన్స్ చేస్తుంటాము అటువంటి అత్యవసర పరిస్థితుల్లో బెడ్ దొరకడం లేదు, అత్యవసర వార్డులో తక్కువగా బెడ్స్ ఉన్నాయి. అత్యవసర విభాగంతోపాటు ఇతర విభాగాల్లోనూ బెడ్స్ కొరత ఉంది, రాయలసీమ ప్రాంత నాలుగు జిల్లాల నుండి వస్తున్న రోగుల సంఖ్యకు సరిపడా, సిమ్స్ హాస్పిటల్‌లో తగినన్ని బెడ్స్ ఏర్పాటు చేయవల్సిందిగా తమద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.10.10

అధ్యక్షా, మదనపల్లె ప్రాంతంలో శానిటోరియం ఉంది. ఇది రెండవ ప్రపంచ యుద్ధం కాలం నుంచి క్షయ వ్యాధికి ప్రపంచవ్యాప్తంగా విశ్వ విఖ్యాతి చెందిన గ్రామం. శానిటోరియంను ఆ రోజుల్లో మనం చూశాము. మొదటి ప్రపంచ యుద్ధం తరవాత గాని, రెండవ ప్రపంచ యుద్ధం తరవాత గాని, ఎవరికైతే క్షయ వ్యాధి తీవ్రతతో వచ్చిందో, దానిని నయం చేసేందుకు, దాని నుంచి ఉపశమనం పొందేందుకు, ఆ

వ్యాధిని నిర్మూలించేందుకు ఎక్కడెక్కడి నుంచో, దేశ వ్యాప్తంగా ఈ శానిటోరియానికి వచ్చే పరిస్థితులను మేము చూశాము. గతంలో దేశ, విదేశాల నుంచి శానిటోరియానికి నిధులు వచ్చేవి. ఇప్పుడు ఆ నిధులు నిలిచిపోవడం వలన శానిటోరియం పరిస్థితి రోజు రోజుకూ అస్తవ్యస్తంగా ఉంది. అది క్రైస్తవ మిషనరీ ఆధ్వర్యంలో ఉంది, వారికి నిధులు లేకపోవడం వలన మెయింటెయిన్ చేయలేని పరిస్థితి ఉంది కాబట్టి, దయచేసి ప్రభుత్వమే దానిని స్వాధీనం చేసుకొని ఎవరైతే క్షయ రోగులు ఉన్నారో, ఈ రోజు దేశ వ్యాప్తంగా చాలావరకు క్షయ వ్యాధి తగ్గింది. అయినా ఇప్పటికి కూడా వందలమంది క్షయ రోగులు నయం చేసుకోడానికి మదనపల్లెకు వస్తుంటారు. కాబట్టి దీనిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను.

చివరగా ఒక అంశం, స్విమ్స్ ఆసుపత్రిని తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకొంది. పేరుకేమో తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకుంది గానీ అక్కడ ఇంతవరకూ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తిరుపతి మహా నగరంలో స్విమ్స్, బర్డ్, రుయా ఆసుపత్రులున్నా పుట్టగొడుగుల మాదిరి ప్రైవేటు ఆసుపత్రులు వస్తూనే ఉన్నాయి. దీనికి కారణం ఇక్కడ బెడ్లు, కొన్ని సౌకర్యాలు, లోటుపాట్లు, ఇబ్బందులు ఉండటమే. సత్వరమే ప్రభుత్వం దీనిమీద దృష్టిని కేంద్రీకరించాలి. ముఖ్యమంత్రిగారు దాదాపు 90శాతం నిధులు వైద్య, ఆరోగ్య రంగానికి ఇచ్చారు. ఆసుపత్రులన్నీ బాగు చేస్తున్నారు, విలేజ్ క్లినిక్‌లు పెట్టారు. ఈ రోజు ఒక రకంగా చెప్పాలంటే, వైద్య రంగానికి పునఃప్రతిష్ట చేశారు. ముఖ్యంగా తిరుపతి మీద ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం దృష్టి పెట్టి రుయా, బర్డ్, స్విమ్స్ ఆసుపత్రులను బాగుచేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY) (చంద్రగిరి): అధ్యక్షా, తిరుపతి నేషనల్ హైవేకు ఆనుకొని చంద్రగిరి ఉంటుంది. ఇంతకుముందు 100బెడ్ల ఏరియా ఆసుపత్రిగా రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు జీఓ ఇచ్చారు. బెంగళూరు, తిరుపతి, చెన్నై నేషనల్ హైవేకు సెంటర్‌లో ఉన్న ఏరియా ఆసుపత్రి అది. ఆ హాస్పిటల్‌కు ప్రభుత్వం ఇచ్చిన జీఓకు తగ్గట్టుగా స్టాఫ్‌ను, డాక్టర్లను రిక్రూట్ చేయాల్సిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవ అంశం, గౌరవ సభ్యులు చెప్పినట్లు రాము అనే డాక్టర్‌గారి లాంటి వారిని మనం లైఫ్‌లో చూడలేము. ఆయన్ను నేను కూడా చూశాను. సుమారు 15,000 నుంచి 20,000 మంది కొవిడ్ రోగులను ఆరేడు నెలలుగా ఇంటికి కూడా వెళ్లకుండా ఆసుపత్రిలోనే ఉండి పడుకొని చూసిన డాక్టర్లను నా జీవితంలో చూడలేదు. అర్ధరాత్రి 12గంటలకు ఫోన్ చేసినా, అతను హాస్పిటల్‌లోనే ఉండేవారు. అట్లాంటి డాక్టర్ ఉన్నారని వైద్య శాఖ దృష్టికి తీసుకొస్తున్నాను. కాస్త అయినా మనం ఆయనను గుర్తుంచుకొని మిగతా వాళ్లు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. కొన్ని వేల రోగులతో ఆయన తన జీవితాన్ని గడిపారు. ఇప్పటికి కూడా కొవిడ్ రోగులను ఆయనే చూస్తున్నారు. అట్లాంటి డాక్టర్‌ను

గుర్తించాలని కోరుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకున్న తరవాత స్విమ్స్‌కు కూడా ఇప్పుడు ధర్మారెడ్డిగారు ఈఓగా ఉన్నారు. దీనిమీద ఆయన కూడా ప్రత్యేక దృష్టిని సారించారు. స్విమ్స్ ఆసుపత్రిలో మరి కొన్ని పడకలను పెంచి, అభివృద్ధి చేయడంలో ఈఓ, చైర్మన్‌గారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు స్విమ్స్ తప్పకుండా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): ధన్యవాదాలు అధ్యక్షా. మన ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు వైద్య, ఆరోగ్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మరెన్నో కొత్త కొత్త మార్పులు తీసుకొస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం సత్వరమే, అత్యంత సులువుగా అందాల్సిన అవసరం ఉంది. అందుకే జగనన్న ఈ రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. మెరుగైన వైద్యం అందాలంటే, ముందుగా అందుకు తగిన మౌలిక వసతులను మనం క్రియేట్ చేయాలి. మౌలికవసతులను క్రియేట్ చేయడానికి మొత్తం రూ.16,000కోట్లను ఈ రోజు జగనన్న ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. నాడు–నేడు పేరుతో వైద్య, ఆరోగ్య రంగం చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ రోజు సభలో సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నల గురించి మనం మాట్లాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది.

నాడు–నేడులో ముందుగా ఈ కార్యక్రమాల వివరాల్లోకి వెళదాం. ప్రతి సచివాలయం పరిధిలో ఒక ప్రభుత్వ ఆసుపత్రి కచ్చితంగా ఉండాలని దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆలోచించిన ముఖ్యమంత్రి మన జగన్మోహన్ రెడ్డిగారు మాత్రమే. ప్రతి సచివాలయానికి ఒక వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తీసుకొచ్చాము. రాష్ట్ర వ్యాప్తంగా 10,032 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నాము. అందుకోసం రూ.1692కోట్లు ఖర్చు చేస్తున్నాము. అర్బన్ హెల్త్ క్లినిక్‌లను మన ప్రభుత్వం ఒక క్రమ పద్ధతిన బలోపేతం చేస్తోంది. 184పాత యుపిహెచ్‌సీలను ఆధునీకరిస్తున్నాము. అందుకోసం రూ.18.4కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఇవి కాక రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 344యుపిహెచ్‌లను ఏకంగా రూ.380కోట్లతో నిర్మిస్తున్నాము. వీటికి సంబంధించి మొత్తం రూ.399కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఏడాది చివరికల్లా ఈ భవనాలన్నీ అందుబాటులోకి రానున్నాయి.

పిహెచ్‌సీలు. వీటిని కూడా ఒక క్రమ పద్ధతిలో బలోపేతం చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా జీవం కోల్పోయిన 977పిహెచ్‌సీలను రూ.407.6కోట్లతో ఆధునీకరిస్తున్నాము. ఇవి కాక రాష్ట్ర వ్యాప్తంగా 148పిహెచ్‌సీలను రూ.253.95కోట్లతో నిర్మిస్తున్నాము. ఇవే కాకుండా దాదాపు 176పిహెచ్‌సీలకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ కూడా తీసుకున్నాము. మొత్తం కలిపి రూ.670కోట్లు జగనన్న ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

అధ్యక్షా, ఇప్పటివరకూ ప్రాథమిక వైద్య విభాగంలో మన ప్రభుత్వం తీసుకొచ్చిన భారీ మార్పుల గురించి మాత్రమే మాట్లాడుకున్నాము. సెకండరీ హెల్త్ కేర్‌లో కూడా చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. ఈ పరిధిలో ఉన్న హాస్పిటల్స్ అన్నింటినీ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిగారు సమూలంగా మార్చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 121 సిహెచ్‌సీలను ఆధునీకరించేందుకు రూ.528కోట్లను ఖర్చు చేస్తున్నాము. అలాగే 42 ఏరియా హాస్పిటల్స్‌ను ఆధునీకరించేందుకు రూ.682కోట్లు ఖర్చు చేస్తున్నాము. మరో రెండు ఎంసీహెచ్, సీడీహెచ్‌ల ఆధునీకరణ కోసం రూ.13కోట్లు ఖర్చు చేస్తున్నాము. మొత్తం కలిపి రూ.1223కోట్లు ఖర్చు చేస్తున్నాము.

అధ్యక్షా, ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలనే ఒక గొప్ప ఆలోచనకు ముఖ్యమంత్రిగారు నడుం బిగించారు. దీంట్లో భాగంగా, ఇప్పటికే ముఖ్యమంత్రివర్యులు జగనన్న 16మెడికల్ కాలేజీలకు సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చారు. ఇటీవల మన్యం జిల్లా పార్వతీపురంలో అడిషనల్‌గా ఒక మెడికల్ కాలేజీ తీసుకురావాలనే ఆలోచన చేసి వాటికి కూడా ఆదేశాలు ఇచ్చారు. మొత్తం 17 మెడికల్ కాలేజీలు ఈ రాష్ట్రంలో రాబోతున్నాయి.

ఈ మెడికల్ కాలేజీలకు సంబంధించి ఇప్పటివరకూ రూ.7,880కోట్లు ఖర్చు చేస్తున్నాము. చంద్రబాబునాయుడిగారి హయాంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా తెద్దామనే ప్రయత్నం గాని, ఆలోచన గానీ చేయలేదు. అప్పట్లో 2014 నుంచి 2019వరకు వాళ్ల ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారికి బీజేపీతో పొత్తు ఉండేది. అప్పుడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. గత ప్రభుత్వంలో బీజేపీ శాసనసభ్యులే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు కూడా కనీసం ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ తెద్దామనే ఆలోచన కూడా చేయలేని పరిస్థితిలో ఆ రోజు రాష్ట్రాన్ని నడిపారు. ఎంత దౌర్భాగ్యం? ఈ రోజు రాష్ట్ర ప్రజలందరికీ కూడా జగనన్న ఎంత అదృష్టాన్ని కలిగించారో ఈ మెడికల్ కాలేజీల వల్ల తెలుస్తోంది.

ప్రస్తుతం 11ప్రభుత్వ మెడికల్ కాలేజీలున్నాయి. వాటి అనుబంధ హాస్పిటల్స్ అభివృద్ధి కొరకు రూ.3,820కోట్లు ఖర్చు చేస్తున్నాము.

అంతేకాదు, ఐదు చోట్ల ట్రైబల్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్స్, పలాసలో ఒక కిడ్నీ రీసెర్చ్ సెంటర్ మరియు డయాలసిస్ యూనిట్, కడపలో క్యాన్సర్, మెంటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం కోసం మొత్తం రూ.568కోట్లు ఖర్చు చేస్తున్నాము. నాడు–నేడు కింద మన జగనన్న ప్రభుత్వం మొత్తం రూ.16,252కోట్లు ఖర్చు చేస్తోందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ఇలా మనం చేస్తుంటే, టీడీపీ హయాంలో గత ఐదు సంవత్సరాల పాలనలో కేవలం ఐదు కొత్త పిహెచ్‌సీలను, 37 యుపిహెచ్‌సీలను మాత్రమే మంజూరు చేసింది. మనం ఏకంగా 201కొత్త

యుపిహెచ్‌సీలను, 176కొత్త పిహెచ్‌సీలను ఈ మూడు సంవత్సరాలలోనే మంజూరు చేసి నిర్మాణాలు కూడా పూర్తి చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాము.

(అచ్చెన్నాయుడు గంటా ఇరవై నిమిషాల నుంచి క్వశ్చన్ అవరే జరుగుతోంది సార్ అని గౌరవ సభాపతితో అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అందరు సభ్యులూ చాలా విపులంగా మాట్లాడుతున్నారు. ఇంకా ప్రభుత్వ బిజినెస్ కూడా ఉంది.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు కలిపి రూ.31.7వేల కోట్లు మాత్రమే వైద్య, ఆరోగ్య రంగానికి నిధులు కేటాయించింది. అంటే, సంవత్సరానికి రూ.6,000కోట్ల చొప్పున గత ప్రభుత్వం కేటాయిస్తే, మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఈ మూడు సంవత్సరాల కాలంలో ఏకంగా రూ.52,000కోట్ల బడ్జెట్‌ను కేటాయించాము. అంటే ఏడాదికి రూ.13,000కోట్లు కేటాయించింది.

ఉ.10.20

మన ప్రభుత్వం వచ్చాక ఆరోగ్య ఆసరా అందజేస్తున్నాము. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వాళ్ళకి పెన్షన్లు అందజేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ ఐదేళ్ళ పాలనలో ప్రాథమిక వైద్య విభాగంలో కేవలం 1196 మంది మెడికల్ ఆఫీసర్లని, 331 మంది స్టాఫ్ నర్సులు, 44 మంది ఫార్మసిస్టులు, 122 మంది లాబ్ టెక్నీషియన్‌ల నియామకాలు చేపట్టారు. మన జగనన్న ప్రభుత్వంలో 40,676 మందిని రిక్రూట్ చేశామని సభ దృష్టికి తీసుకువస్తున్నాము. మెడికల్ ఆఫీసర్లు, స్పెషాలిటీ డాక్టర్లు మొదలైన వారంతా ఉన్నారంటే మన ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి, నిబద్ధత ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ పనితీరుని, మన ప్రభుత్వ పనితీరుతో పోల్చుకుంటే, వాళ్ళు కనీసం మన దరిదాపుల్లో కూడా ఉండరు. అలా కంపారిజన్ కూడా అవసరం లేనటువంటి పరిస్థితి. ఆరోగ్యశ్రీలో కూడా మనం చాలా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాము.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అమ్మా.. క్వశ్చన్ అవర్ టైం అయిపోతోంది, మీరు ముగించాలి.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): రెండు నిమిషాలు అధ్యక్షా.. ఆరోగ్యశ్రీ అనేది డా. వైఎస్ రాజశేఖరరెడ్డి గారి ఆలోచనల నుంచి పుట్టిందని మనందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆరోగ్యశ్రీని పూర్తిగా నీరుగార్చారు. జీవం కోల్పోయినటువంటి ఈ పథకానికి, ఈ రోజు జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం జీవం నింపి, పేద ప్రజలకు పూర్తి స్థాయిలో అండగా నిలబడుతోంది.

టీడీపీ హయాంలో 1059 రోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ క్రింద చికిత్స అందిస్తే, ఈ సంఖ్యను జగనన్న ప్రభుత్వం 2,446 వరకు పెంచింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (బెల్) మొత్తం మీ డిపార్ట్‌మెంట్ ప్రశ్నే క్వశ్చన్ అవర్ టైం అంతా తినేసిందమ్మా.. ప్లీజ్...

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): రెండు నిమిషాల్లో ముగిస్తాను అధ్యక్షా. ఇప్పుడు జగనన్న ప్రభుత్వం మూడు వేలకు పైగా ప్రొసీజర్స్ పెంచుతుంది. ఇలా అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాము. ఆరోగ్య ఆసరాలో అయితే దాదాపు ప్రతి రోగికి గరిష్టంగా రూ.2,225/- నుంచి రూ.5,000/- వరకూ మనం చెల్లిస్తున్నాము. అలాగే ప్రతి రోగికి గరిష్టంగా రూ.3,000/- నుంచి రూ.10,000/- వరకూ ఆరోగ్య ఆసరా పెన్షన్లను కూడా అందిస్తున్నాము. 104, 108 వాహనాల కొరత లేకుండా, వాటి సంఖ్యను 656కు మనం పెంచాము, మరో 432 వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాము. అతి తొందరలో ఫ్యామిలీ ఫిజీషియన్ అనే గొప్ప కాన్సెప్ట్‌ని ముఖ్యమంత్రిగారు లాంచ్ చెయ్యబోతున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (బెల్) అమ్మా... ప్లీజ్... ముగించండి...

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా... ఒక్క మాట...తెలుగుదేశం పార్టీ వాళ్ళు ఇప్పుడు ఇన్ని మాటలు మాట్లాడుతున్నారు, చంద్రబాబునాయుడు గారికి వాళ్ళ హయాంలో పేదలకు ఉచితంగా వైద్యం అందిద్దామనే మానవత్వం కూడా లేదు. జబ్బు పడిన పేద రోగికి ఆర్థిక సహాయం చేసి ఆదుకుందామన్న కనీస ఆలోచన కూడా లేదు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఒక పరిష్కారం చూపిద్దామన్న దయ కూడా వాళ్ళకు లేదు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ చాలా భరోసాతో బ్రతుకుతున్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి మార్పును, ప్రతి ఇనీషియేటివ్‌ను జగనన్న చాలా ముందు చూపుతో చేస్తున్నారు అధ్యక్షా.. . థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): జగన్మోహన్ రావు గారు...

(సార్... ఇంతసేపు మాకు ఈ నస ఏంటి సార్ అని శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సమాధానం ఇవ్వకపోతే ప్రభుత్వం నుంచి నాకు సమాధానం రాలేదంటారు, ఇస్తే మీరు విసుగు చెందితే ఎలాగ చెప్పండి... నో.. 10.30కి క్వశ్చన్ అవర్ క్లోజ్డ్.

డా. మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO)(నందిగామ): అధ్యక్షా నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ప్రధానంగా ఆరోగ్య రంగంలో సంస్కరణలు ఏ విధంగా జరుగుతున్నాయనే దానికి ఉదాహరణ ఈ ప్రభుత్వం కేటాయించినటువంటి బడ్జెట్. ఆరోగ్య శాఖకు రూ.8,000కోట్ల పైచిలుకు నుంచి ఇప్పుడు మనం కేటాయిస్తున్న డబ్బు రూ.15,000కోట్ల రూపాయలు. మన ముఖ్యమంత్రిగారు ఏ విధమైన అభివృద్ధిని చూడాలనుకుంటున్నారు, ఆర్థిక సంస్కరణలను ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్ళాలనుకుంటున్నారు అనేది ఈ బడ్జెట్‌ను చూస్తూనే ఎవరికైనా అర్థం అవుతుంది. ఆరోగ్యశ్రీకి సంబంధించి నేనొక మాట చెప్పదలచుకున్నాను. ఈ మధ్యకాలంలో మా మిత్రులంతా కలిసినప్పుడు, యూకే నుంచి వచ్చిన నా క్లాస్‌మేట్ చెప్పినదేమిటంటే, మాటలు రాని, వినలేని పేద పిల్లలకు బైకాక్యులర్ ఇంప్లాంట్ ఆరోగ్యశ్రీ ద్వారా చేస్తుంటే మాకు చాలా సంతృప్తిగా ఉందని విశాఖపట్టణంకి చెందిన ఇఎన్‌టి స్పెషలిస్టు మా ఫ్రెండ్‌కి ఫోన్ చేసి చెప్పిన సందర్భం. అంటే ఆరోగ్యశ్రీ ఎంత బాగా పనిచేస్తోందో చూడండి. దీనిలో తీసుకోవలసింది ఏమిటంటే ఆరోగ్యశ్రీలో చేసేవన్నీ కూడా పేద ప్రజలకు కాబట్టి, దీన్ని సేవా దృక్పథంతో డాక్టర్లు చేసిన రోజున వాళ్ళకు కచ్చితంగా వృత్తిపరంగా చాలా సంతృప్తిగా ఉంటుంది, అదే విధంగా ఈ కార్యక్రమం ముందుకు కూడా వెళుతుంది.

(సార్... క్వశ్చన్స్‌పై మాట్లాడే అవకాశం ఇవ్వండి సార్ అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): 10.30 అయిపోయింది, The Question hour is closed.

(సార్.. ఇంకా చాలా ప్రశ్నలు ఉన్నాయి, అప్పుడే క్వశ్చన్ అవర్ ముగించడమేమిటి సార్... లేపాక్షి నాలెడ్జి పార్క్, డప్పు కళాకారులు, చర్మ కళాకారులకు పెన్షన్లు కూడా ఉన్నాయి సార్. మా బాబురావు గారి క్వశ్చన్ కూడా ఉంది, అవకాశం ఇవ్వండి సార్.. ఆయన బ్రహ్మాండంగా మాట్లాడతాడు అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అన్నారు)

డా. మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO): అదే విధంగా విదేశీ విద్యా దీవెనలో ఉన్న ఒకే ఒక్క గ్రాడ్యుయేషన్ కోర్సు ఎంబిబియస్. ఈ ఎంబిబియస్ విదేశాల్లో చేయాలంటే, ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించినటువంటి విదేశీ విద్యా దీవెనలో టాప్ రెండు వందల యూనివర్సిటీల్లో QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ ప్రకారం మొదటి వంద యూనివర్సిటీల్లో వచ్చినటువంటి వారికి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉంటుంది. అలాగే మిగిలిన 100 యూనివర్సిటీల్లో 50% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉంటుంది. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖా మంత్రి గారికి, అలాగే అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు, వారికి నేను చెప్పదలచుకున్నదేమిటంటే, ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి మోకాళ్ళ మార్పిడి ఆరోగ్యశ్రీ క్రింద ఏ ఆసుపత్రులలోనూ జరగడం లేదు. కాబట్టి

ఈ ప్రక్రియను కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి, ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ చికిత్స చేస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. థాంక్యూ అధ్యక్షా.

(సార్... ఏంటి సార్ ఇది.. 4 రోజులలో 4 క్వశ్చన్స్ కూడా అవ్వలేదు. లేపాక్షి నాలెడ్జ్ పార్క్, డప్పు కళాకారులు, చర్మ కళాకారులకు పెన్షన్స్ మీద ప్రశ్నలు ఉన్నాయి సార్.. అవకాశం ఇవ్వండి... సభ సరిగ్గా జరపకపోతే ఎలా సార్ అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్లీజ్... ఒక పక్క వాళ్లూ.. ఒక పక్క మీరు ఎట్లా ఇది? How can I deal it? మీరు ఒక్కొక్క ప్రశ్న అరగంట సేపు లాగుతున్నారు... Question hour is upto 10.30.

(మేము లాగలేదు సార్... మేము సైలెంట్‌గా కూర్చున్నా కూడా ఏంటి సార్ ఇది? అన్నిటికీ మమ్మల్నే అంటే ఎలా సార్ అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్, శ్రీ నిమ్మల రామానాయుడు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కేశవ్... రామానాయుడు.. మీరు కూర్చోండి. జనరల్‌గా క్వశ్చన్ అవర్ 9.00 నుంచి 10.30 వరకు. మీరు కూర్చోమంటే కూర్చోరు... వాళ్ళు కూర్చోమంటే కూర్చోరు. నా పరిస్థితి ఏంటి? నేను స్ట్రిక్ట్‌గా 10.30కి క్లోజ్ చేస్తాను. రైట్.. రైట్.. మీరు కూర్చోండి.

ఉ.10.30

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, సభ్యులు చెప్పినట్టుగా జగనన్న ప్రభుత్వంలో చాలా హై ఎండ్ ప్రొసీజర్స్‌ని కూడా ఆరోగ్యశ్రీలో కవర్ చేస్తున్నాం.

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

గతంలో ఎవ్వరూ, ఎప్పుడు ఆలోచన చెయ్యని విధంగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు అడుగులు వేస్తున్నారు. ఏదైతే సభ్యులు అడిగారో అవి కూడా మోకాలికి సంబంధించి అడిగారు. అది కూడా కచ్చితంగా యాడ్ చేసుకుంటాం.

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): జనరల్‌గా ఒక పార్టీ నుంచి మీరు క్వశ్చన్స్ వేసినప్పుడు అందరూ మాట్లాడాలి నేను సిగ్నెటరీని అంటారు.

(సిగ్నేటరీస్‌ని కంట్రోల్ చెయ్యాలి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

ఆ కంట్రోలింగే 10.30కు క్లోజ్ చేస్తున్నాను. మీరు క్వశ్చన్‌ను క్వశ్చన్‌లాగా పోస్ట్ చేస్తే.....

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మీరు ప్రశ్నించండి. ఉపన్యాసాలు మీరు ఇచ్చినా, వాళ్లు ఇచ్చినా టైమ్ కిల్ అయిపోతుంది.

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

దీనిమీద చర్చ వద్దు. రామానాయుడు గారు మీరందరూ సీనియర్ సభ్యులు.

(ప్రతిపక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

వాయిదా తీర్మానం

సామాజిక పరిశీలనలు – ఉచిత ఇళ్ల నిర్మాణం మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి అవకాశాల గురించి శ్రీ అనగాని సత్యప్రసాద్ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

MR.SPEAKER: All the remaining questions and Short Notice question are deemed to have been answered.

WAGE ARREARS UNDER NREGS WORKS

L.A.Q No.1693(33)

Notice given by

Sri Anagani Satya Prasad, Dr. Nimmala Rama Naidu, Sri Nimmakayala China Rajappa, Sri Atchannaidu Kinjarapu, M.L.A’s.

Will the Deputy Chief Minister (Panchayat Raj and Rural Development) be pleased to state:

a. Whether it is a fact that wage arrears to the workers are pending for the works taken up under NREG Scheme during the financial year, 2022-23 in the state;
b. Is so, the details of the wage arrears; and
c. The time by which the arrears will be paid?

DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT) (SRI BUDI MATYALA NAIDU):

ANSWER

a. No Sir, Wage Fund Transfer Orders (FTOs) uploaded upto 31st August, 2022 are processed and cleared.
b. Does not arise.
c. Does not arise.

DISTRIBUTION OF LAND PATTAS

L.A.Q No.1730(34)

Notice given by

Sri Kurasala Kannababu, Sri Kambala Jogulu, Sri Rami Reddy Pratap Kumar Reddy, Sri Kaile Anil Kumar, Sri Grandhi Srinivas, Sri Aranii Srenevasulu, M.L.A's.

Will the Minister (Revenue) be pleased to state:

a. Whether the Government have distributed any land pattas to the eligible poor people during 2014-2019;
b. If so, the details thereof; and
c. The details of number of House Pattas distributed to the eligible poor from June, 2019 to till date?

MINISTER FOR REVENUE, REGISTRATION AND STAMPS (SRI DHARMANA PRASADA RAO):

ANSWER

a. Yes
b. Total of 4,63,697 Pattas (Abstract enclosed)
c. Total of 30,28,647 Pattas (Abstract enclosed)



Annexure to U.O.Note No.REV01-LANA0MISC/552 /2022-Lands.I,Dt.16-09-2022

Status of Distribution of House Site Pattas

Distribution of House Site Pattas from June 2014 to 18.02.2019

Sl.No.	Name of the District	Total House sited Distributed
1	2	3
1	Visakhapatnam	89829
2	Prakasam	61735
3	Chittoor	52295
4	SPSR Nellore	48914
5	Ananthapuramu	43368
6	Krishna	42606
7	East Godavari	30090
8	Y.S.R Dist.Kadapa	24928
9	Vizianagaram	21136
10	Kurnool	18902
11	Srikakulam	14671
12	Guntur	9017
13	West Godavari	6206
Total		**463697**



Annexure-II to U.O.Note No.REV01-LANA0MISC/552/2022-Lands.I,Dt.16-09-2022

Status of Distribution of House sites as on 12.09.2022

Sl. No	District	Total under different categories
1	Alluri Sitharama Raju	45186
2	Anakapalli	52782
3	Anantapur	139977
4	Annamayya	97304
5	Bapatla	65896
6	Chittoor	98214
7	East Godavari	158101
8	Eluru	137157
9	Guntur	168188
10	Kakinada	174723
11	Konaseema	84143
12	Krishna	123884
13	Kurnool	120621
14	Nandyal	92792
35	NTR	182300
16	Palnadu	120397
17	Parvatipuram Manyam	41525
18	Prakasam	125614
19	SPSR Nellore	149990
20	Sri Sathya Sai	99624
21	Srikakulam	95602
22	Tirupati	137167
23	Vishakapatnam	219996
24	Vizianagaram	82851
25	West Godavari	113364
26	Y.S.R	101243
	Grand Total	**3028647**

WAGE ARREARS UNDER NREGS WORKS

L.A.Q No.1693(35)

Notice given by

Sri Payyavula Keshav, Sri Anagani Satya Prasad, Sri Atchannaidu Kinjarapu, Sri Nimmala Rama Naidu, M.L.A's.

Will the Minister for Industries and Commerce be pleased to state:

a. The details of land acquired from the farmers for setting up of Lepakshi Knowledge Park in Ananthapuramu District;
b. Whether there is any proposal with the Government to return the land to the farmers as the project has not been commenced even after a decade; and
c. The steps to be taken by the Government to assist those farmers?

MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY (SRI AMARNATH GUDIVADA):

ANSWER

a. As per the orders of the Government, APIIC has acquired land to an extent of 8844.01 acres (3032.83 acres of Government land and 5811.18 acres of DKT land) and allotted the same to M/s. Lepakshi Knowledge Hub private Ltd.
b. Government vide G.O.Ms.No.44, dt.13.02.2014 have cancelled the allotment made to M/s. Lepakshi Knowledge Hub Private Limited, due to non-implementation of the project and violation of allotment conditions. The Project Proponent has challenged the said G.O., before the Hon'ble High Court of A.P. in WP No.5028/2014. Besides, the said lands are under ED attachment. Hence no decision is possible on lands, at this stage.

RESERVATION TO WOMEN IN NOMINATED POSTS

L.A.Q No.1743(36)

Notice given by

Smt. Pamula Pushpa Sreevani, Smt. Viswasarayi Kalavathi, Dr. Vundavalli Sridevi, Smt. Reddy Shanti, Smt. Kottagulli Bhagya Lakshmi, Smt. Kangati Sreedevi, M.L.A's.

Will the Minister for Agriculture be pleased to state:

a. Whether the Government provided 50 percent reservations to the women in nominated posts;
b. The particulars of such reservations in Nominated posts during the period of 2014-2019; and
c. The measures taken by the Government for the advancement of women?

MINISTER FOR AGRICULTURE AND COOPERATION, MARKETING, FOOD PROCESSING (SRI KAKANI GOVARDHAN REDDY):

ANSWER

a. Yes, Sir.
b. No such reservations in nominated posts during the period of 2014-2019. In the present Government, the following Acts have been passed:

Act No.26 of 2019: 50 percent Reservation to Women in Nominated works (Contracts and Service Contracts).

Act No.27 of 2019: 50 percent Reservation to Women in Nominated posts.

c. The Government has taken multiple legal and socio-economic measures for advancement of women. Some key programmes which are being implemented are 1) Jagananna Amma Vodi 2) YSR Aasara Scheme 3) YSR Cheyutha Scheme 4) YSR Kapu Nestham 5) Jagananna Vidya Deevena 6) YSR Pension Kanuka 7) YSR Sunna Vaddi Scheme etc.,

CONSTRUCTION OF HOUSES ON FREE OF COST

L.A.Q No.1648(37)

Notice given by

Sri Anagani Satya Prasad, Sri Yeluri Sambasiva Rao, Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Sri Ashok Bendalam, M.L.A's.

Will the Minister for Housing be pleased to state:

a. Whether it is a fact that Government has decided to take back the house sites if construction of Houses was not done;
b. Explanation are being called for from the beneficiaries for not constructing Houses and why those House sites cannot be taken back, within 5 days;
c. Whether it is also a fact Government would allot House site with a House free of cost; and
d. If so, the number of beneficiaries who have been allotted constructed Houses?

MINISTER FOR HOUSING (SRI JOGI RAMESH):

ANSWER

a. No Sir.
b. Government has not issued any such instructions.
c. Yes Sir.

Government have allotted 30.7 Lakh house sites free of cost. 21.3 lakh Houses have been sanctioned so far with a total project cost of Rs.38340 crores. Government is giving Rs.1.8 lakhs as subsidy for each house. In addition, 20 MTs of sand is being provided free of cost each beneficiary. Construction materials like cement, steel, etc are being provided at lower than market price. Additional Rs.35,000 loan is being provided to each beneficiary at 3 percent rate of interest.

d. 21.3 lakh houses have been sanctioned so far. Out of which, 5.83 lakh houses are either completed or nearing completion. Another 7.83 lakh houses are under construction at brisk pace (Excluding 2.62 lakh houses of APTIDCO).

INVESTMENTS IN THE STATE

L.A.Q No.1704(38)

Notice given by

Sri Maddisetty Venugopal, Sri Kothari Abbaya Chowdary, Sri Vasantha Venkata Krishna Prasad, Sri G. Srinivas Naidu, Smt. Kottagulli Bhagya Lakshmi, M.L.A's.

Will the Minister for Industries and Commerce be pleased to state:

a. The amount of investments transformed into reality from 2020 January to 2022 June;
b. The number of units have invested in these 2 ½ years;
c. The amount of investments in discussion stage;
d. The number of people getting employment through these units; and
e. The details thereof?

MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT & COMMERCE; INFORMATION TECHNOLOGY (SRI AMARNATH GUDIVADA):

ANSWER

a. Rs.27,840 Crore of investments have been transformed into reality from 2020 January to 2022 June, by establishment of Large and Mega and MSME units.
b. 99 Large and Mega and 35,181 MSME units have invested in the State since June 2019 and 72 Large Industries including 4 Public Sector units are under implementation.
c. Rs.91,129.24 Crore worth of investments are in discussion stage.
d. 2,73,915 people have been provided with employment by the grounded units and further an employment of 2,04,022 would be created by the units under implementation.
Statement placed on the table of House.

Statements Placed on the table of the House,

Vide Answer to clause (e) of LAQ NO.1704(s)

MSMEs Established from Jan 2020 to June 2022		
No.	**Investment in Rs. Crore**	**Employment**
24616	**6386.12**	**1,44,424**

Large and Mega Units Grounded from January 2020 to June 2022

S. No	District	Project Name	Line of Activity	Committed Investment (Rs in Cr)	Committed Emp	Month	Year
1	Tirupati	Hero MotoCorp Ltd.	Two Wheelers Manufacturing	1,600.00	2,500	March	2020
2	East Godavari	Grasim Industries Ltd.	Inorganic Chemicals	2,700.00	2,450	December	2021
3	Krishna	Mulupuri Aqua Processors	Processed and Preserved Crustacea Fish	54.00	558	January	2021
4	Srikakulam	Dr. Reddys Laboratories Ltd. FTO-11	Active Pharmaceutical Ingredients and Intermediates	250.00	230	September	2020
5	Anakapalli	Imerys Aluminates	Calcium Aluminate Binder	350.00	110	June	2021
6	Anakapalli	Sanvira Chemicals and Engineering Pvt ltd.	Quick Lime	17.00	25	March	2021
7	Anakapalli	Sunray Metallurgical Industries Pvt. Ltd	Basic Metals & Alloy Industries	25.64	56	March	2020
8	Anakapalli	Sneha Pharma Chem Private Ltd.	Bulk Drugs & intermediates	18.00	100	November	2021
9	Anakapalli	Avanti Feeds Ltd.	Shrimp Seed	28.00	100	December	2020
10	Vizianagaram	Carbon Resources Private Ltd.	Calcised Petroleum Coke, Carbon Paste, Captive Power	50.00	40	November	2021
11	Tirupati	International Flavours & Fragrances India	Flavours & Fragrances	525.00	450	June	2020
12	Krishna	Mohan Spintex India Limited (unit 4)	Integrated textile unit	751.00	3,575	March	2020
13	Prakasam	Midwest Granite Private Limited	Quartz slabs & Sintered stone slabs	47.00	40	November	2021
14	Tirupati	panasonic Life Solutions India pvt .ltd	Wiring devices,Electricalwires,Switcgears etc.	319.30	993	April	2022
15	Kakinada	Sri Lalitha Enterprises Industries Pvt Ltd	Flour Milling	71.00	175	June	2020
16	Palnadu	Vineeth Life Sciences (P) Ltd.	Bulk Drugs	18.55	38	July	2020

17	Srikakulam	Rajyog Granite International Private Ltd.	Granite	27.00	50	September	2020
18	Tirupati	Sieyuan Electric (India)Private Limited	Switch Gears manufacturing	65.00	42	December	2021
19	Tirupati	Brakes India Private Limited	Auto components	62.93	150	February	2020
20	Anakapalli	Chettinad Cement Corporation Pvt. Ltd. - Vizag Grinding Unit	Manufacturing of Cement	150.00	210	September	2021
21	Tirupati	Hamilton Housewares Pvt Ltd	Kitchenware, Cookware and Houseware	42.25	450	June	2021
22	Tirupati	Oswin Wood Panels Private Limited	Particle Board	50.00	240	August	2020
23	Tirupati	THK India Pvt. Ltd.	MFG Linear Motion guides	502.00	400	May	2021
24	Tirupati	Sundram Fasteners Limited	Auto Components	149.00	450	January	2020
25	Tirupati	A G Industries Private Ltd	Plastic parts	83.97	350	June	2020
26	Visakhapatnam	Divis Laboratories Ltd., DCV Unit SEZ,	Bulk Drugs	450.00	700	June	2020
27	Visakhapatnam	Divis Laboratories Ltd., EOU- Unit,	Bulk Drugs	500.00	750	June	2020
28	Anakapalli	Sai Marine Exports (P) Ltd.,	Shrimp Processing, Packing, Storage and Exports	54.18	75	September	2020
29	Anakapalli	Solara Active Pharma Sciences Ltd.,	Manufacturing of Active Pharma Ingreedent	346.45	380	June	2020
30	Palnadu	Vasantha Industries	Solar Power	30.00	40	August	2020
31	Guntur	Kallam Textile Limited	Solar Power	14.00	25	December	2020
32	Tirupati	NGC Transmission Chennai Pvt Ltd	Gear Boxes and Accessories	156.40	116	January	2022
33	Tirupati	Dixon Technologies (INDIA) Ltd	Washing Machines	65.94	169	September	2021
34	Chittoor	Vishwaa Apparels	Ready Made Garments	20.10	2,000	March	2020
రోజు కూడా సభ జరగకుండా చేయాలని చేస్తున్న కుయుక్తులు ఇవన్నీ. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు గురించి చెప్పాలంటే.. ఒక గ్రామాన్ని తీసుకుంటే, గతంలో ఆ గ్రామంలో అరకొరగా లోన్లు వచ్చేవి. లబ్ధిదారుడికి ఆ ఒక్క లోను ఇచ్చి, మేము లోను ఇచ్చేసామని చెప్పి చంకలు గుద్దుకునే పరిస్థితి. ఈ రోజున సంక్షేమం అనేది, అభివృద్ధి అనేది ప్రతి గడపకీ అమ్మ ఒడి ద్వారా, చేయూత ద్వారా, ఆసరా ద్వారా, పెన్షన్స్ ద్వారా, జగనన్న విద్యా దీవెన ద్వారా, జగనన్న విద్యా కానుక ద్వారా, రైతు భరోసా ద్వారా ఇలా 30 రకాల పథకాల ద్వారా ప్రతీ గడపకు చేరుకోవడం వీళ్ళు తట్టుకోలేకపోతున్నారు. ఎక్కడ మనం ఈ విషయాలన్నీ చెప్తామో.. సభ ద్వారా ఇవన్నీ ప్రజలందరికీ చేరతాయో అని అడ్డుకునే కార్యక్రమంలో భాగంగా, ఈ సంక్షోభంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబునాయుడు గారు చేస్తున్న కుయుక్తులు. సభను, సంప్రదాయాలను తప్పుదోవ పట్టించి, ప్రతిరోజు గలాటా చేస్తూ, మీ మీద పేపర్లు వేస్తూ, మార్షల్స్‌ని పిడిగుద్దులు గుద్దుతూ వీళ్ళు చేసే దురాగతాలకి మరలా వీళ్ళు ఎన్ని కుయుక్తులు చేసినా, ఎన్ని కుట్రలు పన్నినా, ఎంతమందితో పొత్తులు పెట్టుకుని పోర్లాడాలని చూసినా, వీళ్ళకు చెపుతున్నాను, 20, 25 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉంటారు. నమస్కారం అధ్యక్షా.

మ.12.40

MR.SPEAKER: Minister for Municipal Administration.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AADIMULAPU SURESH) (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT) ః అధ్యక్షా, ప్రతిపక్షం సంక్షేమం-సంక్షోభం అని ప్లకార్డులు పట్టుకుని తమ పోడియం చుట్టుముట్టి కొన్ని అంశాలను లేవనెత్తుతూ అన్నా క్యాంటీన్ గురించి మాట్లాడుతూ ఇదే మా సంక్షేమంలో భాగం, ఆ అన్నా క్యాంటీన్‌లను మనం రద్దు చేశాం అనే ఒక స్లోగన్‌ను చెప్పడం జరిగింది. వాళ్ల ముందరే దానిపై వివరణ ఇద్దామని నేను అప్పుడే మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని మిమ్మల్ని అడిగాను. తెలుగుదేశం పార్టీ ఆలోచన విధానం కానివ్వండి, భావజాలం కానివ్వండి 2014-2019 సమయంలో వారు ఏ సంక్షేమం పెట్టినా కేవలం ఎన్నికలలో భాగంగా తను వాడుకునే ఒక అంశం తప్ప, అది నిజంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి, దళిత వర్గాల వారికి లేకపోతే సమాజంలోని యువతకు, మహిళలకు, విద్యార్థులకు ఎవరికైనా మేలు చేసే విధంగా ఏ కార్యక్రమం కూడా వారు చెయ్యలేదు. ఈ అన్నా క్యాంటీన్‌లను వాళ్లు ప్రారంభించింది ఎప్పుడు? ఎన్నికలకు ఆరు నెలలు ముందు అంటే 2018 జూలైలో అన్నా క్యాంటీన్లు అని మొదలు పెట్టి పూర్తిగా అవినీతిమయమైన పరిస్థితి. అన్నా క్యాంటీన్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.40లక్షలు ఖర్చు పెట్టి భోజనం కూడా వాళ్లు ఊరికే ఇచ్చింది కాదు. ప్రతీ భోజనంపై

సబ్సిడీ కింద రూ.75లు ప్రభుత్వం ఇస్తే రూ.15లకు వాళ్లు ఇచ్చిన వ్యవహారం. ఏడు నెలల కాలంలో రూ.90కోట్లు చేస్తే మన ప్రభుత్వం వచ్చాక జూలై వరకు కొనసాగడం జరిగింది. అన్నీ బకాయిలు పెట్టిన పరిస్థితి. ఈ అన్నా క్యాంటీన్లకు సంబంధించిన సబ్సిడీ ఆహారాన్ని హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఇచ్చింది. బకాయిలు రూ.90కోట్లు పెడితే సుమారు రూ.70కోట్లు మన ప్రభుత్వం వచ్చాక ఇచ్చాం. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎవరికి ఇచ్చారు? మళ్లీ వాళ్లకే. ఎవరైతే రాజధాని నిర్మాణంలో ఇబ్బడిముబ్బడిగా డబ్బులు దోచుకున్నారో వాళ్లకే మళ్లీ అంటగట్టి ఫేజ్-1, ఫేజ్-2 అని 200 క్యాంటీన్లు వాళ్లకే అప్పజెప్పి ఆ డబ్బులు పెండింగ్‌లో పెట్టారు. అన్నా క్యాంటీన్లు కేవలం పేద ప్రజలకు అన్నం పెట్టాలని పెట్టారు కానీ ఈ అన్నా క్యాంటీన్లు అన్నం పెట్టలేని క్యాంటీన్లు. ఈ అన్నా క్యాంటీన్ల రన్నింగ్ కూడా కేవలం ఎన్నికల కోసం. ఇది ఒక్కటే కాదు. వాళ్లు మహిళలకు చెప్పిన రుణమాఫీ కానివ్వండి, పసుపు-కుంకుమ కార్యక్రమం కానివ్వండి. ఎన్నికలు వస్తాయనగా ఒక నెల, రెండు నెలల ముందర వాళ్లు ఈ కార్యక్రమం ఆరంభించారు. పింఛను ఎప్పుడు పెంచారు? గౌరవ ముఖ్యమంత్రివర్యులు జన హృదయ నేత జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్రలో రూ.2000లకు పెంచుతామని అన్నప్పుడు అప్పుడు వాళ్లకు గుర్తుకు వచ్చింది. వాళ్లకు సంక్షేమం మీద మాట్లాడే అర్హత లేదు. వాళ్లు ఏ కార్యక్రమం అయినా చేశారంటే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేశారు. మన ప్రభుత్వం వరుసగా నాలుగు సంవత్సరాల నుంచి సంక్షేమ కార్యక్రమాలు చేస్తోంది. ఉదాహరణకు చేయూత, బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు 40 సంవత్సరాలు పైబడిన మహిళల భవిష్యత్తు గురించి ఎవరు పట్టించుకున్నారు? అంతటి గొప్ప ఆలోచన జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే కలిగింది.(బెల్)

మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న ఈ సంక్షేమం, అభివృద్ధి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లుగా మనం చేస్తున్న కార్యక్రమం. వాళ్లు ఈరోజు ఈ విధంగా మాట్లాడడం కరెక్టు కాదు. కచ్చితంగా వాళ్ల మీద మీరు కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. వాళ్లు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఒక్కటంటే ఒక్కటి చిత్తశుద్ధితో, విశ్వసనీయతతో ఈ రాష్ట్ర ప్రజలకు మేలు కలిగే విధంగా ఏదైనా ఐదు సంవత్సరాలలో చేశారా అని చెప్పమనండి. ఇది చాలా దుర్మార్గం. వాళ్లు సంక్షేమం గురించి మాట్లాడడం మాత్రం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంటుందని చెప్పి తమ ద్వారా రాష్ట్ర ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధ్యక్షా, దళితుల సంక్షేమం గురించి మాట్లాడాలి అవకాశం ఇవ్వండి అని మేరుగు నాగార్జున గారు అన్నారు)

శ్రీ కోన రఘుపతి (SRI KONA RAGHUPATHI)(బాపట్ల) : ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు సంక్షేమం-సంక్షోభంలో ఉండాలని తెలుగుదేశం పార్టీ కోరిక. ఇప్పటివరకు మనం ఎన్నో ప్రభుత్వాలు

చూశాం. సంక్షేమం అంటే దానికి కొత్త నిర్వచనం ఇచ్చి ప్రతి కుటుంబాన్ని పరికించి, పరిశీలించి చేయూత అందించిన ప్రభుత్వం ఈ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం. ఈ రోజు సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి దాని ప్రకారం ప్రతి ఇంటికి పథకం చేరుతూ ఉంటే వాళ్లు దానిని జీర్ణించుకోలేక ఈ సంక్షేమ పాలన సంక్షోభంలోకి పోవాలని దుర్మార్గంగా ఆలోచిస్తున్న ఆలోచన తెలుగుదేశం పార్టీ వాళ్లది. ఈరోజు గడప, గడపకు మన ప్రభుత్వం అని వెళ్తుంటే ప్రజల నుంచి వచ్చే స్పందన చూస్తే అర్థం అవుతుంది. ఏ రకంగా ప్రతి కుటుంబానికి ఈ ప్రభుత్వం ఒక భరోసా ఇచ్చిందో, జగన్మోహన్ రెడ్డి గారు ఏ రకంగా వాళ్ల గురించి ఆలోచిస్తున్నారనే విషయాన్ని కనీసం వాళ్లకు తెలిసినంత కూడా, వాళ్లు గ్రహించినంత కూడా ఈ రోజు ప్రతిపక్షసభ్యులు గ్రహించక పోవడం చాలా దుర్మార్గం. కళ్లు ఉండి కూడా కబోదిలాగా ప్రవర్తించడం అంటే ఇదేనేమో. మా బాపట్ల నియోజకవర్గంలో గునుపూడి గ్రామం ఉంది. ఆ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు బాగా ఎక్కువ. ఆ గ్రామంలోకి ఒక రైల్వే క్రాసింగ్ దాటి వెళ్లాలి. ఆ గ్రామంలోని వాళ్లు ఎలా మాట్లాడుకుంటారంటే ఒకడు ఈ మధ్య జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తరువాత రైల్వే గేటు ఎక్కువగా పడుతోందని చెబుతున్నాడు. అంటే ఆ స్థితికి వెళ్లిపోయారు. అంటే కరోనా సమయంలో రైళ్లు తగ్గాయి. ఈ మధ్య మళ్లీ రైళ్లు యథాతథంగా వస్తోంటే ఎక్కువగా గేటు పడుతోందట. దానికి కూడా కారణం జగన్మోహన్ రెడ్డి గారు అని చెప్పుకునే స్థితిలో ఆ పార్టీ ఉంది. ప్రజలచే ఛీత్కరించబడి ఈరోజు వాళ్ల ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఈరోజు సంక్షేమంలో ఒక అద్భుతమైన పరిపాలన. సంక్షేమమే కాదు. ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆర్థిక అంశాల మీద, పరిశ్రమల పరంగా ఏ రకంగా లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతోందో, ఏ రకంగా రైతుకి ఒక రైతుభరోసా ద్వారా ఆర్‌బికేల ద్వారా రైతు సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం కోరుకుంటోందో, ఏ రకంగా మహిళా సాధికారత కోసం ఆసరా నుంచి చేయూత దాకా సహాయం చేస్తున్నామో ప్రతి అంశం మీద ఒక స్పష్టమైన విధానంతో వెళ్లడం ద్వారా మాత్రమే ఈరోజు మనం సాధించిన జీడీపి అని మనం ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ప్రజలను మభ్య పెట్టడం కోసం, ఓట్ల కోసం గతంలో చేసిన ప్రయోగాలన్నీ కూడా ప్రజలు మర్చిపోయారనే ఉద్దేశంతో వాళ్లు ఉన్నట్టుగా కనపడుతోంది. మూడు సంవత్సరాల మూడు నెలల కాలం అయ్యింది కదా మేం చెప్పినవి అన్నీ మర్చిపోయుంటారు అని అనుకుంటున్నారు. ప్రజలు ఏమీ మర్చిపోలేదు. ప్రజలు బాగా గుర్తు పెట్టుకున్నారు. ఏ రకంగా ఆ రోజు రుణమాఫీ చేస్తామని ప్రత్యేకంగా డ్వాక్రా రుణమాఫీ చేస్తామని, అలాగే బంగారం కుదువ పెట్టుకుని తెచ్చుకున్న లోన్‌లను కూడా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంటికే తీసుకువచ్చి ఇస్తామని చెప్పిన వాగ్దానాలను ఏ రకంగా వాళ్లు వమ్ము చేశారో, ఏ రకంగా చివర్లో రెండు నెలల ముందు పసుపు-కుంకుమ అనే పేరుతో రూ.10,000లు ఇచ్చారో ఎన్నికలకు ముందర

ఇవ్వకపోతే ఓట్లు వెయ్యరేమో అన్నట్లుగా ఆ రూ.10,000లు కూడా రూ.3000, రూ.3000, రూ.4000లు స్టిక్కర్లు అంటించి ఇచ్చి విపరీతమైన ప్రచారం చేసుకున్న సంగతి మర్చిపోయారనుకుంటున్నారు. అది ఈ రోజు కూడా జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఆరోజు ఏ రకంగా పెద్దవాళ్లు పింఛను కోసం ఆఫీసుల చుట్టూ తిరిగింది, ఈరోజు ఇంటికి తీసుకువచ్చి తెల్లారేటప్పటికి పింఛను ఇస్తున్న అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే వాళ్లకు ఏమీ కనపడడం లేదు. వాళ్లు సభా సమయాన్ని వృథా చెయ్యాలని, సభ దృష్టిని మరల్చాలని చేసే ప్రయత్నమే తప్ప ఎక్కడ కూడా చిత్తశుద్ధి లేదు. ఇంకొక రెండు రోజులలో చేయూత మూడో విడత కూడా పడుతున్న ఈ శుభ సందర్భంలో వాళ్లు దానిని జీర్ణించుకోలేక వాళ్ల కోరికని ఈ రకంగా సంక్షోభంలోకి వెళ్లిపోవాలని ఏ పథకం అయినా సరే, ఒక పథకం వస్తోందంటే ముందుగా వాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కనీసం ఒక్కసారి అయినా ఆ పథకానికి సమయానికి బటన్ నొక్కకపోతే ఆ సందు మాకు వస్తే దానిని తీసుకుని బయల్దేరాలి అనే కోరికతో ఉన్న పార్టీకి ప్రజా సమస్యలు, ప్రజా సంక్షేమం వాళ్లకు అవసరం లేదు. వాళ్ల పరపతి కోసం, వాళ్ల అవసరం కోసం, వాళ్ల ఉనికి కోసం వాళ్లు చేస్తున్న ప్రయత్నంగా మాత్రమే ప్రజలందరూ గమనించాలని మీ ద్వారా ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాడు–నేడుపై లఘు చర్చ. దీనిమీద సభ్యులు కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. ముఖ్యమంత్రి గారు దీనిమీద మళ్లీ మాట్లాడతారు.

మ.12.50

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY)(నరసరావుపేట)ః ధన్యవాదాలు అధ్యక్ష. నాడు నేడు, విద్య, వైద్యం మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు అందించిన ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం. అదే మన జగనన్న ప్రభుత్వం. అందరికీ నాణ్యమైన విద్య, ఒత్తిడి లేని విద్య, మౌలిక సదుపాయాలు, ఒక మంచి స్కూలు వాతావరణం అందించడమే మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యం వైపు ఈరోజు అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నాం. ఒక వ్యక్తి నిర్మాణానికి, మానవ వికాసానికి, సమాజ పురోగతికి విద్య కీలక సాధనంగా పని చేస్తుంది. ఏ రంగాన్ని అభివృద్ధి చేయాలన్నా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం అత్యంత అవసరం. దాని వలన మానవ వనరుల నాణ్యత పెరుగుతుంది. రాజశేఖర్ రెడ్డి గారు ఒక చిన్న కుటుంబం ఉన్నత స్థానానికి వెళ్లాలంటే ఆ కుటుంబం నుంచి ఒక వ్యక్తి మంచి చదువు చదువుకోవాలి అని ఎప్పుడూ చెబుతుండే వారు. ఆ లక్ష్యంతోనే ఫీజు రీయింబర్స్‌మెంటు అనే పథకాన్ని రాజశేఖర్ రెడ్డి గారు తీసుకు రావడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలు చేస్తూ

గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పాఠశాల విద్యను కూడా బాగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నాడు నేడు కార్యక్రమాన్ని విద్య, వైద్యంలో తీసుకుని రావడం జరిగింది.

అధ్యక్షా, ఒకసారి దేశవ్యాప్తంగా గమనిస్తే కురియన్ గారు వైట్ రెవల్యూషన్ తీసుకుని వస్తే స్వామినాథన్ గారు గ్రీన్ రెవల్యూషన్ తీసుకుని రావడం జరిగింది. అయితే ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు విద్యలో పెద్దఎత్తున విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం నిజంగా ఇది సమాజానికి మరింత మేలు చేసే కార్యక్రమమని మనం గుర్తు చేసుకోవాలి. This is one of the best programmes of the century. ఒక రాష్ట్రంలో కాదు, దేశంలో కెల్లా బ్రహ్మాండమైన పథకం. జగనన్న ఫొటోను ప్రతి స్కూలులో వంద సంవత్సరాల వరకు పెట్టుకునే గొప్ప కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి గారు రూపొందించారు. రాజశేఖర్ రెడ్డి గారి పేరు చెబితే కొన్ని పథకాలు గుర్తుకు వస్తాయి. ఫీజు రీయింబర్స్‌మెంటు, పేదలందరికీ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, 108 సేవలు, జలయజ్ఞం గుర్తుకు వస్తాయి. జగన్మోహన్ రెడ్డి గారి పేరు చెబితే నాడు-నేడు గుర్తుకు వస్తుంది. ముఖ్యంగా ప్రథమ స్థానంలో ఉండే పథకం అమ్మ ఒడి. ఆసరా, ఇళ్ల పట్టాలు వంటి పథకాలు గుర్తుకు వస్తాయి. చంద్రబాబు నాయుడు గారు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి, 40 సంవత్సరాల ఇండస్ట్రీ.... ఒక్కటంటే ఒక్క పథకం కూడా ఆయన పేరు మీద చెప్పుకునేది ఏదీ ఈ రాష్ట్రంలో లేదు. మన ఆర్థిక శాఖా మంత్రి గారు చెబుతుంటారు. దోమలపై దండయాత్ర, నీరు చెట్టు... గౌరవ ముఖ్యమంత్రి గారు DPT పథకం అని చెబుతుంటారు. దోచుకో, పంచుకో, తినుకో అనే పథకానికి మంచి ఉదాహరణ నీరు చెట్టు పథకం. 2014 నుంచి 2019 వరకూ రూ.24,000 కోట్లు ఈ పథకం ద్వారా దోచుకోవడం జరిగింది. గతంలో పాఠశాలలను మనం చూస్తే టీచర్లకు కూర్చోడానికి కుర్చీలు లేవు. బెంచీలున్నా సరే మూడు కాళ్లే ఆనతాయి. ఒక కాలు ఆనడానికి చిన్న రాయి గానీ చెక్క గానీ పెట్టే పరిస్థితి ఉండేది. కొన్ని పాఠశాలల్లో కింద కూర్చుని పిల్లలు రాసుకునే కార్యక్రమం జరిగేది. కింద కూర్చుని ఒక విద్యార్థి పాఠాలు రాయాలంటే ఎంత కష్టంగా ఉంటుందో చూశాం. కానీ ఈరోజు ఒక స్కూలుకి వెళితే ఆ బెంచీల మీద మళ్లీ మనం కూర్చుని చదువుకోవాలి అనే ఆలోచన వస్తున్నది. అంటే అంత బ్రహ్మాండంగా ఆ టేబుల్స్ గానీ, కుర్చీలు గానీ ఉన్నాయి. నాడు ఎలా ఉంది, నేడు ఎలా ఉంది అనేది ఒకసారి స్కూల్స్‌కి వెళితే మనకు అర్థమవుతుంది. గతంలో ఈ రాష్ట్రంలో వర్షం పడితే సెలవులు ఇచ్చే పాఠశాలలు అనేకం ఉన్నాయి. కానీ ఈరోజు ఫుట్‌పాత్‌లు వేశారు.పిల్లలు నడవడానికి ఇబ్బంది లేకుండా, అడిషనల్ క్లాస్ రూములు కూడా చాలా స్కూళ్లల్లో కేటాయించారు.

అధ్యక్షా, 2019లో నేను ఒక హైస్కూలుకి వెళ్లాను. ఆడపిల్లలందరూ మా దగ్గరకు వచ్చి మా పాఠశాలల్లో బాత్రూమ్స్ లేవు ఉదయం 9 గం.లకు వస్తున్నాం, సాయంత్రం 5 గం.లకు వెళుతున్నాం. 8 గంటల పాటు బాత్రూమ్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్పారు. నిజంగా మానసిక ఒత్తిడికి పిల్లలు గురవుతూ, చదువు మీద ఏకాగ్రత పెట్టలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో జగన్మోహన్ రెడ్డి గారు నాడు-నేడు తీసుకుని వచ్చి పిల్లల రేషియో ప్రకారం బాత్రూమ్స్ అరేంజ్ చేయడం జరిగింది.

కొన్ని చోట్ల బాత్రూమ్స్ ఉన్నా రన్నింగ్ వాటర్ లేదు, డ్రింకింగ్ వాటర్ లేదు. ఈరోజు రన్నింగ్ వాటర్ అరేంజ్ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎందుకంటే చాలా స్కూళ్లల్లో బాత్రూమ్‌కి వెళ్లినా అక్కడ మెయింటెనెన్స్ సరిగా లేక బాత్రూమ్‌లు ఉపయోగించుకునే పరిస్థితులు లేవు. ఈరోజు వాటన్నింటినీ సరిచేసే కార్యక్రమం చేశారు. అధ్యక్షా, నేను ఒక పాఠశాలకు వెళ్లినప్పుడు హెడ్ మాస్టర్ చెబుతున్నారు. గతంలో పిల్లలు స్కూల్‌కి వచ్చి రెండు, మూడు గంటల తరువాత క్లాస్‌రూములో నిద్రపోయేవాళ్లు. ఎందుకు నిద్రపోతున్నారని హెడ్‌మాస్టర్ గారిని అడిగితే ఇంటి దగ్గర వాళ్ల తల్లిదండ్రులు వాళ్ల చేత పని చేయిస్తున్నారు, స్కూల్‌కి వచ్చే లోపల ఉదయాన్నే లేచి రెండు, మూడు గంటలు పొలంలోకి వెళ్లి లేదా గేదెలు ఉంటే గేదెల పని చేసి స్కూలుకి వస్తున్నారు. వాళ్లు అలసిపోయి నిద్రపోతున్నారని ఆమె చెప్పారు. ఇవాళ ఆ పరిస్థితి లేదు. ఎందుకంటే వాళ్లు పనికి పోకుండా అమ్మ ఒడి అనే పథకం ద్వారా రూ.15,000లు ఇవ్వడం వలన పిల్లలు స్కూలుకి ఫ్రెష్‌గా వచ్చి ఏకాగ్రతతో పాఠాలు వినేందుకు అవకాశం ఏర్పడింది. ఇది చాలా గొప్ప పథకం.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, గతంలో కొన్ని పాఠశాలల్లో చాక్‌పీసులు కూడా లేవు. అక్కడున్న టీచర్లు, హెడ్ మాస్టర్ వాళ్ల జీతాల్లో నుంచి వాళ్ల సొంత డబ్బులు కలెక్ట్ చేసుకుని చాక్‌పీసులు, స్కూల్‌లో క్లీనింగ్, మెయింటెనెన్స్ చేసుకోవడానికి ఉపయోగించుకునే వారు. ఈరోజు అలాంటి పరిస్థితి లేదు. జగన్మోహన్ రెడ్డి గారు నాడు నేడులో ఖర్చు పెట్టడమే కాదు. అమ్మ ఒడి ద్వారా ఒక్కొక్క స్టూడెంట్‌కి ఇచ్చే రూ.15 వేలల్లో రూ.2000లు తగ్గించి ఒక పేరెంట్స్ కమిటీ వేసి, ఆ డబ్బుని ఒక పద్ధతి ప్రకారం, పేరెంట్స్ కమిటీయే మెయింటెనెన్స్ చేసుకునే విధంగా గొప్ప ఫండ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలకు వెళితే పిల్లలు బూట్లు, మంచి డ్రెస్ వేసుకుని వస్తున్నారు. ఒక ప్రైవేటు పాఠశాలకు వెళితే విద్యార్థులు ఎలా ఉంటారో అలాగే ఈరోజు ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు నీట్‌గా డ్రెస్ వేసుకుని వెళుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు స్వయంగా బూట్లు గానీ, బ్యాగ్స్ కానీ క్వాలిటీ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షా, గతంలో జూన్‌లో క్లాసులు మొదలైతే డిసెంబర్‌లో టెక్స్ట్ బుక్స్ వచ్చేవి, లేదా డిసెంబర్‌లో వాళ్లకు నోట్‌బుక్స్ ఇచ్చేవారు. ఈరోజు ఎప్పుడైతే క్లాసులు మొదలవుతాయో ఏప్రిల్, మే నెలకల్లా ఆ స్కూల్‌లో టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, బ్యాగ్స్, బట్టలు ఇస్తున్నారు. బట్టలు కుట్టించుకోడానికి ప్రభుత్వమే డబ్బులిచ్చి కుట్టించే కార్యక్రమం చేస్తుందంటే చాలా గొప్ప విషయం. ఈరోజు ఇవన్నీ మొట్టమొదటి ఫేజులో సుమారు 15,715 పాఠశాలలను రూ.3,669 కోట్లతో అభివృద్ధి చేసే కార్యక్రమం చేస్తే రెండు, మూడు ఫేజులలో మొత్తం కలిపి 56,572 పాఠశాలల్లో రూ.16,400 కోట్లు ఖర్చుపెట్టే కార్యక్రమం చేస్తున్నారు.

మ.1.00

అధ్యక్షా, ఒక పాఠశాలకు ప్రభుత్వం రూ.3కోట్లు ఖర్చు చేస్తుందని మనం ఎప్పుడైనా ఊహించామా? మన శాసనసభ సమీపంలో మందడం ఉన్నత పాఠశాల ఉంది. ఆ పాఠశాలకు రూ.7కోట్లు మన

ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది రాజధాని ప్రాంతం, జగన్మోహన్ రెడ్డి గారికి ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం ఇష్టం లేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. వారు ఒక్కసారి ఆలోచించాలి. మందడంలోని ఉన్నత పాఠశాలకు సుమారు రూ.7కోట్లు మంజూరు చేయడం అనేది ఒక చరిత్ర. ఈ విధంగా ఇవ్వడం ఎప్పుడూ మనం గతంలో చూడలేదు. విద్య చాలా అవసరం. ప్రతి నెల ఆడిటింగ్ చేయిస్తున్నారు. గతంలో మండలానికి ఒక ఎం.ఇ.ఒ. ఉంటే, నేడు ఇద్దరు ఎం.ఇ.ఒ.లను నియమించారు. ఒక ఎం.ఇ.ఒ. పాఠశాల విద్య కోసం, మరో ఎం.ఇ.ఒ. పాఠశాలల నిర్వహణ, ఆడిటింగ్ మొదలైన బాధ్యతలను నిర్వహించడం కోసం మంజూరు చేసి పాఠశాల విద్యపై ఫోకస్ చేసినందుకు నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేయాలి.

అధ్యక్షా, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యారంగంలో అమ్మ ఒడి పథకం కోసం ఇప్పటివరకూ 44లక్షల మంది లబ్ధిదారులకు సుమారు రూ.19,617కోట్లు ఖర్చు చేయడం జరిగింది. విద్యాదీవెన కోసం రూ.5,503కోట్లు, వసతి దీవెన కోసం రూ.5వేలకోట్లు, నాడు-నేడు కోసం రూ.16,840కోట్లు, గోరుముద్ద పథకం కోసం రూ.3,087కోట్లు కేటాయించారు. బైజూస్ సంస్థ ద్వారా రూ.500కోట్లతో ఆన్‌లైన్ కోచింగ్ మెటీరియల్, ఆన్‌లైన్ క్లాసులు ల్యాప్‌టాప్‌లో అప్‌లోడ్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అమలుచేస్తోన్న విద్యావిధానాన్ని మన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు అందించి, ఐఐటి వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ విద్యను, ప్రముఖ జాతీయ విద్యా సంస్థల్లో మెడిసిన్ విద్యను అభ్యసించడం కోసం స్టడీ మెటీరియల్‌ను ల్యాప్‌టాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, Internet and digitalization of class rooms కోసం రూ.512కోట్లు మన ప్రభుత్వం కేటాయించింది. విద్యాకానుక కోసం రూ.2,368కోట్లు మొత్తం కలిపి రూ.53,574కోట్లు మన ప్రభుత్వం విద్యారంగంపై ఖర్చు చేసింది. ఇది ఎంతో అభినందించదగ్గ విషయం. విద్య అనేది ఉంటే జీవితంలో క్రింది స్థాయి నుంచి కూడా ఒక మనిషి ఉన్నత స్థాయికి ఎదగవచ్చు. ఉదాహరణకు, అబ్దుల్ కలాం గారు తమిళనాడు రాష్ట్రంలో ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి, ఆనాడు ఆయన తొమ్మిది కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్లి చదువుకుని ఎగ్మోర్ రైల్వేస్టేషన్‌లో పేపర్‌బాయ్‌గా కూడా పనిచేసి ఈ దేశానికి ఒక రాష్ట్రపతి స్థాయికి ఎదిగారంటే కేవలం ఆయన చదువుకోవడం వల్లనే సాధ్యమైందని నేను గుర్తుచేస్తున్నాను. విద్యారంగంపై ఎంత ఖర్చు చేసినా అది వృథా కాదని, దానివల్ల భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయని గౌరవ ముఖ్యమంత్రి గారు నేడు విద్యారంగంలో అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతోంది. మన విద్యార్థులు ప్రపంచ దేశాలతో పోటీపడి రాణించి ముందుకు వెళ్లే విధంగా చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యారంగంలో ఎక్కువ నిధులను ఖర్చు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంగ్లీషు మీడియం విద్యను ప్రోత్సహిస్తే, ఈ ప్రభుత్వం మాతృభాషకు

ప్రాధాన్యతనివ్వడం లేదని, విద్యార్థులు మాతృభాషను మర్చిపోతున్నారని కొన్ని ఎల్లో మీడియా పత్రికలు ప్రచారం చేస్తున్నాయి. చంద్రబాబు నాయుడు కొడుకుని ఇంగ్లీషు మీడియంలో చదివించాడా, లేదా? ఆయన మనవడిని కూడా నేడు ఇంగ్లీషు మీడియంలో చదివిస్తున్నాడు. ఆయన మాత్రం తన పిల్లలను ఇంగ్లీషు మీడియంలో చదివించుకోవచ్చు. కానీ, ప్రభుత్వం పేద పిల్లలను ఇంగ్లీషు మీడియంలో చదివించకూడదు. బెండపూడి గ్రామంలో చదివే విద్యార్థులు ఇటీవల వస్తే వారు మాట్లాడే భాష చూసి మాకు చాలా సంతోషంగా అనిపించింది. ఆ పిల్లలు మాట్లాడే లాంగ్వేజ్, యాక్సెంట్‌ను చూసి చంద్రబాబు నాయుడు గారికి మైండ్ బ్లాక్ అయిపోయింది. ఆయన మాట్లాడే బట్లర్ ఇంగ్లీషు ఈ దేశంలో ఎవరూ మాట్లాడరు. Yes I briefed me అంటేనే చంద్రబాబు నాయుడని ప్రజలందరికీ అర్థమవుతుంది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు తన ఐదు సంవత్సరాల పరిపాలనలో తన బినామీ విద్యాసంస్థలైన చైతన్య, నారాయణ విద్యా సంస్థలను ప్రోత్సహించారు. ఎందుకంటే, 2014లో జరిగిన ఎన్నికలకు నారాయణ విద్యా సంస్థల ద్వారా డబ్బంతా పంపిణీ చేయడం జరిగింది. ఆనాడు ఎన్నికల కోసం తెచ్చిన డబ్బంతా విజయవాడ వద్ద నారాయణ కాలేజీలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. ఆయన వ్యవస్థలను మేనేజ్ చేసుకుని తప్పించుకునే కార్యక్రమం చేసుకున్నాడు. ఆ రెండు సంస్థల కోసం గతంలో విద్యారంగాన్ని సరిగా పట్టించుకోలేదు. జగన్మోహన్ రెడ్డి గారు పేదల పట్ల మంచి మనసుతో ఆలోచించి దాదాపు రూ.53వేల కోట్లు విద్యారంగంపై నేడు ఖర్చు చేయడం ఎంతో సంతోషదాయకం. ఇది పేద ప్రజలకు తప్పకుండా ఎంతో ఉపయోగపడుతుంది. జగన్మోహన్ రెడ్డి గారి పేరు శాశ్వతంగా నిలిచిపోతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ (MR.DEPUTY SPEAKER): శ్రీనివాస రెడ్డి గారూ, ఈ అంశంపై ఇంకా మాట్లాడవలసిన సభ్యులు ఉన్నారు. ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడతారు.

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY): అధ్యక్షా, 80 సంవత్సరాలకు పైగా ఉపయోగపడే విధంగా బ్రహ్మాండమైన నాణ్యత గల మెటీరియల్‌తో నేడు మన రాష్ట్రంలో ఉన్న పాఠశాలలన్నీ అభివృద్ధి చేయడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యారంగంపై ఎంతో శ్రద్ధ వహించి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టినందుకు ఈ సందర్భంగా నేను వారికి మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య రంగంపై ఐదు నిమిషాలు మాట్లాడతాను. ఆరోగ్య రంగంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు నేడు బ్రహ్మాండమైన మార్పులు తీసుకువస్తున్నారు. ఆరోగ్యశాఖ అనేది చాలా ముఖ్యమైన, క్లిష్టమైన శాఖ. ఎందుకంటే, ఆరోగ్యశాఖలో

అనేక కీలక విభాగాలు ఉంటాయి. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రవేశపెట్టడం, పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రిపేర్ చేయించడం, కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల గురించి ఒకసారి మాట్లాడాలి. ఈ క్లినిక్‌లు గ్రామస్థాయిలో బ్రహ్మాండంగా ఉపయోగపడతాయి. గత ప్రభుత్వ హయాంలో ఇవన్నీ మర్చిపోయారు. మనం ఒక ఇల్లును నిర్మించే సమయంలో మంచి పునాదిని నిర్మిస్తాము. విలేజ్ క్లినిక్‌లు అనేవి ఆరోగ్య రంగంలో ఒక ఫౌండేషన్‌గా చెప్పవచ్చు. గ్రామాల్లో ఎవరికైనా అకస్మాత్తుగా ఆరోగ్య సమస్య వచ్చినపుడు ఎవరిని సంప్రదించాలో తెలియక విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. గ్రామాల నుంచి పట్టణాల్లో ఉన్న ఆసుపత్రులకు వెళ్లేలోపు వారి ఆరోగ్య సమస్యలు మరింత పెరుగుతున్నాయి. అందువల్ల నేడు జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో ప్రతి రెండు వేల జనాభాకు ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ చొప్పున సుమారు రూ.1,692కోట్లతో పదివేల హెల్త్ క్లినిక్‌లను మనం నిర్మించబోతున్నాము.

మ.1.10

విలేజ్ హెల్త్ క్లినిక్‌లో కూడా 24గంటలూ అందుబాటులో ఉండే విధంగా ఒక రెసిడెంట్ ఎఎన్ఎంను, జీఎన్ఎంను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్‌ను నియమిస్తున్నాం వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సమూలమైన మార్పులు తీసుకురావడం చాలా సంతోషం. రూ. 402కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్స్ నిర్మాణం జరుగుతోంది. కొన్నిచోట్ల పనులు పూర్తయ్యాయి. అర్బన్ పాపులేషన్‌కు సంబంధించి వ్యాక్సినేషన్, డెలివరీస్ వంటి సేవలకు ఈ ఆరోగ్య కేంద్రాలు బ్రహ్మాండంగా ఉపయోగపడగలవు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారి హయాంలో 2014 నుండి 2019 వరకు కేవలం ఐదు కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేశారు. కానీ జగన్మోహన్‌రెడ్డి గారి మూడు సంవత్సరాల పరిపాలనా కాలంలో 176 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. నెల రోజుల్లో టెండర్స్‌కు వెళ్లి పనులు ప్రారంభించే కార్యక్రమం చేపడుతాం. Upgradation of Area Hospitals and Community Health Care Centersకు సుమారు రూ.1,223కోట్లు ఖర్చు చేసి 50పడకల నుండి 100పడకలకు, 100పడకల హాస్పిటల్స్ ఉన్నచోట 200పడకలకు పెంచడంతోబాటు డాక్టర్స్ కొరత లేకుండా చేయడం జరిగింది. మందులు, వైద్య పరికరాలు సమకూర్చడం వంటి సమూల మార్పులు తీసుకురావడం జరుగుతోంది. జిల్లాను యూనిట్‌గా తీసుకుని జిల్లా కొక వైద్యకళాశాల ఉండే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 17వైద్య కళాశాలల ఏర్పాటుకు సుమారు రూ.7,880కోట్లు ఖర్చుచేయనున్నారు. ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలన్నీ జిల్లా వైద్య కళాశాల పరిధిలోకి వచ్చే విధంగా ఏర్పాటు చేయనున్నారు.

గిరిజన ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు విషయంలో రూ.246కోట్ల వ్యయంతో ఐదు చోట్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. డిసెంబర్ 2022 నాటికి ఆ పనులు పూర్తి చేయడం జరుగుతుంది. రూ.50కోట్లతో పలాసలో కిడ్నీ వ్యాధుల పరిశోధనా కేంద్రం, కడపలో క్యాన్సర్ రీసెర్చ్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. రూ.16,255కోట్లతో నాడు-నేడు కింద ఆసుపత్రులను, బోధనాసుపత్రులను ఆధునీకరించడం జరిగింది. అంతే కాదు సుమారు 40వేల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టాం. రీస్ట్రక్చరింగ్ ఆఫ్ ది యూనిట్స్ చాలా ముఖ్యమైన అంశం. ఒక స్పెషలిస్ట్, మత్తు డాక్టర్ వెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తుంటారు, వారికి అక్కడ తగినంత పని ఉండదు. ఆ డాక్టర్ల అవసరం ఏరియా ఆసుపత్రుల్లోనో, బోధనాసుపత్రుల్లోనో ఉంటుంది. కాబట్టి అవసరాన్ని ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకుని ఏ వైద్యుల అవసరం ఎక్కెడెక్కడ ఉంటుందో, ఎవరి సేవలు ఎక్కడ అవసరమో తెలుసుకుని, ప్రజలకు మెరుగైన సేవలు లభింపచేయాలన్న ఆలోచనతో వైద్య సిబ్బందిని కూడా సర్దుబాటు చేయడం గొప్ప విషయం. పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఆరోగ్యశ్రీని తీసుకువచ్చారు. వారి మానస పుత్రిక ఆరోగ్యశ్రీ కాబట్టి ఆరోగ్యశ్రీలో సమూలమైన మార్పులు తీసుకువచ్చాం. ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలంటే వార్షికాదాయం రూ.2,50,00లోపు ఉండాలంటూ నిబంధన గత ప్రభుత్వ కాలంలో ఉండగా, ఈ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.5,00,000లకు పెంచడం ద్వారా 1.41కోట్ల మంది ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుకున్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చులను అనుసరించి పేదవారికి వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో ఆ సంఖ్యను పెంచడం జరిగింది. ఆరోగ్యశ్రీ కింద 1,059 సేవలుండగా ఆ సేవల్ని పెంచుతూ 2,246 రకాల సేవల్ని ఇందులోనికి తీసుకురావడం జరిగింది. గతంలో 919 హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో ఉంటే ఈ రోజు 2,222 హాస్పిటల్స్‌ను ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లోకి తీసుకు వచ్చాం. గతంలో రోజుకు 1,500మంది రోగులు వైద్య చికిత్సలు పొందితే ఈ రోజు 3,300 మంది ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్‌లో వైద్య సేవలు పొందుతున్నారు. గత ప్రభుత్వంలో వైద్యం కోసం వచ్చిన వారు అడ్మిట్ అయ్యేందుకు అనుమతి లభించాలంటే కనీసం మూడు రోజుల సమయం పట్టేది. ప్రస్తుతం పేషెంట్ ఆసుపత్రికి చేరుకున్న 24గంటల్లోగా ఆసుపత్రిలో చేర్చుకుని వైద్య సేవలు అందించే కార్యక్రమం జరుగుతోంది. గతంలో రూ.1,290 కోట్ల ఖర్చు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం రూ.2,000కోట్లు ఆరోగ్యశ్రీ సేవలకు ఖర్చు చేస్తోంది. 2019వ సంవత్సరం చంద్రబాబు నాయుడు గారు అధికారం నుండి దిగిపోయే ముందు సుమారు రూ.680కోట్ల నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండానే వెళ్లిపోయారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ బకాయిలను చెల్లించడమే కాకుండా గ్రీన్ ఛానల్ ద్వారా మూడు నెలలు లోగా పేమెంట్స్ చెల్లించే కార్యక్రమం చేపట్టింది. ఈ కారణంగా ఆసుపత్రి వర్గాలు చాలా సంతోషంగా ఉన్నాయి. కొన్ని రకాల ఆపరేషన్స్ అంటే పుట్టుకతో మూగ, చెముడు కలిగిన చిన్న పిల్లలకు Bilateral cochlear implantation ఇంతకు ముందు ఒక చెవికే చికిత్స జరుగుతుండేది. దీనివలన పిల్లలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పే సందర్భంలో వినిపించే ఆ ఒక చెవును మాత్రమే ఉపయోగించుకుంటూ

ముఖం పక్కకు తిప్పుకుని పాటలు వినేవారు. దీని వలన పిల్లలు చూపు కోల్పోయే ప్రమాదం ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాలను అధ్యయనం చేసిన పిమ్మట రెండు చెవులకు ఆపరేషన్ చేసే విధంగా ఆ తరహా వైద్యం కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చి అందుకు సుమారు రూ.12లక్షలు ఖర్చు చేస్తుంది. అలాగే Bone marrow transplantation, ఖర్చు సుమారు రూ. 11లక్షలు అవుతుంది. Bone marrow transplantation చిన్న పిల్లలకు ఈ వైద్యం గొప్ప వరం. గుండె మార్పిడి వైద్య ఖర్చు రూ.10లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్నాం. గతంలో ఒకటి లేదా రెండు లక్షల రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం రూ.11లక్షలు వరకు ప్రభుత్వ సాయం అందుతుందంటే సామాన్యమైన విషయం కాదు. అది మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే సాధ్యమౌతుంది. ధైర్యం ఉండాలి, తెగింపు ఉండాలి. అటువంటివి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు మాత్రమే. ఈ విషయంలో పిల్లలు రాష్ట్ర వ్యాప్తంగా చాలా ఆనందంగా ఉన్నారు. చికిత్స పొందిన రోగులు కోలుకునేందుకు చికిత్సానంతరం కొంత సమయం పడుతుంది. చికిత్స, చికిత్సానంతర కాలంలో వారు ఉపాధిని కోల్పోకూడదని ఆసరా పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది. ఆరోగ్య ఆసరా ద్వారా ఇప్పటి వరకు సుమారు రూ.749 కోట్లను 14లక్షల మందికి ఇవ్వడం జరిగింది. మెడికల్ పెన్షన్స్ అనేది ఒక నూతన అధ్యాయం. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకుడి హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో కొంత మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులు వచ్చి తామంతా వ్యాధితోపాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, సరైన వైద్యం చేయించుకోలేకపోతున్నాం, మమ్మల్ని ఆదుకోవాలని విన్నవించుకున్న దరిమిలా, ఆ మేరకు మనసున్న వ్యక్తిగా వారి మొర ఆలకించారు. ఒక్కోసారికి రూ.3,000చొప్పన ఖర్చు చేసి నెలలో నాలుగు సార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉండగా అందుకు నెలకు రూ.12,000/- ఖర్చు అవుతుంది. ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారు నెలకు రూ.10,000చొప్పున కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి పింఛను ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నారు, వారికి అదొక వరం లాంటిది.

మ.1.20

రెండుసార్లు అంటే దాదాపు రూ.6,000ల చొప్పున నెలకు రూ.12,000లు ఖర్చు అవుతుంది. వాళ్లకు ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారు నెలకు రూ.10,000లు పింఛను ఇవ్వడం చాలా గొప్ప వరం. అట్లాగే సికిల్‌సెల్, తలసేమియా వ్యాధిగ్రస్తులకు కూడా నెలకు రూ.10,000లు పింఛన్లు ఇవ్వడం, అదే విధంగా పక్షవాతం, బోదకాలు వ్యాధిగ్రస్తులకు కూడా నెలకు రూ.5,000లు పింఛన్లు ఇస్తున్నారు.

అట్లానే 104, 108 సేవలు. 108 సేవలు గతంలో అన్నీ మూలన పడిపోయాయి. మన ప్రభుత్వం వచ్చిన తరవాత దాదాపు 412నూతన 108 వాహనాలను కొనుగోలు చేసింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR. DEPUTY SPEAKER): ఇది షార్ట్ డిస్కషన్. ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడేవారు ఉన్నారు. తరవాత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడతారు.

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY): అయిపోయింది అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. 748వాహనాలను ఈ రోజు ఏర్పాటుచేయించి, రెస్పాండింగ్ టైం మనకు కాల్ చేయగానే 17నిమిషాల్లో రూరల్‌లో, అర్బన్‌లో వచ్చే విధంగా ఈ రోజు వ్యవస్థనంతా తిరిగి గాడిలో పెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ అయిపోయింది. ఈ 104, 108సేవలను ఎవరూ పట్టించుకోలేదు. ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారు మొత్తం వ్యవస్థనంతా బాగుచేసి ఆచరణలో పెట్టే కార్యక్రమం చేయడం చాలా సంతోషం.

చివరగా కొవిడ్ సేవలకు సంబంధించి, మనకు 2020 మార్చి, 10వ తేదీన మొట్టమొదటి కొవిడ్ కేసు వచ్చేటప్పటికి మన రాష్ట్రంలో ఒక్క ల్యాబ్ కూడా లేదు. శాంపిల్స్‌ను పుణెకు పంపించాల్సి వచ్చింది. ఆ తరవాత మనం 175ల్యాబ్స్‌ను ఏర్పాటు చేసుకున్నాము. ఇప్పుడు 33ఆర్టీపీసీఆర్ ల్యాబ్స్ ఏర్పాటు చేసుకోవడం, 44సార్లు ఫీవర్ సర్వేలు చేయడం జరిగింది. వీటికొరకు వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు రెండూ బ్రహ్మాండంగా ఉపయోగపడ్డాయి. వీటన్నిటి సహాయంతో నేషనల్ యావరేజ్ డెత్ రేటు 1.2శాతం ఉంటే, మన రాష్ట్రంలో యావరేజ్‌గా 0.63శాతానికి తీసుకొచ్చాము. అంటే, దేశంలో 2,000మంది చనిపోతే, మన రాష్ట్రంలో 50శాతానికి అంటే 1000మందికి తీసుకురావడం జరిగింది.

జగన్మోహన్ రెడ్డిగారు నాడు–నేడులో పాఠశాల విద్యకు మొత్తం కలిపి రూ.53,000కోట్లు, మెడికల్ అండ్ హెల్త్‌లో సుమారు రూ.25,000కోట్లు ఇవన్నీ ఖర్చు పెట్టి, ఈ రోజు డైరెక్ట్ బెనిఫిట్ స్కీమ్‌లో వెళ్లేవి కాకుండా, ఈ రోజు నాడు–నేడు కింద విద్య, వైద్యంపై ఇంత పెద్దఎత్తున ఖర్చు పెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి ఈ రాష్ట్ర ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు నాడు–నేడు విద్య, వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల స్వల్పకాలిక చర్చలో నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, మీద్వారా సభా నాయకులకు నమస్కారాలను తెలుపుతున్నాను. గౌరవ సభ్యులు శ్రీనివాసరెడ్డిగారు వారి సుదీర్ఘ ప్రసంగంలో అనేక అంశాలను, గణాంకాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. నేను కూడా కొన్ని విషయాలను మీద్వారా ఈ సభకు, ఈ రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూసే 80శాతం ప్రజానీకానికి ఏమి జరిగింది, ఏమి జరుగుతుంది, ఏమి జరగబోతుంది అనగా “నాడు” ఏమి జరిగింది, “నేడు” ఏమి జరుగుతుంది, “రేపు” ఏమి జరగబోతోందనే విశ్లేషణను మీమధ్యలోకి తీసుకురావాలనే ఆశతో అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని 80శాతం ప్రజలు ప్రభుత్వం నుంచి కనీస మౌలికసదుపాయాల కల్పనను ఆశిస్తూ, బ్రతకటం కోసం

పోరాటం చేస్తూ, తరాల కొద్దీ, యుగాల కొద్దీ అణిచివేయబడి, ప్రశ్నించలేక, అడగలేక మన బ్రతుకు ఇంతే అని రాజీపడి తరాల కొద్దీ బ్రతుకుతున్న జనాలకు ఈ రోజు ఒక సమాధానం దొరికింది. ఆ సమాధానమే వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని ఈ సభలో మనవి చేస్తున్నాను. ఎందుకంటే, జగన్మోహన్ రెడ్డిగారి కంటే ముందు కూడా చాలా ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. ఈ పరిపాలనలో స్వర్గీయ రాజశేఖర రెడ్డిగారి స్వర్ణయుగం కూడా ఉంది. రాజశేఖరరెడ్డిగారి తరవాత నారా చంద్రబాబునాయుడుగారు కూడా ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు, నారా చంద్రబాబునాయుడుగారు చేయని, చేయలేని, చేయాల్సినా, చేయడానికి ఆస్కారం ఉండినా, ప్రజల ధనాన్ని ప్రజల కోసం వెచ్చించకుండా ఈ 80శాతం ప్రజలను ఏ విధంగా మోసం చేసుకుంటూ వచ్చారన్నదే ఈనాటి చర్చలోని ప్రధానమైన అంశం.

అధ్యక్షా, మీరు గమనించండి. ఈ పోటీ ప్రపంచంలో చదువుకోవాలని ఆశ పడే చిన్నారులు, ఆ చిన్నబిడ్డల భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దాలని ఆశ పడే తల్లిదండ్రులు, ఆ తల్లిదండ్రులకు కావాల్సిన ఆర్థిక స్తోమతు లేక, చదివించాలనే కోరిక ఉజ్వలంగా ఉన్నా, ఇంటి రాబడి కొద్దిగానే ఉంది కాబట్టి ఇద్దరు పిల్లలు ఉంటే, ఒక్క పిల్లాడినే చదువుకు పంపించి, ఇంకొక పిల్లాడిని వ్యవసాయ పనులకు తీసుకెళ్లిన చరిత్రను మన గ్రామాలలో మన కళ్లముందే చాలా చూస్తూ వచ్చాము. ఏ ఒక్క సంఘటన గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారిని కదిలించలేదు. ఏ ఒక్క కుటుంబ నేపథ్యం నారా చంద్రబాబునాయుడుగారి దృష్టికి రాలేదు. ఏ ఒక్క కుటుంబంలోని ఆవేదన, ఆ తల్లిదండ్రులు ఎంత బాధపడుతుంటారనేది అణుమాత్రం కూడా నారా చంద్రబాబునాయుడుగారిని స్పృశించలేదు. కానీ, తన సుదీర్ఘ 3,648కిలోమీటర్ల పాదయాత్రలో ఓ యాత్రికుడు ఈ రాష్ట్రానికి ఏదో చేయాలనే తపనతో, అకాలంగా మరణించిన తన తండ్రి ఆశయ సాధన కోసం, ఈ రాష్ట్రంలోని ప్రజలు ఆయన వైపు చూస్తున్నారనే నమ్మకంతో అంత సుదీర్ఘమైన ప్రయాణంలో ఈనాటి గౌరవ ముఖ్యమంత్రివర్యులు "నాడు-నేడు" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ద్వారా ఒక గొప్ప మార్పును ఈ రాష్ట్రంలో తీసుకొచ్చారని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఇది నిజం. ఈ నిజాన్ని కళ్లారా చూడాలని, నాలాంటి అణగారినవర్గాల్లోంచి ఈ శాసనసభ సభ్యుల స్థాయికి ఎదిగి, తదుపరి ఇలాంటి కార్యక్రమాలను గొప్పగా ప్రజల్లో ఆవిష్కరించాలని, ప్రజలకు చెప్పాలని, ఇలాంటి నాయకుడే మళ్లీ రావాలని, ఈ నాయకుడు ఉంటేనే ఈ అణగారినవర్గాలకు న్యాయం జరుగుతుందని తపించే మాలాంటి వాళ్లకు ఈ రోజున ఒక మంచి నాయకుడిగా, ఒక వైతాళికుడిగా, ఒక మార్పుకు సృష్టికర్తగా ముఖ్యమంత్రిగారు ఈ రోజు మనకు కనపడుతున్నారు. రాజశేఖరరెడ్డిగారి కుమారుడు జగన్మోహన్ రెడ్డిగారు ఎంచుకున్న విధానానికి, నారా చంద్రబాబునాయుడుగారి విధానానికి ప్రధానమైన లోపం ఆయన ఎంచుకున్న మార్గం. చంద్రబాబునాయుడుగారు ఎంచుకున్న మార్గం పూర్తిగా స్వలాభం కోసం. కొంతమంది వ్యక్తుల, సంస్థల ప్రాబల్యం కోసం, ఆ సంస్థల లాభాల కోసం, ఆ సంస్థల భవిష్యత్తు కోసం, తన కుమారుడి కోసం, తన మనవడి కోసం, తన వ్యాపార సంస్థల కోసమే పనిచేశారు కానీ, ఏ ఒక్క రోజున

ఈ రాష్ట్రంలో పేదవాళ్లు ఉన్నారని, ఆ పేదవాళ్లకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వాన్ని పరిపాలించే పాలకపక్షం ఆ నాణ్యమైన విద్యను అందించడమనే కనీస ధర్మాన్ని విస్మరించి, విద్యను ఆ అణగారినవర్గాలకు అందని ద్రాక్షగా చేసిన చరిత్ర హీనుడు నారా చంద్రబాబునాయుడుగారు అని చెప్పడంలో నేను ఏమాత్రం సంకోచించడం లేదు. ఇది ముమ్మాటికీ... ఖండిస్తూ, నారా చంద్రబాబునాయుడుగారు విద్యారంగాన్ని అణచివేసిన విధానం, నారా చంద్రబాబునాయుడుగారు విద్యా రంగాన్ని పేదవాళ్లకు అందకుండా చేసిన విధానం, ఆ చరిత్ర ఈ 80శాతం మంది ప్రజల గుండెల్లో మాయని మచ్చగా, ఓ మాయని గాయంగా మిగిలిపోతుంది. ఇలాంటి వారినా మనం ముఖ్యమంత్రిగా చేశాం, మాయ మాటలతో, నక్క జిత్తులతో తన వ్యవహార శైలితో పరిపాలనను పూర్తిగా అస్తవ్యస్తం చేసి, కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి విద్య, ఆరోగ్య వ్యవస్థలను తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి కనీస ధర్మంగా అందించాల్సిన నాణ్యమైన విద్యను, వైద్యాన్ని అందించకుండా పూర్తిగా అన్యాయం చేశారు నారా చంద్రబాబునాయుడుగారు. ఈ రోజు మన ముఖ్యమంత్రిగారి ప్రయాణాన్ని మీరు గమనిస్తే “Right to Information in Education” ఉంది. “Right to Education” అనే పదాన్ని మనం చదువుతున్నాం, వింటున్నాం, వింటూనే ఉన్నాం. మరి ఈ రోజున మన ప్రభుత్వంలో “Right to Study in English Medium” అనే పదం ఒక్కసారిగా నారా చంద్రబాబునాయుడుగారిని, ఆయన మద్దతుదారుల్ని, ఆయనకు సపోర్ట్ చేసి కొమ్ముకాసే అనేక మంది రాజకీయ నాయకులను ఒక కుదుపు కుదిపింది.

మ.1.30

మాలాంటి వాళ్ళం, మన బిడ్డలు కూడా ఇంగ్లీషు మీడియంలో చదువుకోవడానికి ఆస్కారం దొరికింది, ప్రభుత్వం ఇంగ్లీషు మాధ్యమంలో విద్యా బోధన ప్రవేశపెడుతోంది. ఇంగ్లీషు మీడియంలో మన బిడ్డలు కూడా చదువుకుంటారు, వీళ్ళు కూడా పోటీ ప్రపంచంలోకి వెళతారు, అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడగలుగుతారు, చాలా ఆత్మ విశ్వాసంతో ఇంటర్వ్యూలు ఎదుర్కొంటారు, విదేశాలలో ఉద్యోగాలు సంపాదించుకుంటారని ఆశ పడిన నాలాంటి అణగారిన వర్గాల నుంచి వచ్చిన సగటు ప్రజాప్రతినిధులు ఆనందపడుతూ ఉంటే.. మీరు గమనించారో లేదో అధ్యక్షా.. ఆనాడు నారా చంద్రబాబునాయుడు గారు పేదవాడు చదువుకునే ఇంగ్లీషు మాధ్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఎందుకు, కేవలం ప్రైవేటు పాఠశాలల్లోనే ఉండాలనే ఒక విచిత్రమైన, వికృతమైన క్రీడను లేవనెత్తి, ఆయన మాట్లాడుతుంటే, ఆనాడు ఆయనకు వంత పాడారు పవన్ కళ్యాణ్‌గారు, వెంకయ్యనాయుడు గారు. ఇదేమి విచిత్రమో... ఇంత ఘోరమైన, అన్యాయమైన మాటలను ఈ రాష్ట్ర ప్రజలు ఎందుకు గమనించకుండా ఉంటారని వాళ్ళు అనుకుంటున్నారో మాకు అర్థం కావట్లేదు అధ్యక్షా. ఏ రోజైతే నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమం ప్రవేశ పెట్టవద్దని చెప్పాడో, ఆ రోజే నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రంలోని అణగారిన వర్గాలకు తీవ్రమైన మాయని గాయం చేశాడని మీకు మనవి చేస్తున్నాను. మీరు గణాంకాలను గమనించండి.. ఈ రాష్ట్రంలో 80 శాతం మంది విద్యార్థులు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు

అధ్యక్షా. వీళ్ళకు కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుకునే శక్తి ఉండదు. ఆ స్కూల్స్‌లో చదువు కోసం కట్టేంత డబ్బులు ఉండవు. కార్పొరేట్ స్కూల్స్ వైపు ఆశగా చూడడమే తప్పించి, ఆ స్కూల్స్ గేట్ల దగ్గరకు కూడా వెళ్ళలేని పేద ప్రజానీకం ఈ రాష్ట్రంలో 80 శాతం మంది ఉంటారు. ఆ 80 శాతం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే కోరిక... వారికి నాణ్యమైన విద్యను అందించి, వారి భవిష్యత్తు మార్చాలనే ఆలోచన చేసిన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారి ఆలోచన మా మనస్సులను తాకిందనీ, ఈ రాష్ట్రం లోని ప్రజలందరి మనస్సూ తాకిందనీ, వాళ్ళ బిడ్డల యొక్క భవిష్యత్తును మార్చే ఆలోచన చేసిన వారి నాయకత్వం వర్థిల్లాలనీ ఈ రాష్ట్రంలోని పేదవాళ్ళు కోరుకుంటున్నారు. విద్య యొక్క అవసరాన్ని... గణాంకాల గురించి ఇంతకు ముందే శ్రీనివాసరెడ్డి గారు చెప్పారు. విద్య యొక్క అవసరాన్ని మీరు గమనిస్తే... వ్యక్తి నిర్మాణం ప్రధాన భూమిక పోషించే ఈ సమాజంలో, మానవ వికాసానికి సమాజ పురోగతికి విద్య ఎంతో అవసరం. అలాంటి విద్యను సర్వనాశనం చేశాడు చంద్రబాబునాయుడు గారు. సమాజ నిర్మాణంలో సుస్థిర అభివృద్ధి సాధించడంలో విద్య యొక్క పాత్ర కీలక భూమిక పోషిస్తుంది. చక్కగా చదువుకుని, ఒక మంచి ఉద్యోగం సాధించిన కుర్రాడు ఒక కుటుంబంలో ఉంటే, ఆ కుటుంబం యొక్క జీవన విధానం మారిపోతుంది, ఆర్థిక పరిస్థితులు మారిపోతున్నాయి. వాళ్ళ యొక్క ఆలోచనా విధానాలు మారిపోతున్నాయి. అంటే అంత సుస్థిరమైన అభివృద్ధిని సాధించడంలో విద్యారంగం కీలకమైన పాత్ర పోషిస్తున్నప్పుడు, ఆ విద్యా రంగాన్ని ప్రైవేటు శక్తుల చేతుల్లోకి తీసుకువెళ్ళి, నారాయణ, చైతన్య స్కూల్స్‌కు తాకట్టు పెట్టి, ఈ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి తల్లితండ్రుల ఆకాంక్షలను, పిల్లల భవిష్యత్తును సర్వనాశనం చేశాడు చంద్రబాబునాయుడు అని ఈ సభలో మీ ద్వారా మనవి చేస్తున్నాను. మీరు గమనించండి.. ఒక ప్రక్క పేద విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసి, ఒక ప్రక్క ప్రజల చేత చీత్కరించబడినా, సిగ్గు లేకుండా, ప్రతి రోజూ సభలోకి వచ్చి ప్లకార్డులు పట్టుకుని, ఈరోజు జరుగుతున్న గొప్ప కార్యక్రమాలను కించపరుస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారిని మాటలతో దాడి చేస్తూ, ఆయన ఆశయాలను దెబ్బ తీయాలని, ఆయన ఉత్సాహం మీద నీళ్ళు చల్లాలని, ఆయన వెళ్ళే స్పీడును ఆపాలనుకునే కుటిల రాజకీయ ప్రయత్నాలన్నీ మన కళ్ళ ముందే ఈ సభలో, మన సమక్షంలోనే జరుగుతున్నాయి. నేను రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలో రాష్ట్రానికి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసాను. ఆ విషయం మీకు కూడా తెలుసు అధ్యక్షా. రాజశేఖర్‌రెడ్డి గారికి దగ్గరగా, చనువుగా ఉండే అవకాశం నాకు చిన్న వయస్సులోనే.. 32, 33 ఏళ్ళకే వచ్చింది. నేను రాజశేఖర్ రెడ్డి గారిని, వారి సిద్ధాంత బలాన్ని, వారికి ఈ సమాజం పట్ల ఉన్న ప్రేమని, ఈ సమాజాన్ని ఎలా మార్చాలని కలలు కన్నారో, ప్రత్యక్షంగా చూసిన వాడిగా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారిని చూస్తున్నప్పుడు.. వారు అన్నారు.. మా నాన్నగారు ఒక్క అడుగు వేస్తే, నేను మూడు అడుగులు వేస్తానని వారు చెప్పినప్పుడు అనుకున్నాము.. రాజశేఖర్ రెడ్డి గారు ఎంతైనా రాజశేఖర్ రెడ్డిగారే అని. కానీ ఈరోజున ఆ అణగారిన వర్గాల నుంచి ఆ డిప్రైవ్డ్ పీపుల్‌లో నుంచి అణచివేతకు గురై ఆ సమాజంలో అణగదొక్కబడితే, వెనక్కి నెట్టబడితే, చదువుకు, వైద్యానికి దూరం చేసే, కనీసం మౌలిక సదుపాయాల కల్పనకు కూడా నోచుకోని జాతి ఉందని ఇక్కడకు వచ్చి ఈ

సభలో కూర్చుని మళ్లీ రాజశేఖర్‌రెడ్డి గారి కుమారుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని చూస్తున్నప్పుడు, వారి పరిపాలనా విధానం చూస్తున్నప్పుడు నిజంగా గుండె ధైర్యం వచ్చింది. ఈ బిడ్డలు ఇంక బ్రతకగలుగుతారని, వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, వారు కూడా పోటీ ప్రపంచంలో నిలబడతారనే ఒక నమ్మకం ఇచ్చాడు జగన్మోహన్‌రెడ్డిగారు. ఆ నమ్మకం ఎలా ఉందో తెలుసా... అమ్మ ఒడి లాంటి పథకం ద్వారా వచ్చింది. విద్యా కానుకనే పథకం ద్వారా, వసతి దీవెన ద్వారా, గోరు ముద్ద లాంటి మంచి పథకం ద్వారా వచ్చింది. ఈరోజు మీరు గమనించండి. చదువుకోవాలని ఆశపడే బిడ్డలకు, చదివించాలనే తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేకపోతే వాళ్లు మధ్యలోనే బిడ్డలను చదువు మాన్పిస్తే ఆ బిడ్డలను కూలి పనికో, నాలి పనికో తీసుకువెళ్లి ఆ కుటుంబానికి సంబంధించిన కనీస ఆర్థిక ఆదాయాన్ని ఆ బిడ్డను కూలీకి తీసుకువెళ్లడం ద్వారా తీసుకుంటున్నారు. ఎంత దయనీయమైన పరిస్థితి. ఒక పక్క పాశ్చాత్య దేశాలలో అమెరికా, లండన్ లాంటి దేశాలలో విద్యను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. వైద్యాన్ని ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. ఆ మౌలికపరమైన కనీస ధర్మాన్ని కూడా నారా చంద్రబాబునాయుడి ప్రభుత్వం పూర్తిగా పాతాళానికి తొక్కేసింది. ఇప్పుడు, ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు వెనుబడిన జాతులకు, అణగారిన వర్గాలకు నాణ్యమైన విద్య అందించాలని ఆలోచన చేశారు కాబట్టే అమ్మఒడి లాంటి పథకం వచ్చింది. జగన్మోహన్‌రెడ్డిగారు మీ బిడ్డలను స్కూల్‌కు పంపించండి. ఒకరైనా, ఇద్దరైనా, ముగ్గురైనా మీ కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందిని స్కూల్‌కు పంపించండి నేను మీకు డబ్బులు ఇస్తాను అని చెప్తే ఆ రోజున అవహేళన చేశారు. దానిని విమర్శలు చేశారు. ఇది కేవలం ఓట్ల రాజకీయంగా చెప్పారు. మీకు ఏమి అర్థం అయ్యిందంటున్నాను నారా చంద్రబాబునాయుడు గారిని. అణగారిన వర్గాలలో తల్లిదండ్రులు ఎంత మానసిక క్షోభని అనుభవిస్తారో నారా చంద్రబాబునాయుడు గారికి, తనను సపోర్ట్ చేసే పవన్ కళ్యాణ్ గారికి ఏం అర్థం అవుతుంది అంటున్నాం. అమ్మ ఒడి లాంటి పథకం రాబట్టే, ఈ రోజు బిడ్డలను చదివించుకోవాలనే ఆకాంక్ష ఉండే తల్లికి పూర్తిగా స్వేచ్ఛ, ఆర్థిక స్తోమత వచ్చింది. తన బిడ్డలను అందరితోపాటు సగర్వంగా స్కూల్‌కు పంపుతుంది. అధ్యక్షా, మీరు గమనించండి. కార్పొరేట్ స్కూల్ బిడ్డలు యూనిఫామ్‌లో వెళ్తూ టై కట్టుకుని, బూట్లు వేసుకుని ఇంటి ముందుకు వచ్చే బస్ ఎక్కించుకుని బిడ్డలను తీసుకువెళ్తుంటే ఆ స్కూల్‌కి పంపలేక, బస్సు ఇంటి ముందుకు రాక ఆ బూట్లు, టై లేక తోటి మహిళ అయినా ఆ తల్లి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీయో అయితే మళ్లీ సమాజంలో ఇంకా వెనుకబడ్డామే అని మానసిక సంఘర్షణ, క్షోభకు తరాల కొద్దీ గురవుతుంటే, ఈరోజు సమయానికి బూట్లు, టై, బుక్స్, బెల్ట్ వచ్చింది. సమయానికి నాణ్యమైన చదువు వచ్చింది. నాణ్యమైన చదువుతోపాటు ఇంగ్లీషు మాధ్యమం వచ్చింది. ఇంగ్లీషు మాధ్యమంతోపాటు అమ్మ ఒడి లాంటి ఆర్థిక సహాయం వచ్చింది. అదే మేము అంటున్నాం. ఒక నవయుగ వైతాళికుడిగా, ఈ సమాజానికి పట్టిన పీడ, చీడలను వదిలించడం కోసం.. ఈ సమాజాన్ని చీల్చి చెండాడి సర్వ నాశనం చేసిన నారా చంద్రబాబునాయుడు గారు ఒక నాయకుడిగా ఆ వైపు ఉంటే, ఈరోజు అణగారిన వర్గాలకు ప్రతినిధిగా, అణగారిన వర్గ జాతులకు ఏదో చెయ్యాలనే కసితో, తలంపుతో మొక్కవోని దీక్ష,

పట్టుదలతో నిలబడిన గౌరవ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారికి ఏవిధంగా పోటీ అవుతారు? దరిదాపుల్లో కూడా లేడు. దరిదాపులకు రావడానికి కూడా వీలే లేదు. ఎలా ఓర్చుకోగలుగుతాం? నువ్వు తీవ్రంగా మోసం చేశావు. భవిష్యత్తు తరాలను సర్వ నాశనం చేశావు. ఒక కుట్రపూరితమైన, నయవంచక పరిపాలకుడిగా, చరిత్రహీనుడిగా నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశ రాజకీయాలలో మిగిలిపోతారు. ప్రతీది కుట్రే. చదువు మీద కుట్ర చేశాడు. వైద్య రంగం మీద కుట్ర చేశాడు. సామాజిక కోణాలలో కుట్ర చేశాడు. సంక్షేమ రంగంలో కుట్ర చేశాడు. రైతులందరికీ, మహిళామణులకు కుట్ర చేశాడు. విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తానని కుట్ర చేశాడు. అన్నీ కుట్ర, అబద్ధం, మోసం, దగా. అలాంటి నారా చంద్రబాబునాయుడు గారు ఎట్టి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి పోటీయే కాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR. DEPUTY SPEAKER): సుధాకర్ బాబు గారు... తరువాత ఇంకా మాట్లాడవలసిన వారు ఉన్నారు.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU): అయిపోయింది అధ్యక్షా, నారా చంద్రబాబునాయుడు గారి తదుపరి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి 51 శాతం ఓట్ల మెజార్టీతో ప్రజల యొక్క చల్లని దీవెనలతో గెలిచి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఎలాంటి సంస్కరణలు విద్యారంగంలో తీసుకువచ్చారు.

మ.1.40

ప్రాథమిక పాఠశాలలను నాడు-నేడు పేరుతో ఆధునీకరించే కార్యక్రమం గురించి ఎంత చెప్పినా, ఎలా చెప్పినా అలాంటి స్కూల్స్‌లో చదువుకుని బయటికి వచ్చిన నాలాంటి వాళ్లకు తెలుస్తుంది. నారా చంద్రబాబునాయుడు గారు 40 సంవత్సరాల ఇండస్ట్రీ, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి, 15 సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడు దఫ, దఫాలుగా వాళ్ల టీవీలన్నీ ఊదరకొడుతున్నాయి. మేము ఏమి కాదనడం లేదు. ఉన్నాడు. ఏం చేశాడు అని అడుగుతున్నాం. ఎందుకు చెయ్యలేదని అడుగుతున్నాం. చెయ్యాలనే స్పృహ నీకెందుకు రాలేదని అడుగుతున్నాం. ఒక నాడు-నేడు పథకం పెట్టి ప్రభుత్వ పాఠశాలలు బాగు చెయ్యాలనే కనీస ఆలోచన మీ 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎందుకు రాలేదని అడుగుతున్నాం. అధ్యక్షా, ఆ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో బల్లలు, ఫ్యాన్‌లు, బాత్రూంలు, బోర్డులు, కనీసం టీచర్లు కూర్చోవడానికి కుర్చీలు ఉన్నాయా, ఒక బల్బు ఉంటుందా, ఆడ బిడ్డలకు కనీస సౌకర్యాలు ఉన్నాయా అంటే లేవు కదా. నువ్వు చెయ్యలేదు కదా. చేసే ఆలోచన కూడా నీకు రాలేదు కదా. నీ హైటెక్ బుర్రకి, నీ విజనరీకి, నీ ఆలోచన విధానానికి ఒక్కటి కూడా రాలేదే. ఒక్క పథకం పెట్టాలన్న ఆలోచన నీకు రాలేదే, కానీ ఈరోజు చేస్తున్న వాడిని చూసి ప్లకార్డులు పట్టుకుని ఏమి మాట్లాడాలో తెలియక.... అధ్యక్షా, వాళ్ల గురించి మనం జాలి పడాలి. వాళ్ల మీద కోప్పడ్డం అనవసరం.

ఎందుకంటే ఇప్పటికే ప్రజలకు వాళ్లు దూరమైపోయారు. ప్రజలలో లేరు. ప్రజలలో చెప్పడానికి వాళ్ల హయాంలో చేసిన మంచి పని ఒక్కటి లేదు. అధ్యక్షా, ఈ సభ ద్వారా మిమ్మల్ని, ఈ రాష్ట్ర ప్రజలను గమనించమని అడుగుతున్నాను.

ఈరోజు నేను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి యుగంలో, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి కుమారుడి యుగంలో, ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారి యుగంలో ఏమేమి పథకాలు వచ్చాయి, ఏమేమి జరిగాయనంటే అనర్గళంగా ఒక గంటసేపు చెబుతాను. ఇప్పుడు మీ ద్వారా సస్పెండ్ అయి బయటకు పోయిన తెలుగుదేశం పార్టీ సభ్యులని టక్‌మని మీ నాయకుడు చంద్రబాబునాయుడు గారు పరిపాలించిన 2014 నుంచి 2019 వరకు లేదా ఆ రోజు ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క పథకం చెప్పమని అడగండి. ఒక్కటంటే ఒక్క పథకం. ఇది నారాచంద్రబాబునాయుడి గారి అమ్ముల పొదిలోంచి, నారా చంద్రబాబు నాయుడి గారి విజనరీ బుర్ర లోంచి, హైటెక్ ముఖ్యమంత్రి బుర్ర లోంచి వచ్చిన ఒక పథకం చెప్పమని అడిగితే ఒక్క పథకం కూడా చెప్పలేరు. ఎందుకంటే ఏమీ లేదు. శూన్యం. ఏ ఒక్క పథకం నారా చంద్రబాబునాయుడి గారి బుర్రలోంచి పుట్టదు. ఎందుకు పుట్టదో తెలుసా. వాళ్ల వెనకాల ఉన్న శక్తులు అలాంటి ఆలోచనలు చెయ్యనివ్వవు. ఆ శక్తులు ఈనాడు రామోజీరావు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి. అధ్యక్షా, నారా చంద్రబాబునాయుడు గారు ఏ సెక్షన్స్ కోసం పనిచేశాడో ఈ రోజు చెప్పాలి. ఎవరికోసం పనిచేశాడు? ఏం సాధించాలని ముఖ్యమంత్రిగా ఉన్నాడు? ఏం సాధించాలని ఎన్టీఆర్‌ను దింపి ఆయన ముఖ్యమంత్రిగా ఎక్కారు. ఎన్టీఆర్‌ను దింపిన తరువాత ఎన్టీఆర్‌ను చంపడం కోసం ఎన్ని కుట్రలు, కుయుక్తులు చేశారో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఆయన పరిపాలనలో లోకేష్ జీవితంలో మార్పు వచ్చింది. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డల జీవితాలలో ఏ మార్పు రాలేదు. మనవడి జీవితంలో మార్పు వచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జీవితాలలో ఏ మార్పు రాలేదు. రామోజీరావు గారి వ్యాపారంలో మార్పు వచ్చింది. ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జీవితాలలో ఏ మార్పు తీసుకురాలేదు. ఏబిఎన్ రాధాకృష్ణ.వ్యాపారాలు పెరిగి, ఉద్యోగాలు పెరిగాయి కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జీవితాలలో మార్పు రాలేదు.(బెల్) పవన్‌కళ్యాణ్ గారికి సినిమా అవకాశాలు పెరిగాయి. మెగాస్టార్ కన్నా నేనే పెద్దవాడిని అనే ప్రగల్భాలు పలుకుతున్నాడు. ఆయన జీవితంలో మార్పు తెచ్చాడు నారా చంద్రబాబునాయుడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఏ ఒక్క కుటుంబంలో మార్పు రాలేదు. కొన్ని కుటుంబాల కోసం, వర్గాల కోసం తను నమ్మి వీళ్లే బాగుపడాలని కోరుకుంటున్న జాతుల కోసం మాత్రమే నారా చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం మొత్తాన్ని అప్పనంగా పెట్టారు. వాళ్ల కోసం పనిచేస్తున్నారు. వాళ్లతోనే ఉండాలని కోరుకుంటున్నారు. అందుకే వాళ్లు కూడా ఈయనే

ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారు. మోసం చేసి ముఖ్యమంత్రి అయినా ఆయనకే అన్ని తెలివితేటలు ఉండి ఆయనను ముఖ్యమంత్రిగా కూర్చోపెట్టాలని మీరింత కుట్రలు చేస్తుంటే ఈరోజున జగన్మోహన్‌రెడ్డి గారి ద్వారా అన్నం తింటున్న వాళ్లం, ఆయన ద్వారా చదువుకుంటున్న వాళ్లం, ఆయన ద్వారా రాజకీయ అవకాశాలు పొందుతున్న వాళ్లం, ఆయన ద్వారా హోంమినిస్టర్ అయిన వాళ్లం, ఆయన ద్వారా కేబినెట్ మంత్రులుగా 7 మంది, 14 మంది శాసనసభకు వచ్చిన వాళ్లం, మేం ఎలా ఓర్చుకుంటాం? ఎలా కోరుకుంటాం? జగన్మోహన్‌రెడ్డి గారికి చంద్రబాబునాయుడి గారిని పోటీగా పెట్టినంత కాలం మళ్లీ, మళ్లీ, మళ్లీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని నేనే కాదు ఈ రాష్ట్రం నలుమూలల్లో ఏ ఒక్క చిన్న వాడిని అడిగినా, పెద్ద వాడిని అడిగినా చెబుతారు.

అధ్యక్షా, మీరు గమనించండి. సర్వదా మోసం. పూర్తిగా నయవంచన. ఒక్క నాడు-నేడు పథకం ద్వారా ఒక్క విద్యా రంగంలోనే మొదటి దశలో 15,715 స్కూళ్లను బాగు చేస్తే వాటికి అయిన ఖర్చు రూ.3,669కోట్లు. రెండవ దశలో 22,344స్కూళ్లను బాగు చేస్తే రూ.8,000కోట్లు ఖర్చు అయ్యింది. మొత్తం మూడు దశలు కలిపితే 56,572 స్కూళ్లను బాగు చేస్తే రూ.16,450కోట్లు ప్రత్యక్షంగా నాడు-నేడు ద్వారా ఖర్చు పెడుతున్నారు. సమూలంగా మార్పులు జరుగుతున్నాయి. పైన చెప్పిన పథకాలు అది అమ్మ ఒడి కావచ్చు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ డబ్బులు కావచ్చు, విద్యా కానుక డబ్బులు కావచ్చు, వసతి దీవెన డబ్బులు కావచ్చు, గోరుముద్ద డబ్బులు కావచ్చు, అన్నీ కలిపితే సుమారుగా రూ.58,276.04కోట్లు ఖర్చు పెట్టిన వైతాళికుడు. మార్పు తీసుకురావాలని కోరుకునేవాడు. ఏదో చెయ్యాలని తపించేవాడు. రాజకీయ జీవితంలో తాను ముఖ్యమంత్రి అనే పదవిని ఒక అధికారంగానో, ఒక జులుం చూపించే రాజ్యాంగ పరమైన హక్కుగా కాకుండా మనసుతో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న గౌరవ ముఖ్యమంత్రికి ఈరోజున ఈ సభ ద్వారా పూర్తిగా మద్దతు ఇస్తున్నాను. (బెల్)

అధ్యక్షా, మీ సమయాన్ని ఏ మాత్రం తీసుకోను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR. DEPUTY SPEAKER): లఘు చర్చ అన్నప్పుడు కొద్దిసేపు మాట్లాడాలి సుధాకర్ బాబు గారు. ఇంకా మాట్లాడేవాళ్లు ఉన్నారు. అందరికీ అవకాశం ఇవ్వాలి. తరవాత ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) : రెండు, మూడు నిమిషాలలో ముగిస్తాను. అమ్మ ఒడి డబ్బులు రూ.19,617.53కోట్లు, వసతి దీవెన డబ్బులు

రూ.3,349.57కోట్లు, విద్యా దీవెన డబ్బులు రూ.8,365.26కోట్లు, విదేశీవిద్యకు ఇచ్చిన డబ్బులు మన ప్రభుత్వంలో రూ.112.46కోట్లు, సాలీనా రూ.31,444.82కోట్లు. ఇవి కాకి లెక్కలు కాదు. చంద్రబాబునాయుడి గారి లాగా కట్టిన గాలి మేడలు కాదు. ఐకానిక్ టవర్స్ కాదు. ఆయన చూపించిన రాజధాని లాంటి సింగపూర్, జపాన్, లండన్ మాకు తెలియనివి కాదు. మా కళ్ల ముందు మన గ్రామాలలో ప్రతి నియోజకవర్గంలో, మారుమూల పల్లెల్లో నాడు–నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు–నేడు అభివృద్ధి కార్యక్రమాలు. ఇస్తున్న పథకాల డబ్బులు. జగనన్న గోరుముద్ద డబ్బులు రూ.3,117.44కోట్లు, వైయస్ ఆర్ సంపూర్ణ పోషణ డబ్బులు రూ.4,895.45 కోట్లు, జగనన్న విద్యా కానుక రూ.2,368.33కోట్లు, మొత్తం మీద రూ.10,381.22కోట్లు. ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.41,826.04కోట్లు ఈ రోజున విద్యారంగంలోకి తీసుకువచ్చిన ఘన చరిత్ర వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారిదని అలాగే నాడు–నేడు ఒక్క విద్యారంగంలోనే కాదు. ప్రాథమిక అవసరమైన వైద్య రంగాన్ని కూడా పట్టించుకున్నారు. ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక ఆసుపత్రులు.

గత పాలకులు ప్రాథమిక ఆసుపత్రులను నిర్లక్ష్యం చేశారు. ప్రాథమిక విద్యను నాశనం చేశారు. ఈరోజున రెండింటిలోనూ నాడు–నేడు పేరుతో బృహత్తరంగా జరుగుతున్న మార్పులను మీరు గమనిస్తే మన రాష్ట్రంలో ఉన్న కుటుంబాల సంఖ్య 1.53కోట్లు ఉంటే 1.44కోట్ల మందికి ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ జరిగింది. 2000 మంది జనాభా ఉంటే ఒక విలేజ్ క్లినిక్ పెట్టే ఆలోచన చేశాడు గౌరవ ముఖ్యమంత్రి గారు. ప్రతి 30,000మందికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఈరోజు కొత్తకొత్తగా కాలేజీలు వస్తున్నాయి. కొత్త కొత్తగా కాలేజీలకు అయిన ఖర్చును కూడా ఈరోజు శ్రీనివాస్ రెడ్డి గారు చెప్పారు. ఉద్యోగ ఖాళీలను వెంటనే పూర్తి చేసే విధంగా ఒక్క వైద్య, ఆరోగ్య శాఖలోనే 40,188మందిని ఇప్పటివరకు రిక్రూట్ చేయడం జరిగింది.

మ.1.50

అధ్యక్షా, వాళ్లు ప్లకార్డులు పట్టుకుని పోడియం దగ్గరకి వచ్చి ఉద్యోగాలు లేవు అంటారు. వాళ్లను చూసి మనం జాలి పడటం తప్ప ఏమీ చేయలేము. కాలేజీల నిర్మాణం పూర్తయితే 1132 మందికి కొత్తగా ఉద్యోగాలు ఇచ్చే అవకాశం రాబోతుందని, కొత్తగా 176 పిహెచ్‌సీ సెంటర్లు రాబోతున్నాయని మీద్వారా తెలియచేస్తున్నాను. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి అమ్ములపొదిలో నుంచి వచ్చిన ఆరోగ్యశ్రీ పథకం రాజశేఖర్ రెడ్డి గారి మానస పుత్రిక. రాజశేఖర్ రెడ్డిగారు ఈ రాష్ట్రంలోని పేదవాళ్లకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల వైపు కన్నెత్తి చూడలేని, ధైర్యం చేయలేని అనేక మంది అభాగ్యులకు ఆరోజున ఆరోగ్యశ్రీ లాంటి మహత్తరమైన పథకాన్ని తీసుకుని వస్తే ఆ పథకం ఎక్కడ ఉజ్వలంగా పెరిగితే రాజశేఖర్ రెడ్డి గారు ఇంకా జనం మధ్యలో ఉంటారేమో, ఆరోగ్యశ్రీ పేరు వింటే

రాజశేఖర్ రెడ్డి గారు మళ్లీ కనబడతారేమోనన్న ఒక దుష్ట ఆలోచనతో ఆరోగ్యశ్రీని పూర్తిగా సర్వ నాశనం చేయాలనే ఆలోచన నారా చంద్రబాబు నాయుడు గారు చేశారు. 108 వాహనం వినబడితే, కనబడితే రాజశేఖర్ రెడ్డి గారే కనబడేవారు. అలాంటి 108 వాహనాల్లో కనీసం డీజిల్ కొట్టించకుండా ఆయా డ్రైవర్లకు జీతాలు కూడా ఇవ్వకుండా వాహనాలు తుప్పు పట్టేలా చేసి మూలనబెట్టారు. గణాంకాలు చూస్తే 2014 నుంచి 2019 వరకు పూర్తిగా ఆరోగ్యశ్రీ మీద గత ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.5177.38 కోట్లు. కానీ ప్రజా నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019 నుంచి 2022 ఈరోజు వరకు రూ.6558.62 కోట్లు ఖర్చు పెట్టారు. ఎందుకు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అడుగుతున్నాను. వారికి చిత్తశుద్ధి ఎక్కడుందని అడుగుతున్నాను. ఏ రంగం మీద కూడా వారికి చిత్తశుద్ధి లేదు. ఒక్కచోట కూడా దిగువ మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి వర్గాల ప్రజల పక్షాన నిలబడిన చరిత్ర నారా చంద్రబాబు నాయుడు గారికి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని, దేశాన్ని, రాష్ట్రాన్ని, పల్లెల్ని పట్టి పీడించిన సమయంలో, ఆరోజున వాలంటరీ వ్యవస్థ పెట్టినప్పుడు ఈ వాలంటరీ వ్యవస్థ శుద్ధ దండగ అని, వాలంటరీ వ్యవస్థ రాజకీయ పక్షంగా ఉంటుందని, ఈ వ్యవస్థ ద్వారా ఏ ప్రయోజనమూ లేదని, వాళ్లు సోమరిపోతులని, మూటలు మోయటానికే పనికొస్తారని నారా చంద్రబాబు నాయుడు గారు, వారి సమూహం అవహేళన చేశారు. జగన్మోహన్ రెడ్డి గారు సంధించిన బాణం, పరిపాలనా దక్షత కలిగిన జగన్మోహన్ రెడ్డి గారి అమ్ముల పొది నుంచి వచ్చిన ఆలోచనే, వాలంటరీ వ్యవస్థ. కొవిడ్ వచ్చి మీరు, నేను మనందరం భయపడిపోయి గజ గజలాడుతూ వణుకుతుంటే ఆ వాలంటీర్లే ప్రతీ ఇంటినీ జల్లెడ పట్టారు. ఒకసారి కాదు. ప్రతి ఇంటినీ సుమారుగా 44 సార్లు ఈ రాష్ట్రంలో జల్లెడ పట్టారు. ఒక్క ఫోన్ చేయడమే తడవు పల్లెల్లో ఊర్లమీద పడి ప్రాణాలను త్యాగం చేసి మరీ వాలంటీర్లు ఆ కొవిడ్ మహమ్మారి ఎక్కడెక్కడ ఉంది, ఎవరెవరికి సోకిందో గణాంకాలు తెచ్చుకుని వాళ్లందరికీ వైద్యం చేయించారు. జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనా విధానం, పరిపాలనా దక్షత, ముందుచూపు వల్ల కొవిడ్‌ని అరికట్టగలిగారు. ఒకసారి గమనిస్తే ఇండియాలో కొవిడ్ మరణాల రేటు 1.20 శాతం అయితే ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 0.63 శాతం. ఈ రాష్ట్రంలో బెడ్ లేదని గానీ, ఆసుపత్రిలో భోజనం పెట్టలేదని గానీ ఒక్కచోట కూడా మనం కంప్లైంటు వినలేదు. కొవిడ్ మహమ్మారి పూర్తిగా విజృంభించినప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డిగారు తాను ఉన్నానని, తాను అండగా ఉంటానని, తాను ప్రజల కోసం ఏమైనా చేస్తానని చెప్పాడు, చేసి చూపించాడు. అందుకే ప్రతిపక్ష సభ్యులకు జగన్మోహన్ రెడ్డి పేరు తలచుకోవాలంటేనే భయం. జగన్మోహన్ రెడ్డి గారిని ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియక, నారా చంద్రబాబు నాయుడు గారు లాంటి వృద్ధ సింహాన్ని అడ్డం పెట్టుకుని యుద్ధం చేయాలనుకుంటున్నారు.

అధ్యక్షా, చివరగా మీకు ఒక చిన్న మాట చెప్పి ముగిస్తాను. Deprived people, అన్నానికి అలమటిస్తూ వ్యవసాయ రంగంలో లాభాలు రాక బాధపడే రైతన్నలు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే ఉద్యోగస్తులు, అణచివేతకు గురయ్యేవాళ్లు, అవకాశాలు లేక అల్లాడిపోయేవారు. అది రాజకీయ రంగం

కావచ్చు, విద్యా రంగం కావచ్చు, వ్యవసాయ రంగం కావచ్చు, ఆరోగ్య రంగం కావచ్చు ఏ రంగంలో చూసినా ఆ deprived people కోసం పుట్టిన మహనీయుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారని ఈ సభాముఖంగా నేను మనవి చేస్తున్నాను. వీళ్లను బ్రతికించాలని, చదివించాలని, వీళ్లని ఆరోగ్యవంతులుగా ఉంచాలని, నాణ్యమైన సమాజాన్ని ఇవ్వడం కోసం వారు చేసే ఆలోచన ఎప్పటికీ మమ్మల్ని ఉత్తేజపరుస్తూనే ఉంటుంది. వారు చేసే ప్రతి ఆలోచన ఈ సమాజానికి పనికి వస్తుంది. ఈ సమాజంలోని వెనుకబడిన వర్గాలు, అత్యధిక జాతుల మంది ప్రభుత్వం ఏదో చేస్తే బ్రతకాలని, చదువుకోవాలని, కడుపు నిండా అన్నం తినాలని, ఒక మంచి ఇంట్లో ఉండాలని ఎవరైతే ఈ ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారో, ఈ 80 శాతం మంది ప్రజలు లేదా ఆ 20 శాతంలో కూడా వెనుకబడిన ఆర్థిక స్తోమతు లేని పేదవాళ్లకు ఈరోజున జగన్మోహన్ రెడ్డి గారు ఒక ఆసరాగా, ఒక ఆయుధంగా మనందరి చేతుల్లో పాశుపతాస్త్రంగా, మా అందరి జీవితాలను మార్చడానికి వచ్చిన ఒక మహనీయుడిగా చూస్తున్నారు. కాబట్టే ఈరోజున నారాచంద్రబాబు నాయుడు గారికి అన్ని ద్వారాలు మూసుకుపోయాయి. అధ్యక్షా, నారా చంద్రబాబు నాయుడు గారి జీవితం పూర్తిగా.... అధ్యక్షా, ఆయన మరలా ఏదో అయ్యి(ముఖ్యమంత్రిగా) ఈ సభలోకి తిరిగి వస్తాను అని చెప్పారు గానీ ఆయన మరలా ఈ సభలోకి రాడు. మరలా వచ్చే అవకాశమే లేదు. ఈరోజున ఆయన చేసిన శపథమే ఆయన తలపై పెట్టుకున్న భస్మాసుర హస్తంగా మారిపోయింది. ఆయన మరలా ఇక్కడకి రాడు. అధ్యక్షా, మా నియోజకవర్గంలో గడప గడపకు తిరుగుతున్నప్పుడు వారి గుండెల్లో కలిగే ఆనందం, వారి కళ్లల్లోకి చూసినప్పుడు మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారు రావాలని, జగన్మోహన్ రెడ్డి గారికే మా ఓటు అని, జగన్మోహన్ రెడ్డి గారు చల్లగా ఉండాలని, ఆయన్ని అడిగినట్లు చెప్పమని, జగన్మోహన్ రెడ్డి గారు ఎలా ఉన్నారని అడుగుతున్నప్పుడు మా ఒళ్లు జలదరించిపోయేది. గౌరవ ముఖ్యమంత్రి గారు పది కాలాలపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తే deprived peopleకి న్యాయం జరుగుతుంది కాబట్టి అణగారిన వర్గాల నుంచి వచ్చిన వారిగా శాసనసభ్యులుగా మేమందరం వారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం)ః అధ్యక్షా, దేవుడు మెచ్చిన, ప్రజలు మెచ్చిన ప్రజాస్వామ్య ఆలయంలో ఇంత మంచి టాపిక్ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి గురించి మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన భగవంతునికి, మీకు, మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి, ప్రజలకు, గౌరవ సభ్యులందరికి మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధే కాకుండా గత ప్రభుత్వంలో నాడు జరిగిన అన్యాయం, అధర్మం, నాడు చేసిన అన్ని రకాల ఆక్రమణలు వాటిని సంపూర్ణంగా తెలుసుకుని గౌరవ ముఖ్యమంత్రి జగనన్న గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు రైతులు, మహిళలు పడుతున్న బాధలు, ఇబ్బందులు, విద్యార్థులు చదువులేక పడుతున్న కష్టాలు, అన్ని వర్గాల వారు, అన్ని రంగాల్లో ఉన్నవారు కూడా నిరాశా, నిస్పృహలతో ఏమీ చేయలేని పరిస్థితుల్లో తాను

3700 పై చిలుకు కిలోమీటర్లు ప్రజా సంకల్ప యాత్ర చేస్తూ ప్రతి ఒక్కరి కష్టాలు తెలుసుకుని, ముఖ్యమంత్రి కాగానే, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే సంపూర్ణంగా బలహీన, బడుగు వర్గాలు 80 శాతం పైన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద ప్రజల తాలూకు కష్టాలను తీర్చడమే నా లక్ష్యం. వాళ్లను ఆనందపరచడమే నా ధ్యేయం. వాళ్ల కష్టాలను సుఖంగా మలచడమే నా కర్తవ్యమని ఆరోజు చేసిన వాగ్దానం సంపూర్ణంగా నెరవేర్చిన మహానుభావుడు మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని ఈ సభ ద్వారా మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పుడే నాకన్నా పెద్దలు, గౌరవ సభ్యులు చాలా చక్కగా అన్ని విషయాలు కూడా మాట్లాడారు. ఒక మహిళగా, ఒక అమ్మగా ప్రతి ఒక్కరికీ విద్య చాలా అవసరం. ప్రపంచమంతా విద్యతో ముందుకు వెళుతుంటే గత ప్రభుత్వం విద్యను పూర్తిగా రాజకీయంగా చేసి కేవలం ధనికులకే, వాళ్ల బిజినెస్‌లకి అనుగుణంగా ఉన్న చైతన్య, నారాయణ లాంటి సంస్థలతో మొత్తం మన విద్యా రంగాన్ని నడపాలని చూసిన సమయంలో మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన మరుక్షణమే 5 కోట్ల మంది ప్రజలు ఉండే ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరి అవసరాన్ని గమనించారు.

మ.2.00

నా బిడ్డ ఉన్నతమైన విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్తు పొందాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా వేలకోట్లు వెచ్చించి గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి పాఠశాలను బాగుచేసి, రన్నింగ్ వాటర్, వాష్ రూములు, ఫ్యాన్‌లు, లైట్‌లు, పిల్లలకు, టీచర్లకు కుర్చీలు మొదలైనవన్నీ సమకూర్చి, సూర్య నమస్కారం గురించి, క్రమశిక్షణ గురించి, సైంటిస్ట్ మొదలైన ఉన్నతమైన ఉద్యోగాల గురించి పాఠశాల గోడలపై ప్రత్యేకమైన డ్రాయింగ్‌లు వేయించడం ద్వారా ప్రతి ఒక్క విషయాన్ని తెలియపరుస్తూ నేడు విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులను మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకువచ్చారు. ఎప్పుడు ఎటువంటి ఆపద వస్తుందోనని బిక్కు బిక్కుమంటూ జీవించే పేద, బడుగు, బలహీన వర్గాలకు జగన్మోహన్ రెడ్డి గారు నేడు ఒక ఆశాజ్యోతి అని చెప్పవచ్చు. ప్రతి బిడ్డ బాగా చదువుకుని ఉన్నతస్థానం పొందాలనే మంచి ఉద్దేశంతో తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మ ఒడి పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బాల కార్మిక వ్యవస్థను ఏ ఒక్కరూ నిర్మూలించ లేకపోయారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక వంటి మంచి పథకాలను గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యారంగంలో ప్రవేశపెట్టడం ద్వారా బాల కార్మిక వ్యవస్థను సంపూర్ణంగా నిర్మూలించడం జరిగిందని ఈ సభ ద్వారా తెలియజేయడానికి నాకు చాలా గర్వంగా ఉంది. భారతదేశంలోనే బెస్ట్ సిఎంగా మన జగన్మోహన్ రెడ్డి గారు పేరు తెచ్చుకున్నారు. ప్రతి ఇంట్లో ఉన్న పిల్లలు తమ లక్ష్యాలు, గమ్యాలు చేరుకునే విధంగా ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాల వల్ల

ఆయనను ఒక లైఫ్ కోచ్‌గా సంబోధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మనం కష్టాల్లో ఉంటే ఆ కష్టాల నుంచి ఏవిధంగా గట్టెక్కాలో ఒక లైఫ్ కోచ్, ఒక దైవ దూత లేదా భగవంతుని బిడ్డ మాత్రమే చేయగలరు. ఇటువంటి గుణాలన్నీ మన జగన్మోహన్ రెడ్డి గారికి ఉండడం వల్ల ఒక మహిళగా, ఒక శాసనసభ్యురాలిగా, ఒక తల్లిగా ఆనందిస్తూ ఆయనకు ఈ సభ ద్వారా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పేదవారు గతంలో ఆరోగ్యం బాగా లేకపోతే ఇంట్లోనే కృశించి చనిపోయేవారు. జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ కార్డులను ఇవ్వడం జరిగింది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మేము గ్రామాల్లో పర్యటించే సమయంలో మేము ఎంతో ఆనందానుభూతిని పొందుతున్నాము. ఉదాహరణకు, ఒక ఇంటికి వెళితే ఆ ఇంటి ఇల్లాలు మాట్లాడుతూ నాకు ఇద్దరు ఆడపిల్లలు, ఒకటో, రెండో తరగతి కూడా చదివించలేని పరిస్థితి మాది. జగనన్న చలవ వల్ల మా ఇద్దరు పిల్లలు నేడు ఇంజనీరింగు విద్యను చదువుతున్నారని ఎంతో ఆనందంతో చెబుతున్నారు. ఆ పక్క ఇంటికి వెళితే, ఆ ఇంటి యజమాని మాట్లాడుతూ నాకు ఓరల్ కేన్సర్ వచ్చింది, నాకు పెద్ద ఆపరేషన్ చేయించి, రేడియేషన్ ఇప్పించి, కీమోథెరపీ అయిన తర్వాత కూడా ఆరోగ్య ఆసరా పథకం ద్వారా పెన్షన్ ఇస్తూ ఇంట్లో హాయిగా విశ్రాంతి తీసుకునే విధంగా జగనన్న చేస్తున్నారని, గౌరవ ముఖ్యమంత్రి గారిని పేద ప్రజలంతా ఒక మహానుభావుడిగా సంబోధించడం నేను గర్వంగా భావిస్తున్నాను.

అధ్యక్షా, కులం, మతం, పార్టీ అనేది చూడకుండా ప్రతి ఇంటి యజమానికి భరోసానిస్తూ, ఆ ఇంటి ఇల్లాలికి ఆసరా, చేయూత, అమ్మ ఒడి వంటి అనేక పథకాలను వర్తింపజేస్తూ విద్య అనే ఆయుధాన్ని పేద పిల్లలందరికీ అందజేస్తూ ఆ ఆయుధంతో ప్రజలంతా ఉన్నతమైన స్థానం పొందాలన్నదే మన జగనన్న గారి లక్ష్యం. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక వంటి మంచి పథకాలను గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యారంగంలో ప్రవేశపెట్టడం వల్ల గత మూడు సంవత్సరాల్లో 14 లక్షల మంది పిల్లలు ప్రయివేటు పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యారు. రాష్ట్రంలోని పేద పిల్లలకు మంచి విద్యను అందించడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా, ధైర్యం ఇచ్చిన జగనన్నకు ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏమాత్రం పక్షపాతం లేకుండా మనమంతా కొలిచే హంసవాహిని, చదువుల తల్లి, సరస్వతి దేవి, జ్ఞాన సంపద ప్రసాదిస్తున్న ఆ దేవిని ఇలవేల్పుగా

చేసి అష్టలక్ష్ముల ఆశీర్వాదం అయిన ఆహార భద్రత, ఆర్థిక భరోసా, మమకారం, ధైర్యం, ఆనందం ప్రతి ఇంట అందిస్తున్నారు. ప్రతి ఆడబిడ్డను మంచి ధ్యేయంతో, పరాక్రమంతో, సాహసంతో, దుష్టసంహారం చేయగలిగి, ఈ ప్రపంచంలో పురుషులతో సరిసమానంగా తయారయ్యే విధంగా చేస్తోన్న మహానుభావుడు జగన్మోహన్ రెడ్డి గారని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నాడు–నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఆసుపత్రులను కూడా ప్రక్షాళన చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుబిళ్ల కూడా దొరికేది కాదు. నేడు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లినా, ఒక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి వెళ్లినా మంచి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. కొవిడ్ వంటి మహమ్మారి కారణంగా ప్రపంచమంతా అల్లకల్లోలంగా మారినా మన రాష్ట్రంలో ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపకుండా ప్రతి ఇంటినీ ఆదుకుంటూ అద్భుతమైన వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇప్పటికే 40 నుంచి 50సార్లు ఫీవర్ సర్వేను నిర్వహించి ప్రతి ప్రాణాన్ని కాపాడిన జగనన్నకు మీద్వారా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.2.10

అంత గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. చంద్రబాబు నాయుడు, ఎల్లో మీడియా, ఆ దుష్ట చతుష్టయం కాని ఏ మాట మాట్లాడినా ఎటువంటి తప్పుడు ప్రచారం చేసినా మనం అవలంభిస్తున్న విధానాల వలన, ధర్మాన్ని నమ్మిన వాళ్లం కనుక భగవంతుడు వాళ్ల నాలుకకు చురకలు పెడతాడు, ప్రజలు ప్రతిపక్షాన్ని తిప్పి, తిప్పి కొట్టి సంపూర్ణ బహిష్కరణచేసి రాజకీయ సమాధి చేస్తారని నమ్ముతున్నానని ఈ సభ ద్వారా తెలియజేసుకుంటున్నాను. నాడు–నేడు అన్నది ఒక విద్యా, వైద్య రంగంలోనే కాదు అన్ని రంగాల్లో కనిపిస్తోంది. ఆనాడు అనుభవించిన కష్టాన్ని ఈనాడు ఎంతో ఆనందంతో, ఉత్సాహంతో, ధైర్యంతో, నమ్మకంతో పాలనను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి గారికి భగవంతుడు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జై జగన్ .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR. DEPUTY SPEAKER): విద్యా, వైద్య రంగంపై జరుగుతున్న నాడు–నేడు చర్చపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయంపై ఈ రోజు సభలో చర్చించుకుంటున్నాం. ఒక వైపున పాఠశాలలు, మరోవైపు హాస్పిటల్స్‌లో ఏ రకమైన మార్పులు చోటు చేసుకున్నాయి, గతంలో లేనిది ఈ రోజు ఉన్నది, ఎందుకు ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి, గత పాలకులు ఎందుకు పట్టించుకోలేదు అన్న ప్రశ్నలకు సమాధానం నాడు–నేడు పనులే.

ముందుగా విద్యా రంగంలో జరిగిన పలు మార్పులు, నాడు–నేడు గురించి మాట్లాడుకుందాం. మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా చదువుల విషయంలో చూస్తే.. ప్రస్తుతం 2022వ సంవత్సరంలో ఉన్నాం. 2040 సంవత్సరంలో చదువులు ఎలా ఉండబోతున్నాయి? ఆ చదువులకు తగ్గట్టుగా మన పిల్లల్ని ఎలా తయారు చేసుకోవాలి అనే విషయంపై ప్రపంచం అంతా ప్రణాళికలు వేసుకుంటుంది. కానీ అనుకోని విధంగా మన రాష్ట్రంలో ఇంకా 1950 నాటి విద్యా విధానాలను అవలంబిస్తున్నాం. ఆ విషయంపై దశాబ్దాలుగా పట్టించుకోలేదు. చదువుకోవడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు అని అభిప్రాయపడే, అర్థం కాని పరిస్థితులు ఈ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వరకు ఉన్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమాధానాలు వెతుకుతూ అడుగులు ముందుకు వేశాం. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను పాడు చేసి, కార్పొరేట్ పాఠశాలలకు మేలు చేసే గత పరిస్థితిని ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే బాధ అనిపిస్తోంది. మారుతున్న పోటీ ప్రపంచంలో మన పిల్లల్ని, మన పాఠశాలల్ని బాగు చేసుకుని ఈ వ్యవస్థను ఎలా బాగు చేయాలనే ఆలోచనతో అడుగులు ముందుకు పడ్డాయి. విద్యారంగం మీద ప్రభుత్వం చేస్తున్న ఖర్చుపై వస్తున్న కామెంట్స్ రకరకాలుగా వినిపిస్తున్నాయి. అది వారి తెలియనితనమని అనుకోవడం లేదు, రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నారని అనుకోవలసి వస్తుంది. చంద్రబాబు నాయుడు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5 అందరూ కలిసికట్టుగా చేసే చెడు ప్రచారంలో భాగంగా ఇటువంటి స్వరాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. విద్యారంగం, విద్యార్థుల చదువులపై పెట్టేది ఒక పెట్టుబడి. భవిష్యత్ సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకే ఈ పెట్టుబడులు పెడుతున్నాం. మారుతున్న ప్రపంచంలో మన పిల్లలు విజ్ఞానంతో నిలబడేందుకు పెట్టుబడి పెడుతున్నాం. అందుకే దీనిని Human Capital Investment అనాల్సి వస్తుంది. మన ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒక సారి గమనించినట్లైతే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్య, సీబీఎస్ఈ సిలబస్ లేకుండా, కనీస సదుపాయాలు లేకుండా చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగార్చి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో ముద్రించి ఇవ్వకపోవడం తోపాటు పాఠశాలలను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం వృథా అన్న భావన కలిగించేలా ప్రభుత్వ పాఠశాలే లేకుండా చేయాలన్న దుర్బుద్ధితో తనకు కావల్సిన కార్పొరేట్ విద్యాలయాలను ప్రోత్సహించేందుకు అడుగులు పడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు మరుగుదొడ్లు లేని కారణంగా విద్యకు దూరం అవుతున్నారన్న విషయం తెలుసుకోలేకపోయారు. ఉన్న మరుగుదొడ్లకు మరమ్మతులు చేయడం, మరుగుదొడ్లు లేని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మిద్దామన్న కనీస ఆలోచన ఎన్నడూ గత ప్రభుత్వం చేయలేదు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

విద్యార్థులు కూర్చునేందుకు కావలసిన బల్లలు, కుర్చీలు, ఫ్యాన్లు, మంచినీళ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, చివరకు త్రాగేందుకు మంచినీరు కూడా అందుబాటులో లేకుండా ప్రభుత్వ పాఠశాలలు గత ప్రభుత్వంలో ఉండేవి. అంటే అక్కడ ఏమీ ఉండవు అన్న భావన తల్లిదండ్రుల్లోనూ, విద్యార్థుల్లోనూ ఆనాడు ఉండేది. ఇటువంటి కారణాల చేత విద్యకు దూరమౌతున్న, బడి మానేసిన విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా కూడా, ఇబ్బందుల్ని అధిగమించాలి, విద్యారంగంలో మార్పులు అవసరం అన్న కనీస ఆలోచన గత ప్రభుత్వానికి ఏనాడూ కలగనే లేదు. అటువంటి అధ్వాన్నమైన పరిపాలన గత ప్రభుత్వంలో చూశాం.

మ.2.20

అప్పట్లో స్కూల్స్ ఎలా ఉండేవో, ఇప్పుడు దేవుని దయతో, మంచి ఆలోచనలతో, మనం మంచి మార్పులు తీసుకొని వస్తూ స్కూల్స్ ఎలా ఉన్నాయన్నది ఒకసారి గమనించినట్లయితే, కొన్ని కొన్ని ఉదాహరణలు చూపిస్తాను.

(సభలో ఉన్న స్క్రీన్లలో నారావారి పల్లెలో ఎంపీపీ స్కూల్ నాడు ఏ విధంగా ఉంది, నేడు ఏవిధంగా ఉందో ప్రదర్శించారు)

గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారే ముఖ్యమంత్రి, ఆయన సొంత ఊరు నారావారి పల్లె. మనం అధికారంలోకి రాకముందు వరకు ఆయన సొంత ఊరు నారావారి పల్లెలో స్కూల్స్ ఎలా ఉన్నాయన్నది ఒకసారి గమనిస్తే ఇది ఎంపీపీ స్కూల్, నారావారి పల్లెలో నాడు, అంటే మనం అధికారంలోకి రాక మునుపు, ఆ రకంగా ఉంది. ఆ టాయిలెట్లు, స్కూల్స్ ఎలా ఉన్నాయో ఒకసారి గమనించండి. ఇదే నారావారి పల్లెలో నేడు ఎలా ఉందో ఒకసారి గమనిద్దాము. (సభలో ఉన్న స్క్రీన్ వైపు చూసి వివరిస్తూ) అదే నారా వారి పల్లెలో నేడు ఉన్న స్కూలు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కారిడార్ చూసినా, వరండా చూసినా, టాయిలెట్లు చూసినా, క్లాస్‌రూమ్స్ చూసినా, క్లాస్‌రూమ్స్‌లోని ఫర్నిచర్ చూసినా, రన్నింగ్ వాటర్ చూసినా, చివరికి కాంపౌండ్ వాల్, పెయింటింగ్స్ చూసినా, అంతెందుకు అధ్యక్షా. నారావారిపల్లె గురించి కాస్త పక్కన పెడదాము. చంద్రబాబునాయుడిగారి సొంత నియోజకవర్గం కుప్పం తీసుకుందాము. కనీసం కుప్పంలో నాడు-నేడు ఎలా ఉన్నాయనేది చూద్దాము.

(సభలో ఉన్న స్క్రీన్ వైపు చూసి వివరిస్తూ) ఇది కుప్పం మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల అది "నాడు", ఎక్స్‌టీరియర్‌కు సంబంధించి ఇది "నేడు".

(అధికార పార్టీ సభ్యుల బల్లలు చరిచారు)

నెక్ట్స్ ఫొటో చూపించండి. టాయిలెట్లు. "నాడు" చూస్తే కనీసం టాయిలెట్లలోకి ఎవరూ వెళ్లేటట్టు కూడా లేదు. ఈ రోజు టాయిలెట్లు ఇటువైపు "నేడు"లో కనిపిస్తున్నాయి. చక్కని టాయిలెట్లు, వెళ్లడానికి ఏ మాత్రం కూడా సంకోచించాల్సిన అవసరం లేకుండా కనిపించే టాయిలెట్లు. పోనీ, ఇదే కుప్పం నియోజకవర్గంలో ఇంకా రెండు, మూడు ఫొటోలు చూద్దాం. మిగతా స్కూల్స్ ఎలా ఉన్నాయని చూస్తే, ఇది శాంతిపురం స్కూల్, అది నాడు – ఇది నేడు, ఇంకా కొన్ని ఫొటోలు చూపించండి.

ఒకసారి గమనించినట్లయితే ప్రతి అడుగులోనూ మార్పు అనేది ఎంత ప్రస్ఫుటంగా కనిపిస్తుందనేది ఆ ఫొటోలే క్లియర్‌గా చెబుతాయి. ఇలాంటి మార్పులేవీ చేయకుండా మన స్కూల్స్‌ను ఈ మాదిరిగా ఎందుకు గాలికి వదిలేశారన్నది మనమంతా ప్రశ్నించాల్సిన అంశం. ఎవరి ప్రయోజనాల కోసం మన ప్రభుత్వ బడులన్నీ గాలికి వదిలేశారు, దెబ్బ తీశారని ప్రశ్నించాలి. ఎందుకు ఇలా జరిగిందని మనమంతా ఆలోచన చేయాలి.

అధ్యక్షా, పేద, బడుగు, బీసీ, గిరిజనులు, మైనారిటీల పిల్లలు తరతరాలుగా పేదరికాన్ని తమ భుజాల మీద మోసుకుంటూ చిన్న చిన్న పనులు మాత్రమే చేసుకుంటూ, అలాగే పేదరికంలో మిగిలిపోతున్న వీరి పరిస్థితుల మీద తిరుగుబాటుగా విద్యా విధానంలో మనం మార్పులు తీసుకొచ్చామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

బహుశా, కొద్ది మినహాయింపులు ఉంటే ఉండొచ్చేమో గానీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఈ సామాజికవర్గాలవారంతా స్వాతంత్ర్యం వచ్చిన 70సంవత్సరాల తరవాత కూడా ఆర్థిక, సామాజిక కారణాల వల్ల తమ పిల్లలను ఇంగ్లీషు మీడియంలో చదివించలేకపోతున్నారు.

అధ్యక్షా, ఒక విషయం గమనించినట్లయితే, ప్రపంచమంతా ఇంగ్లీషు మీడియం వైపు అడుగులు వేస్తున్నా, ఇక్కడ ఆ దిశగా అడుగులు వేయలేని పరిస్థితుల్లో ఉండగా మన ప్రభుత్వమే దగ్గరుండి అడుగులు వేయించే విధంగా చేస్తోన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. వచ్చే తరం పిల్లలకు నాణ్యమైన అభివృద్ధి వైపు అడుగులు వేయించే విధంగా, వారి చదువులు వారి చేతికి అందేలా

చేయగలిగితే ప్రతి ఇంటా వెలుగులు నిండి, పేదరికం నుంచి బయటకు వచ్చే అవకాశాలు మెరుగవుతాయి.

అధ్యక్షా, Right to Education అన్నది కేవలం ఒక నినాదంగా కాకుండా, Right to Engish Education, Right to Higher Education.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇవి రెండూ వాళ్లకు అందుబాటులోకి తీసుకొచ్చి, వాళ్లందర్నీ గొప్పగా చదివించే బాధ్యతను మనందరి ప్రభుత్వం తీసుకుందని ఈ సందర్భంగా సగౌరవంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మూడు సంవత్సరాలుగా ఇదే మనం అనుసరిస్తోన్న “విద్యా విధానం” అని సగౌరవంగా తెలియజేస్తున్నాను. విద్యా రంగంలో ఇలాంటి గొప్ప మార్పుల్లో భాగమే “మన బడి – నాడు–నేడు” కార్యక్రమం. మన బడి– నాడు–నేడు ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో 12 రకాల మార్పులు చేశాము. ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా నాడు–నేడు కార్యక్రమం జరిగిన తరవాత ఈ 12 రకాల మార్పులు స్పష్టంగా కనిపించాలని ఆదేశాలు ఇచ్చాను. నాడు–నేడు అయిన తరవాత ఎలాంటి మార్పులు ఆ బడుల్లో జరిగాయో ప్రస్ఫుటంగా కనిపించాలని క్లియర్‌కట్‌గా డిఫైన్ చేసి ఆదేశాలిచ్చాను.

అధ్యక్షా, ప్రతి స్కూల్‌లో (1) మంచి టాయిలెట్లు (2)మంచి నీటి సరఫరా, క్లీన్ డ్రింకింగ్ వాటర్ (3) చిన్నా పెద్ద మరమ్మతులు ఏవైనా ఉంటే చేయించడం, (4) విద్యుదీకరణ, ట్యూబు లైట్లు, ఫ్యాన్లు ప్రతి క్లాస్‌రూమ్‌లో అందుబాటులోకి తీసుకురావడం, (5) విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రతి క్లాస్‌రూమ్‌లో, ప్రతి స్టాఫ్ రూమ్‌లో మంచి ఫర్నీచరు ప్రొవైడ్ చేయడం, (6) ప్రతి క్లాస్ రూమ్‌లో గ్రీన్ చాక్ బోర్డులు కచ్చితంగా ఉండేటట్లు చూడడం, (7) స్కూల్ బిల్డింగ్‌ను నీట్‌గా, మళ్లీ పెయింటింగ్ వేయించి కొత్తదిగా పెట్టడం, (8) ఇంగ్లీషు ల్యాబ్ ఏర్పాటుచేయడం, (9) కాంపౌండ్ వాల్ కచ్చితంగా నిర్మించడం, (10) మంచి కిచెన్ షెడ్ నిర్మించడం, (11) అవసరం మేరకు అదనంగా తరగతి గదులు నిర్మించడం, (12) నాడు–నేడు అయిన ప్రతి క్లాస్ రూమ్‌లోనూ డిజిటల్ లెర్నింగ్ బోర్డులను తీసుకురావడం Interactive Flat Panels (IFP) అంటే, ప్రతీ క్లాస్‌రూమ్ డిజిటలైజ్ చేయడం, ఇలా 12 రకాల అంశాలు నాడు–నేడులో ఉండాలని దిశానిర్దేశం చేశాము.

అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,000పైగా ప్రభుత్వ విద్యా సంస్థలతోపాటు ప్రీ–ప్రైమరీలుగా, ఫౌండేషన్ స్కూల్స్‌గా మారుతోన్న అంగన్‌వాడీలను, హాస్టల్స్‌ను కూడా “మన బడి–నాడు–నేడు” కార్యక్రమంలో భాగంగా తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, మన బడి నాడు–నేడు ద్వారా మొత్తం 57,000స్కూల్స్, హాస్టల్స్‌కి సంబంధించి పూర్తిగా రూపురేఖలన్నీ మారుతున్నాయి.

మ.2.30

అధ్యక్షా, ఇవి మూడు దశల్లో చేపడుతున్నాము. ఇందుకోసం మన ప్రభుత్వం అక్షరాలా 16,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

తొలి దశలో భాగంగా, 15,715 స్కూల్స్‌లో 3,700 కోట్ల రూపాయల వ్యయంతో, సమూలమైన మార్పులు ఇప్పటికే తీసుకొచ్చాము. మొదటి ఫేజ్‌లో నాడు–నేడు కార్యక్రమం పూర్తయిన 15,715 స్కూల్స్‌లో, చివర 12వ ఐటమ్‌గా, డిజిటల్ లెర్నింగ్ కోసం Interactive Flat Panels (ఐఎఫ్‌పి) కూడా పెడుతున్నాము. మళ్ళీ స్కూల్స్ తెరిచే సమయానికి అంటే జూన్ కల్లా ఈ 15,715 స్కూల్స్‌లో ప్రతి క్లాస్‌రూమ్‌లో డిజిటలైజేషన్ పూర్తి అయ్యి సిద్ధంగా ఉంటాయి. నాడు–నేడు, మన బడి రెండవ దశ క్రింద అక్షరాలా మరో 22,344 స్కూల్స్‌ను ఈ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఇందులో యూనిక్ స్కూల్స్ 16,911. అంటే ఈ స్కూల్స్ అన్నింటిలో కూడా 8,000 కోట్ల రూపాయల వ్యయంతో సకల సదుపాయాలతో పూర్తిగా మళ్ళీ నాడు–నేడు కార్యక్రమం రెండవ దశకు శ్రీకారం చుట్టడం మొదలుపెట్టాము. స్కూల్స్‌లో కేవలం సదుపాయాలు కల్పించడమే కాకుండా, వాటి నిర్వహణ మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, మనం ఇంత ఖర్చు పెట్టి స్కూల్స్ కడుతున్నాము, ఎన్నో మార్పులను తీసుకొస్తున్నాము. వీటిని మనం మెయిన్‌టెయిన్ చేయలేకపోతే ఈ స్కూల్స్ అన్నీ మళ్ళీ పాత పరిస్థితికే వచ్చేస్తాయి. కాబట్టి, ప్రతి స్కూల్‌లో టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్, స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్ అని క్రియేట్ చేసి, వాటి నిర్వహణ కోసం పెట్టే దిశగా అడుగులు వేశాము. మన స్కూల్స్‌లో ఉన్న టాయిలెట్స్, యూరినల్స్, వాష్‌బేసిన్స్‌ని, పరిశుభ్రంగా మెయింటెయిన్ చేయడం కోసం ఈ టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌తో చేస్తున్న కార్యక్రమం. స్కూల్స్ నిర్వహణకు ఈ తరహాలో ప్రత్యేకంగా నిధి ఏర్పాటు చేయడం దేశంలోనే ఇది తొలిసారి అని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా.. దీని కోసం అమ్మ ఒడిలో మనం ఇచ్చే రూ.15,000ల నుంచి రూ.1000లు ఇవ్వవలసినదిగా, బడికి పిల్లలను పంపిస్తున్న ప్రతి అమ్మకు, అక్కకు, చెల్లెమ్మకు చెప్పడం జరిగింది. మన పిల్లలు వెళ్ళే

బడులలో టాయిలెట్స్ బాగా ఉంచేందుకు, అవి బాగోలేకపోతే ప్రశ్నించే హక్కు వాళ్లకు ఉండేందుకు, అమ్మ ఒడి నుంచి ఒక వెయ్యి రూపాయలు కేటాయించండి అని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఆ మేరకు, గడచిన రెండేళ్లుగా టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ క్రింద రూ.448 కోట్ల రూపాయలు ప్రతీ యేటా కలెక్ట్ చేయడం జరుగుతోంది. అధ్యక్షా.. ఈ పాఠశాలల, కళాశాలల టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచడం కోసం, రాష్ట్ర వ్యాప్తంగా 44,968 స్కూళ్ళు, కాలేజీలను టేకప్ చేసి, వీటిలో 47,000 మంది ఆయాలకు 6000 రూపాయల గౌరవ వేతనం ఇస్తూ, దానితో పాటు వారికి గ్లౌజెస్, క్లీనింగ్ మెటీరియల్ మొదలైనవన్నీ అందజేయడం జరిగింది.

ఇక స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్... స్కూల్ భవన నిర్వహణ కోసం ఈ నిధి గురించి కూడా అమ్మ ఒడి నుంచి డబ్బులు ఇవ్వమని అమ్మలకు, అక్క చెల్లెమ్మలకు చెప్పడం జరిగింది. ఇంతింత డబ్బులు పెట్టి మనం స్కూల్స్‌ని బాగుచేసుకుంటున్నాము. మన స్కూల్స్‌లో చిన్న చిన్న రిపేర్లు వచ్చినప్పుడు మనం పట్టించుకోకపోతే, అవి పెద్దవి అవుతాయి. ఆ తరువాత స్కూల్స్ మళ్ళీ పాత పరిస్థితులకే వస్తాయి. ఈ స్కూల్స్‌ని మనం ఓన్ చేసుకోవాలి, ఇవి బాగా ఉండేలా మనం చూసుకోవాలి, దీని కోసం మరొక వెయ్యి రూపాయలు అమ్మ ఒడి నుంచి కేటాయించాల్సిందిగా రిక్వెస్ట్ చేశాము. ఈ ఏడాది నుంచి ఆ నిధిని సేకరిస్తుండగా, మొత్తం 450 కోట్ల రూపాయలు ఈ నిధి కోసం జమ చేయడం జరిగింది. ఈ మొత్తంతో స్కూల్స్‌లో అవసరమైన చిన్న చిన్న మరమ్మతులన్నీ అప్పటికప్పుడే చేసుకోవడానికి ఈ డబ్బులు ఉపయోగపడతాయి. ఒక సామెత కూడా ఉంది అధ్యక్షా– A stitch in time saves nine అని. అంటే సమయానికి ఒక కుట్టుతో పోయేది, ఆ కుట్టును వేయకుండా వదిలేస్తే, అది పెద్దదై తొమ్మిది కుట్లు అక్కడే వేయాల్సి వస్తుందని. కాబట్టే... A stitch in time saves nine అని అప్పటికప్పుడు మరమ్మతు చేసుకోవడానికి ఈ స్కూల్ మెయిన్‌టెనెన్స్ ఫండ్ ఉపయోగపడుతుంది. మన స్కూల్స్ ఎప్పుడూ కొత్తగా ఉంటాయనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఈ బాధ్యతను స్కూల్స్‌లో మన పిల్లలకు సంబంధించిన పేరెంట్స్ కమిటీకి, హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నాము. గ్రామాలలో ఉన్న గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పర్యవేక్షణను కూడా వీరికి అదనంగా కల్పించడం జరిగింది. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలని, విద్యా రంగంలో విప్లవాత్మకమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ముఖ్యంగా మనం అమలు చేస్తున్న పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఏదైతే ఉందో, విద్యా దీవెన, పిల్లలకు హాస్టల్ మెస్ ఖర్చుల క్రింద 20,000 రూపాయల వరకు ఇచ్చే వసతి దీవెన.. వీటన్నిటి వల్లా 18 నుంచి 23 సంవత్సరాల వయస్సులో కాలేజీల్లో చేరే వాళ్ళ

సంఖ్య.. ఈ సంఖ్యను Gross Enrolment Ratio అంటారు అధ్యక్షా.. ఈ రేషియో పెరిగే విధంగా ప్రతి అడుగు ముందుకు వేస్తున్నాము. చిన్న పిల్లవాడి దగ్గర నుంచీ, కాలేజీ పూర్తి అయ్యే దాకా ప్రతి పిల్లాడిని, ప్రతి పాపని చెయ్యి పట్టుకుని నడిపించే కార్యక్రమం చేస్తున్నాము. ఈ Gross Enrolment Ratio ఎందుకు ముఖ్యమంటే అధ్యక్షా.. మామూలుగా BRICS దేశాలతో మనం పోల్చుకుంటూ ఉంటాము. మన మాదిరి గానే ఉన్న మిగిలిన దేశాలతో పోల్చుకుని మనం ఎక్కడ ఉన్నామో చూసుకుంటూ ఉంటాము. Brazil, Russia, India, China and South Africa ఇలాంటి దేశాలన్నిటినీ కలిపి BRICS అంటారు. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే, 18 నుంచి 23 సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్న పిల్లలు బ్రెజిల్‌లో 55%, రష్యాలో 86%, చైనాలో 58% మంది కాలేజీల్లో చేరుతున్నారు. కానీ, మన ఇండియాలో మాత్రం ఇది కేవలం 29% మాత్రమే ఉంది. 2035 సంవత్సరం వచ్చేసరికి ఎట్టి పరిస్థితుల్లోనూ కనీసం దీనిని 70 శాతానికి కచ్చితంగా తీసుకువెళ్ళాలనే దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తున్నాము.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అలాగే మనం ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు గురించి.. ఇప్పుడు నేను హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి చెప్పాను. అలాగే ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి కూడా ఆలోచన చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పడానికి మరొక ఉదాహరణ...

మ.2.40

టేబుల్‌ను కూడా ఒకసారి చూపించండి.

(స్క్రీన్‌పై గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోకు సంబంధించిన డేటాను సభలో ప్రదర్శించారు)

ప్రైమరీ ఎడ్యుకేషన్ అంటే ఎంతమంది పిల్లలు ప్రైమరీ క్లాస్‌లలో 1-5వ తరగతి వరకు చేరుతున్నారు? అక్కడ Gross Enrollment Ration(GER) ఎంత అని ఒకసారి గమనించినట్లైతే, ఇది Ministry of Education, Government of India, Ministry of Human Resources Development, Department of School Education of Literacy Statistics Division, 2018లో పబ్లిష్ చేసిన డేటా. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి, ఈ డిపార్ట్‌మెంట్ 2018లో పబ్లిష్ చేసిన డేటా ఒకసారి చూస్తే ఆశ్చర్యం కలిగించిన విషయం ఏమిటో తెలుసా? 2015-16 సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రం ఎలా ఉందని చూపించారు. ప్రైమరీ స్కూల్స్‌లో చేరే గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో మనది 84.48శాతం కనిపిస్తోంది. ఆశ్చర్యం ఏమిటంటే 2018లో 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు అంటే మొత్తం 36 లో ఆంధ్రరాష్ట్రం 29 రాష్ట్రాలలో చివరలో ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే మనది

అన్నిటికన్నా తక్కువగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాలు 84.48శాతం కన్నా తక్కువ ఏమీ లేవు. ఆంధ్రరాష్ట్రం 29 రాష్ట్రాలలో చివరి స్థానంలో ఉంది. మనం కొద్దిగా ఎవరికన్నా మెరుగ్గా ఉన్నామంటే అవి కేంద్రపాలిత ప్రాంతాలు. చండీఘర్, దాద్రా అండ్ నగర్ హవేలి, డామన్ అండ్ డయ్యు, లక్షద్వీప్ ఈ దీవుల కన్నా మనం ఎక్కువ ఉన్నాం. రాష్ట్రాలతో పోల్చుకుంటే we are the least. ఇటువంటి దారుణమైన పరిస్థితిల్లో మనం ఉన్నాం అని చెప్పే డేటా. ఇలాంటి పరిస్థితుల్లో విప్లవాత్మకమైన చర్యలు ఎంత అవసరమో మనందరికీ తేటతెల్లమవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో మన ప్రభుత్వం రావడం, నాడు-నేడుతో పాటు, పేద పిల్లలు, తల్లిదండ్రుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ బడులకు మళ్లీ వైభవం తీసుకొచ్చేందుకు మన ప్రభుత్వం విప్లవాత్మక అడుగులు వేసింది. అందులో ఒక గొప్ప విప్లవాత్మక అడుగు “అమ్మ ఒడి”.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, తన పిల్లలను చదివించేందుకు అమ్మకు మన ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం. ఇంతకుముందు మనం చూసిన లెక్కలు ప్రైమరీ స్కూల్‌కి సంబంధించినవి. ఆ చిన్న చిన్న పిల్లలు బడులు ఎందుకు వెళ్లడం లేదనే దానికి పరిష్కారం ఏమిటంటే ఆ “అమ్మ ఒడి”. దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు. మన రాష్ట్రంలో మాత్రమే ఈ పథకం ఉంది. పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి కూడా ప్రతి సంవత్సరం రూ.15,000లు ఆర్థిక సహాయం చేస్తూ, ఆ పిల్లలను తల్లులు కచ్చితంగా బడికి పంపిస్తే, 75శాతం హాజరు నమోదు అయితే ఆ తల్లులకు ప్రతి సంవత్సరం రూ.15000లు ప్రోత్సాహం కింద ఇచ్చే పథకమే “అమ్మ ఒడి” పథకం. ఈ పథకం ద్వారా గత మూడు సంవత్సరాలుగా 84 లక్షల మంది పిల్లలకు తద్వారా 44.5లక్షల మంది తల్లులకు మేలు జరిగింది. ఇందుకోసం ఈ మూడు సంవత్సరాలలో మన ప్రభుత్వం రూ.19,617కోట్లు కేవలం ఈ ఒక్క పథకం కోసమే ఖర్చు చెయ్యడం జరిగింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, రెండవది ఇదే విధంగా విప్లవాత్మకమైన మార్పులలో భాగంగా విద్యా రంగాన్ని పైకి తీసుకొచ్చే మరో అడుగు “గోరుముద్ద”. ఈ పథకం ద్వారా రోజుకొక మెనూతో పిల్లలకు మధ్యాహ్న భోజనంలో మంచి పౌష్టికాహారం అందించే కార్యక్రమం చేస్తున్నాం. రోజుకు ఒక మెనూతో పిల్లలందరికీ ఒక వైపు మంచి భోజనం అందిస్తూనే, మరొకవైపు వంట చేసి వడ్డించే ఆయాలకు గతంలో రూ.1000లు మాత్రమే గౌరవ వేతనం ఇస్తే, 8 నెలలకు పైగా సరకుల బిల్లులు, ఆయాల బిల్లులు గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లు పెట్టిన పరిస్థితులు ఉన్నాయి. అటువంటి పరిస్థితులు మారాలి. ఆ అన్నం వండించే ఆయాలు చిరునవ్వుతో ఉంటే పిల్లలకు మంచి భోజనం పెడతారనే ఉద్దేశంతో వెయ్యి

రూపాయలను కాస్తా మూడు వేల రూపాయలకు ఆగస్టు, 2019 మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాతనే పెంచడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఒకసారి గమనించినట్లైతే ఈ గోరుముద్ద పథకానికి సంవత్సరానికి రూ.450కోట్లు కూడా ఖర్చు పెట్టడానికి మనసు రాని గత ప్రభుత్వ హయాం నుంచి ఈ రోజు ఈ పథకానికి సంవత్సరానికి ఏకంగా మనం రూ.1800కోట్లు ఖర్చు చేస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దీనిని మానిటర్ చెయ్యడం కోసం ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను, ఆ ఐఏఎస్ ఆఫీసర్ కింద మళ్లీ నలుగురు ఆఫీసర్లను, వాళ్ల కింద మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ఒక పెద్ద యంత్రాంగాన్ని పెట్టి ఇవన్నీ క్లియర్‌గా మానిటర్ చేస్తున్నాము.

ఇక మూడవది. ఈ విప్లవాత్మకమైన నాడు-నేడులో భాగంగా విద్యా రంగంలో మార్పుకు శ్రీకారం చుడుతూ మరో ముందడుగు “విద్యా కానుక”. ఈ విద్యా కానుక కింద స్కూల్లో చేరే ప్రతీ పిల్లవాడికి ఒక మంచి స్కూల్ బ్యాగ్, మూడు జతల యూనిఫామ్, కుట్టు కూలీ, బెల్ట్, ఒక జత షూస్, రెండు జతల సాక్స్, బైలింగ్వల్ టెక్స్ట్‌బుక్స్, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, ఇంగ్లీష్ టు తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీతో ఇవన్నీ కలిపి ఇచ్చే కార్యక్రమం. వీటికి దాదాపు రూ. 886కోట్లు ఖర్చు చేస్తూ, మరొకవైపున విద్యా కానుకలో భాగంగా 8వ తరగతిలో చేరుతున్న ప్రతీ పిల్లాడికి, పాపకు ట్యాబ్‌లు అందుబాటులోకి తీసుకొస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మొత్తం 4,70,000 మంది పిల్లలకు, దాదాపు 50,000మంది టీచర్లకు 5,18,000ట్యాబ్‌లు నవంబర్ చివరి వారంలో ఈ కార్యక్రమాన్ని కూడా మనం ప్రారంభిస్తాము. వాళ్లందరికీ ట్యాబ్‌లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. Tabsలో specifications ఏవైతే అడిగామో ఇవే స్పెసిఫికేషన్స్‌తో ట్యాబ్ ధర ఎంత అని ఒకసారి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఇటువంటి ఈ-కామర్స్ వెబ్‌సైట్స్‌లోకి వెళ్లి చూస్తే దీని ధర రూ.16,000 లేదా రూ.16,500లుగా కనిపిస్తుంది.

మ.2.50

అధ్యక్షా, ట్యాబ్స్ కోసం మనం రివర్స్ టెండరింగ్ చేయించి, రివర్స్ టెండరింగ్ ఒకటే కాకుండా మూడు సంవత్సరాల పాటు వారంటీ ఇచ్చేలా, ఆ వారంటీ పీరియడ్‌లో బ్యాటరీ అవసరమైతే రీప్లేస్ కూడా చేసే విధంగా, ఇదేకాక ట్యాబ్ చెడిపోతే గ్రామ సచివాలయంలో ఇస్తే వారం రోజుల్లోనే దానిని తిరిగి రీప్లేస్ చేసేలా ఇవన్నీ యాడ్ చేసి మనం టెండర్లు పిలిస్తే మనకు రూ.12,840/-కు ఆఫర్ వచ్చింది.

అంటే విద్యా కానుకలో భాగంగా 8వ తరగతిలో చేరే ప్రతి పిల్లవాడికి రూ.12,840/-లతో ఈ ట్యాబ్‌ని ఇస్తున్నాము. దీనికోసం మరో రూ.665 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 8వ తరగతిలో చేరే ఈ పిల్లలందరూ 2025లో సిబిఎస్‌ఈ బోర్డు పరీక్ష రాస్తారు. సిబిఎస్‌ఈ పరీక్ష రాసేందుకు ఈ పిల్లల్ని, టీచర్లని సన్నద్ధం చేసేందుకు ట్యాబ్స్ చాలా ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఈ ట్యాబ్స్ తీసుకుని రావడం, ఈ ట్యాబ్స్‌తోపాటు బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకోవడం, ఇంటరాక్టివ్ కంటెంట్ అంతా బైజూస్ సంస్థ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాం. బడిలో ఏ రకంగా అయితే టీచర్ ఉంటారో, ఆ టీచర్‌తోపాటు ఇంటి దగ్గర అందుబాటులో ఉండే టీచర్, అన్ని సబ్జెక్టులలో సందేహాలు తీర్చే టీచర్‌గా ఈ బైజూస్ పాఠాలు ఉపయోగపడాలని ఈ యాప్‌ని మార్కెట్ నుంచి ప్రైవేట్‌గా కొనుగోలు చేస్తే ప్రతి పిల్లవాడికి దాదాపుగా రూ.20,000 నుంచి రూ.24,000లు ఖర్చవుతుంది. ఈ యాప్‌ని ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మన పిల్లలందరికీ ఇంటి దగ్గరే టుటోరియల్స్ ఉండేలా సన్నద్ధం చేస్తున్నాం. ఈ యాప్‌ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఉచితంగా ఇస్తున్నాము.

అధ్యక్షా, విద్యా కానుక పథకం ద్వారా దాదాపు 44 లక్షల మంది పిల్లలకు మేలు జరుగుతున్నది. ఒకసారి గమనిస్తే 2018-19లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు 37,20,988 మంది. ఈ లెక్కన 2021-22లో మన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల సంఖ్య 44,29,560 మంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో ప్రభుత్వం మీద, పరిపాలన మీద కాన్ఫిడెన్స్ పెరిగి పిల్లలు సైతం 37 లక్షల నుంచి 44 లక్షలు పెరిగిన ఉదాహరణ మన రాష్ట్రంలో ఈ రోజు చూస్తున్నాం. విద్యా కానుక ద్వారా ఇప్పటికే రూ.2324 కోట్ల ప్రయోజనం విద్యార్థులకు కలుగుతుండగా ఇప్పుడు చెప్పినట్లుగా ట్యాబ్స్ ద్వారా ఈ సంవత్సరం రూ.886 కోట్లతో మళ్లీ విద్యా కానుకను వచ్చే సంవత్సరానికి ఇవ్వనున్నాం. ఈ ట్యాబ్స్‌ను నవంబరు నెల చివరి వారంలో ఇవ్వనున్నాం.

విద్యా రంగంలో నాడు-నేడు ద్వారా గొప్ప మార్పును తీసుకొస్తున్న కార్యక్రమం “జగనన్న విద్యా దీవెన”. ఇది హయ్యర్ ఎడ్యుకేషన్‌లో చదువుతున్న పిల్లలకు తోడుగా చేస్తున్న ఒక గొప్ప కార్యక్రమం. అప్పట్లో నాన్నగారి హయాంలో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటును మనం చూశాం. నాన్నగారు చనిపోయిన తరువాత పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వాలన్న ఆలోచన ఏ ఒక్కరూ చేసిన పాపాన పోలేదు. ఆ పథకాన్ని నీరుగార్చే విధంగానే అడుగులు పడ్డాయి. ఆ పరిస్థితులన్నీ పూర్తిగా మారుస్తూ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించేట్లుగా, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇచ్చే విధంగా “విద్యా దీవెన” పథకాన్ని తీసుకొచ్చి 24,74,000 మంది పిల్లలకు ప్రయోజనం కలుగజేస్తూ ఇందుకోసం రూ.8365 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నాం. ప్రతి కాలేజీకి ఎక్కడా

ఆలస్యం లేకుండా క్వార్టర్ అయిన వెంటనే తదుపరి క్వార్టర్ ముగియకముందే ప్రీవియస్ క్వార్టర్‌కు సంబంధించి డబ్బులు ఇచ్చే కార్యక్రమం కూడా జరుగుతున్నది. ఇదొక్కటే కాదు. గత ప్రభుత్వం 2016–17, 2017–18, 2018–19కి సంబంధించి అరియర్స్ రూ.1777 కోట్లు కూడా మన ప్రభుత్వమే ఇచ్చింది.

అధ్యక్షా, నాన్నగారు ఒక అడుగు వేస్తే మనం రెండు అడుగులు వేస్తాము, నాలుగు అడుగులు వేస్తామని చెప్పినట్లుగానే “వసతి దీవెన” అనే గొప్ప పథకాన్ని దీనికి యాడ్ చేశాము. ఇంజనీరింగ్, డిగ్రీ, మెడిసిన్ చదువుతున్న పిల్లలకు సంవత్సరానికి రూ.20,000ల చొప్పున, పాలిటెక్నిక్ చదివే పిల్లలకు రూ.15,000లు, ఐటిఐ చదువుతున్న పిల్లలకు రూ.10,000ల చొప్పున రెండు దఫాల్లో ఇచ్చేట్లుగా ఒక గొప్ప కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము. ఈ వసతి దీవెన పథకం వలన 18,77,000 మందికి ప్రయోజనం కల్పిస్తూ రూ.3349 కోట్లు ఇప్పటికే ఇచ్చాము. వసతి దీవెన, విద్యా దీవెన పథకాల వల్ల ఇప్పటి వరకూ ఈ మూడు సంవత్సరాల్లో రూ.11,715 కోట్లు ఖర్చు చేశాము. ఇదొక్కటే కాకుండా డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సుల కరికులమ్‌లో మార్పులు తీసుకొచ్చి జాబ్ ఓరియంటెడ్‌గా చేశాము. మ్యాండేటరీ ఇంటర్న్‌షిప్ కూడా తీసుకొచ్చాము. క్రెడిట్ ట్రాన్స్‌ఫర్‌తో కూడిన ఆన్‌లైన్ సర్టిఫైడ్ వర్టికల్స్‌ని కూడా కరికులమ్‌లో భాగంగా చేశాము. మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్స్, నాస్కామ్, హెచ్‌సిఎల్ వంటి పెద్ద పెద్ద సంస్థలను కూడా సర్టిఫికేట్ కోర్సులు ఇచ్చేట్లుగా వాళ్లను కూడా భాగస్వాములను చేసి విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకురావడం జరుగుతున్నది. విద్యా రంగంలో తీసుకున్న ప్రతీ నిర్ణయం, అమలు చేస్తామన్న ప్రతి పథకం వెనుక, అందుకోసం చేస్తున్న వేల కోట్ల రూపాయల ఖర్చుల వెనుక కారణం ఏమిటంటే మన పిల్లల భవిష్యత్తు పట్ల మనందరి ప్రభుత్వం ఒక బాధ్యతగా చేస్తున్నదని ఈ సందర్భంగా సగర్వంగా చెబుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు మనం నాటుతున్న విత్తనాలు మొలకెత్తి, పెరిగి ఫలాలు రావడానికి కాస్త సమయం పడుతుంది. కానీ ఒక్కసారి ఫలాలు వస్తే మాత్రం పూర్తిగా మనం పోటీ పడేది దేశంతో కాదు, ప్రపంచంతోనే పోటీ పడే పరిస్థితి వస్తుందని సగర్వంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నాడు–నేడు కార్యక్రమంలో విద్యా రంగం గురించి మాట్లాడాను. వైద్య రంగంలో నాడు–నేడుకు సంబంధించి ఏ కార్యక్రమాలు చేశామో ఎక్కువ సమయం తీసుకోకుండా క్లుప్తంగా చెబుతాను. వైద్య రంగంలో గొప్ప మార్పులు జరిగాయి. ఏ రకంగా విద్యా రంగంలో మార్పులు చోటు చేసుకున్నాయో, వైద్య రంగంలో కూడా మునుపెన్నడూ లేని విధంగా, చూడని విధంగా, దేశంలో ఎక్కడా జరగని విధంగా మార్పులు జరుగుతున్నాయి. ప్రతి అడుగులోనూ ఈ మార్పులు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో మనం అధికారంలోకి రాక ముందు పరిస్థితులేమిటని ఒకసారి చూస్తే గత ప్రభుత్వ హయాంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఉన్న అన్ని ఆసుపత్రులు శిథిలావస్థకు చేరుకున్న

పరిస్థితులు మన కళ్ల ఎదుటనే కనిపించాయి. ఆసుపత్రుల్లో ఎలుకలు కొరుకుతూ పిల్లలు చనిపోవడం కూడా గత ప్రభుత్వ హయాంలో కళ్లారా మనం చూశాం.

మ.3.00

అధ్యక్షా, అదొక్కటే కాదు. ఆపరేషన్ థియేటర్లలో సెల్‌ఫోన్‌లు వాడుతూ ఆపరేషన్లు చేసిన ఫొటోలను కూడా గత ప్రభుత్వ హయాంలో మనం చూశాము. అటువంటి స్థాయి నుంచి మనసు పెట్టి ఆరోగ్య రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు మేము అడుగులు వేశాము. Because, we don't have tier-1 cities. హైదరాబాదు, చెన్నై, బెంగళూరు వంటి పెద్ద పెద్ద నగరాలు లేకపోవడం వల్ల మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు మన రాష్ట్రంలో లేవు. అందువల్ల వైద్య రంగంలో ఆ రాష్ట్రాలతో మనం పోటీపడే పరిస్థితి ఉండదు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల viability రావాలంటే స్తోమత అనేది చాలా ముఖ్యమైన aspect. స్తోమత లేని కారణం వల్ల tier-1 నగరాలు ఉన్న ప్రదేశాల్లో మాత్రమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి. అటువంటి tier-1 నగరాలు మనకు లేని బ్యాక్‌గ్రౌండ్‌లో కూడా మన వైద్య రంగంలో మార్పులను ఎలా తీసుకొస్తే మనం ప్రజలకు మేలు చేయగలుగుతామనే ఆలోచనతో అడుగులు ముందుకు పడ్డాయి.

అధ్యక్షా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ. ఆరోగ్యశ్రీ పథకాన్ని ముందుగా ఎవరు తీసుకొచ్చారంటే దివంగత నేత, ప్రియతమ నాయకుడు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు. ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి వైద్యపరంగా అప్పులపాలయ్యే పరిస్థితి రాకుండా చూడవచ్చనే మంచి ఉద్దేశంతో ఆ పథకాన్ని మన ప్రియతమ నాయకుడు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టడం జరిగింది. నాన్నగారు చనిపోయిన తర్వాత ఆ పథకాన్ని, ఆయన ప్రతిష్టను పూర్తిగా నీరుగారుస్తూ వచ్చారు.

అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు గత ప్రభుత్వం రూ.680కోట్ల బకాయిలు పెట్టింది. అప్పటి పరిస్థితి ఎలా ఉందంటే గత ప్రభుత్వం 10 నెలల నుంచి నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ ద్వారా రోగాలకు వైద్యం తీసుకోవాలంటే వాళ్లు భయపడి తీసుకునే వారు కాదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెట్ వర్క్ ఆసుపత్రుల బకాయిలన్నీ చెల్లించాము. ఆ బిల్లులు చెల్లించే సమయంలో ఆ ఆసుపత్రి మన వాడిదా, కాదా అని మేము చూడలేదు. ఎన్ని కాయిలు చెల్లించవలసి ఉన్నా వాటన్నింటినీ క్లియర్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. నేడు బాలకృష్ణ గారు నడుపుతున్న బసవతారకం ఆసుపత్రికి కూడా చంద్రబాబు నాయుడు గారి హయాంలో వచ్చిన దానికంటే promptగా జగన్ గారి ప్రభుత్వంలో బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రూ.5లక్షల లోపు వార్షిక ఆదాయమున్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేసే విధంగా చేస్తున్నాము. నెలకు రూ.40వేలు సంపాదించే మధ్య తరగతి కుటుంబాలకు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాము. తద్వారా నేడు రాష్ట్రంలో 95శాతం కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వంలో 1059 ప్రొసీజర్లు మాత్రమే ఆరోగ్యశ్రీ పథకంలో అందజేస్తే, ఈ అక్టోబరు 5వ తేదీ నుంచి ఏకంగా 3,118 ప్రొసీజర్లతో ఆరోగ్యశ్రీ పథకాన్ని మనం అమలు చేయబోతున్నాము. ఈ విధంగా ఒకవైపు ప్రొసీజర్లను పెంచుకుంటూ, మరోవైపు నెట్‌వర్క్ ఆసుపత్రుల బిల్లులను ఏ మాత్రం పెండింగ్‌లో పెట్టకుండా ప్రతి నెల చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో WHO GMP certified మందులు మాత్రమే అందుబాటులో ఉండే విధంగా గట్టి చర్యలు తీసుకుంటూ, ఆసుపత్రుల్లో కూడా నాడు-నేడు ద్వారా మార్పులు తీసుకొచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

అధ్యక్షా, వైద్య, ఆరోగ్య రంగంలో నాడు-నేడు క్రింద అక్షరాలా ఆసుపత్రుల రూపురేఖలు మార్చడం కోసం రూ.16,255కోట్లు ఖర్చు చేస్తున్నాము. ప్రస్తుతం ఆసుపత్రుల్లో 11,888 పనులు చేపట్టగా, వాటిలో ఇప్పటివరకూ 4,851 పనులు పూర్తిచేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. విలేజ్ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, బోధనా ఆసుపత్రుల్లో పూర్తిగా రూపురేఖలు మార్చుతూ మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుంది. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకూ వైద్య రంగంలో పూర్తిగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతోంది. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు Preventive Care విషయంలో చాలా కీలకమైన మార్పులను తీసుకొస్తే, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, బోధనా ఆసుపత్రులు curative care విషయంలో చాలా క్రియాశీలక పాత్రను పోషిస్తాయి. Preventive Careలో భాగంగా ప్రతి గ్రామంలో 10,032 విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నాము. దీనికోసం రూ.1692కోట్లు ఖర్చు చేస్తున్నాము. వీటిలో 3,673 విలేజ్ క్లినిక్‌ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన వాటిని కూడా ఈ సంవత్సరాంతం నాటికి పూర్తిచేసే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాము. ఆ విలేజ్ క్లినిక్‌లో ఉండే Mid-level Health Practitionerకు Community Health Officer అనే పేరు పెట్టాము. వారితోపాటు ఒక ఎఎన్ఎమ్, ఆశావర్కర్ కూడా విలేజ్ క్లినిక్‌లో ఉంటారు. వీటికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేస్తున్నాము. ప్రతి మండలంలో కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఒక

కమ్యూనిటి ఆరోగ్య కేంద్రం లేక ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఒక ఏరియా ఆసుపత్రి ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 అంబులెన్స్ వాహనం ఉండే విధంగా ప్లాన్ చేస్తున్నాము. ప్రతి మండలానికి నలుగురు డాక్టర్లు, రెండు 104 అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తున్నాము. ఒక డాక్టరు ఆసుపత్రిలో, మరో డాక్టరు అంబులెన్స్ వాహనంపై తనకు అప్పగించిన గ్రామాలకు వెళ్లి వైద్యం చేయడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక మండలంలో 20 గ్రామాలు తీసుకుంటే, ఒక డాక్టరు తనకు కేటాయించిన 5 గ్రామాలకు వెళ్లి వైద్యసేవలు అందిస్తారు. మండలంలో ఉన్న నలుగురు డాక్టర్లు మొత్తం ఆ 20 గ్రామాలకు వెళ్లి వైద్యసేవలు అందిస్తారు. కనీసం నెలకు రెండు లేదా మూడు సార్లు ప్రతి డాక్టరు అదే గ్రామం వెళ్లి ఆ గ్రామంలోని విలేజ్ క్లినిక్‌లో వైద్యం చేయడం వల్ల మూడు, నాలుగు నెలల్లోనే ప్రతి డాక్టరు ఆ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పిలిచే పరిస్థితికి వస్తాడు.

మ.3.10

డాక్టరు ఆ గ్రామానికి వెళ్లక ముందే గ్రామంలో ఎంతమంది రోగులున్నారు, ఏ యే వ్యాధులు కలిగిన రోగులు ఎంత మంది ఉన్నారన్న విషయం ముందుగా తెలుసుకుని సంబంధిత మందులతో ఆ గ్రామానికి వెళ్లే పరిస్థితులు కల్పించబోతున్నాం. అదే ఫ్యామిలీ డాక్టర్ ఉద్దేశం. ఒక వైపున Family Doctor Concept with village clinics, primary health care centers and urban health clinicsతో అడుగులు వేస్తూనే మరోవైపున ఏరియా, డిస్ట్రిక్ట్, కమ్యూనిటీ, టీచింగ్ హాస్పిటల్స్ రూపు రేఖలు మారుతున్నాయి. అక్షరాలా ఈ హాస్పిటల్స్‌లో సుమారు 40,800 మందిని నియమించడం జరిగింది, మరో నాలుగు వేల ఉద్యోగాలను వైద్య ఆరోగ్య శాఖలో భర్తీ చేయబోతున్నాం. హాస్పిటల్స్‌లో నర్సులు, డాక్టర్లు లేని పరిస్థితి నుండి ఈ రోజు తగినంతమంది వైద్యులను, వైద్య సిబ్బందిని అక్టోబర్ నెల 15 తేదీ నాటికి నియమించే విధంగా కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రభుత్వ బోధనాసుపత్రులు కేవలం 11మాత్రమే ఉండగా, ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత నాడు-నేడులో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఆ బోధనాసుపత్రులను జాతీయ స్థాయి ప్రమాణాలతో మెరుగుపరుస్తోంది ప్రభుత్వం. రాష్ట్రంలో మునుపెన్నడూ లేని, చేయని విధంగా మరో 17 బోధనాసుపత్రులు నిర్మాణ దశలో ఉన్నాయి. పాడేరు, విజయనగరం, నర్సీపట్నం, రాజమహేంద్రవరం, పాలకొల్లు, అమలాపురం, ఏలూరు, మచిలీపట్నం, బాపట్ల, మార్కాపురం, పిడుగురాళ్ల, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, నంద్యాల, పార్వతీపురంలలో బోధనాసుపత్రులు ఏర్పడబోతున్నాయి. ఇప్పటికే ఉన్న 11 బోధనాసుపత్రులను ఆధునీకరించడంతోపాటుగా మరో17 బోధనాసుపత్రుల ఏర్పాటుకు రూ.12,268కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఒక పక్క ఆసుపత్రుల రూపు రేఖలు మారుస్తూనే సరికొత్త కాన్సెప్ట్‌తో మరింత ముందస్తు జాగ్రత్తలతో preventive care విలేజ్ క్లినిక్స్ తీసుకొస్తున్నాం. వెద్య, ఆరోగ్య రంగంలో మునుపెన్నడూ

లేని విధంగా మార్పులు చోటు చేసుకున్నాయి. విద్య, వైద్యం మరియు కుటుంబ సంక్షేమ విభాగంలో రాగల రెండు సంవత్సరాలలో సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయి, దేవుని దయవలన ప్రజలకు మరింత మేలు చేకూర్చగలమని ఆశిస్తున్నాను.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 3.16 pm to meet again at 9.00 a.m on Wednesday, the 21st September, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”